

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లు



## ఉద్యమ స్ఫూర్తితో యోగాంధ్ర

ప్రధాని మోదీ యోగాకు అంతర్జాతీయ గుర్తింపు తెచ్చారు.. మన సంస్కృతి, విలువలే భారతదేశాన్ని ప్రపంచానికి విశ్వగురు స్థానంలో నిలిపాయి..యోగా సాధన కోసం ఉద్యమ స్ఫూర్తితో పనిచేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు. యోగాంధ్రలో భాగంగా శనివారం ఉండవల్లి గుహల వద్ద బాబా రామ్‌దేవ్‌తో కలిసి యోగా సాధనకు హాజరై యోగాసనాల్లో పాల్గొ న్నారు. యోగా భ్యాసం చేస్తూ ప్రచారానికి సంకల్పించిన ఆయ నకు ధన్యవాదాలు తెలిపారు. చంద్రబాబు యోగి, కర్మయోగి అని బాబా రామ్‌దేవ్ ప్రశంసించారు.






# రైతుకు ప్రజాప్రభుత్వం అభయం

- త్వరలో అన్నదాతల ఇంటికి ప్రజాప్రతినిధులు
- విత్తనాల నుంచి మార్కెటింగ్ వరకూ అండ
- ప్రకృతిసేద్యంతో భూమికి ప్రయోజనం, ఆరోగ్యం
- కూటమి రెండేళ్ల పాలనపై త్వరలో ప్రోగ్రెస్ రిపోర్టులు
- అన్నదాత సుఖీభవ, స్వచ్ఛాంధ్రలో సీఎం చంద్రబాబు
- కడప, కర్నూలు వేస్ట్ టూ ఎనర్జీ ప్లాంట్ల శంకుస్థాపన
- అన్నదాత సుఖీభవ కింద రూ.3,125 కోట్లు విడుదల

2




రైతులను కాపాడుకునేందుకు ప్రజా ప్రభుత్వం ఎప్పుడూ ముందు ఉంటుంది.. అన్నదాతల కష్టాలను తెలుసుకునేందుకు త్వరలోనే ప్రతీ రైతు ఇంటికీ ప్రజాప్రతినిధులు వస్తారని ముఖ్య మంత్రి చంద్రబాబు ప్రకటించారు. పల్నాడు జిల్లా చిలకలూరిపేట నియోజకవర్గం లింగంగుంట్ల గ్రామంలో అన్నదాత సుఖీభవ కింద తొలివిడత నిధులను రైతుల ఖాతాల్లో జమచేశారు. విత్తనాల నుంచి మార్కెటింగ్ వరకు రైతులకు అండగా ఉంటాం. రైతులు ప్రకృతి సేద్యం వైపు మరలాలని సూచించారు. గొడ్డలి పార్టీ రైతులకు చేసిందేమీ లేదని పేర్కొంటూ కూటమి రెండేళ్ల పాలనపై త్వరలో ప్రోగ్రెస్ రిపోర్టు ప్రజల ముందు ఉంచుతామని వెల్లడించారు.

## సేవా మూర్తి భువనమ్మ







ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి జన్మదిన వేడుకలు రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా నిర్వ హించారు. మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయంలో మంత్రి సవిత కేక్ కట్ చేశారు. తిరుపతిలో శాప్‌చైర్మన్ రవినాయుడు ఆధ్వర్యంలో రక్తదానం జరిగింది.

5

## మా జీవితాలకు వెలుగు భువనేశ్వరి



నారా భువనేశ్వరికి ముఖ్యమంత్రి చంద్రబాబు జన్మదిన శుభా కాంక్షలు తెలిపారు. ఒక మంచి భార్యగా, తల్లిగా, వ్యాపారవేత్తగా తమ జీవితాలకు వెలుగని వ్యాఖ్యానించారు. ఆమె సౌమ్యత, దయాగుణం సమాజంలో మంచి మార్పు తీసుకు రావాలనే తపన ఎంతోమందికి స్ఫూర్తినిచ్చాయి. ఎల్లప్పుడూ కరుణతో, ఉదారత్వంతో ఇతరులకు ఇస్తూ చేపట్టే ప్రతి పాత్రకు ఒక అందాన్ని, అర్థాన్ని చేకూరుస్తారని కొనియాడారు. ప్రతిరోజూ తమ జీవితాలను మరెంతో ప్రకాశవంతంగా మారుస్తున్నందుకు ధన్య వాదాలు తెలిపారు. రాబోయే కాలం భువనేశ్వరికి ఎంతో అద్భుతంగా ఉండాలని ఆకాంక్షించారు.

## హ్యాపీ బర్త్‌డే అమ్మ..



ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి జన్మదినం సందర్భంగా తనయుడు లోకేష్ మాతృమూర్తికి శుభా కాంక్షలు తెలిపారు. ప్రతి సవాల్‌ను ఎదుర్కొనే శక్తి, అచంచల మైన కరుణ, ఇతరులకు సహాయం చేయాలనే మీ జీవితకాల నిబద్ధత మాకు ప్రేరణగా నిలిచాయి. ప్రతిరోజూ నా జీవితాన్ని తీర్చిదిద్దుతున్న మీ ప్రేమ, మార్గదర్శకత్వం, విలువలకు ధన్య వాదాలు. మంచి ఆరోగ్యం, ఆనందం, ఇంకా ఎన్నో ఏళ్లు సమా జానికి సేవ చేయాలని ఆకాంక్షించారు.

## అంగన్‌వాడీ కేంద్రానికి ఇండక్షన్ స్టవ్‌లు

- అందజేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు
- చిన్నారులతో కలిసి రాగి జావ రుచి



పల్నాడు జిల్లా చిలకలూరిపేట నియోజకవర్గం లింగం గుంట్లలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు శనివారం సందర్శించారు. నెట్ జీరో విధానంలో భాగంగా ఇండక్షన్ స్టవ్, స్టీల్ పాత్రలను అందజేశారు.

3

## చెత్త నుంచి విద్యుత్ తయారీ ప్లాంట్లు

### శంకుస్థాపన చేసిన సీఎం చంద్రబాబు



5

చిలకలూరిపేట నియోజకవర్గం లింగంగుంట్ల పర్యటనలో సీఎం చంద్రబాబు కర్నూలు, కడపలో రూ.330 కోట్ల చొప్పున 15 మెగావాట్ల సామర్థ్యంతో నిర్మించే చెత్త నుంచి విద్యుత్ తయారీ ప్లాంట్లకు శనివారం లింగంగుంట్ల నుంచి శంకుస్థాపన చేశారు.

## అరుదైన వ్యాధిగ్రస్థులకు గుడ్‌న్యూస్

### ప్రత్యేక పాలసీపై ప్రభుత్వం కసరత్తు



ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. అరుదైన వ్యాధిగ్రస్థులకు అండగా నిలిచేందుకు ముం దుకొచ్చింది. నేషనల్ పాలసీ ఫర్ రేర్ డిసీజెస్–2021కు అను గుణంగా నూతన పాలసీని త్వరగా తయారు చేసేందుకు చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా ఉచిత వ్యాధి నిర్ధారణ పరీక్షలు, వైద్య సేవలు, బాధితులకు తోడ్పాటును అందించేలా కార్యాచరణ రూపొందిస్తోంది. మూడు రిఫరల్ కేంద్రాలు, ఒక సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ ఏర్పాటుకు కసరత్తు చేస్తోంది. రేర్ డిసీజెస్ రిజిస్ట్రీ ఏర్పాటు, వైద్యులకు ప్రత్యేక శిక్షణ ఇచ్చేందుకు ప్రణాళికలు రూపొందిస్తోంది. పాలసీ తయారీపై సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ ప్రత్యేక శ్రద్ధ పెట్టినట్లు వైద్య ఆరోగ్య మంత్రి సత్యకుమార్ తెలిపారు.

చైతన్యరథం




# రైతుకు ప్రజాప్రభుత్వం అభయం

- త్వరలో అన్నదాతల ఇంటికి ప్రజాప్రతినిధులు
- విత్తనాల నుంచి మార్కెటింగ్ వరకూ అండ
- ప్రకృతిసేద్యంతో భూమికి ప్రయోజనం, ఆరోగ్యం
- క్రిమిసంహార ఉత్పత్తులు ప్రపంచదేశాలు తీసుకోవు
- మూడు మిర్చి కంటైనర్లను చైనా తిప్పి పంపింది
- పురుగుమందులు, ఎరువులకు విరుగుడు ప్రకృతిసేద్యం
- మూడు కార్యక్రమాల్లో పాల్గొనడం ఆనందంగా ఉంది
- కూటమి రెండేళ్ల పాలనపై త్వరలో ప్రోగ్రెస్ రిపోర్టులు
- అన్నదాత సుఖీభవ, స్వచ్ఛాంధ్రలో సీఎం చంద్రబాబు
- కడప, కర్నూలు వేస్ట్ టూ ఎనర్జీ ప్లాంట్ల శంకుస్థాపన
- అన్నదాత సుఖీభవ కింద రూ.3,125 కోట్లు విడుదల
- నెట్ జీరో కింద అంగన్‌వాడీలకు ఇండక్షన్ స్టవ్‌లు




చిలకలూరిపేట (చైతన్యరథం): ప్రకృతి సేద్యంతోనే అటు రైతులకు, ఇటు భూమికి ప్రయోజనం ఉంటుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. మితిమీరిన ఎరువులు, పురుగుమందుల వాడకంతో రైతులు పండించిన పంటలతో పాటు, ప్రజారోగ్యానికి, భూసారానికి నష్టం కలుగుతోందని పేర్కొన్నారు. క్రిమి సంహారక మందుల వినియోగం కారణంగా ఇటీవల మూడు మిర్చి కంటైనర్లను చైనా దేశం తిప్పి పంపిందని గుర్తుచేశారు. పల్నాడు జిల్లా చిలకలూరిపేట నియోజకవర్గం లింగంగుంట్ల గ్రామంలో నిర్వహించిన పీఎం కిసాన్-అన్నదాత సుఖీభవ, స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమాల్లో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. పీఎం కిసాన్-అన్నదాత సుఖీభవ పథకంలో భాగంగా ప్రధాని మోదీ పాల్గొన్న కార్యక్రమాన్ని రైతులతో కలిసి సీఎం వర్చువల్‌గా వీక్షించారు. అన్నదాత సుఖీభవ పథకం తొలివిడత నిధుల విడుదలలో భాగంగా రాష్ట్రంలోని 46.86 లక్షల మంది రైతులకు రూ.3,125 కోట్ల చెక్కును రైతులకు అందించారు. రూ.7 వేల చొప్పున రైతుల ఖాతాల్లో తొలివిడత నిధులు జమ చేశామని స్పష్టం చేశారు. గత పాలకులు రూ.12,500 ఇస్తామని కేవలం రూ.7500 మాత్రమే చేతిలో పెట్టారు. ఎన్నికల్లో హామీ ఇచ్చినట్లుగా కూటమి ప్రజా ప్రభుత్వం రైతులకు ఏడాదికి రూ.20 వేలు ఆర్థిక సాయం చేస్తున్నట్టు తెలిపారు. విత్తన సరఫరా నుంచి మార్కెటింగ్ వరకూ రైతులు ఇబ్బందులు పడకుండా ప్రజా ప్రభు త్వం రైతులకు అండగా ఉందని స్పష్టం చేశారు. ధాన్యం కొనుగో లు చేసి గత పాలకులు రైతులకు బకాయిలు పెట్టిపోయారు. కూటమి అధికారంలోకి వచ్చాకే 48 గంటల్లో రైతులకు ధాన్యం చెల్లింపులు చేస్తున్నాం. రైతుల ఫోన్లకు ఎస్ఎంఎస్‌ల ద్వారా ఎప్పటికప్పుడు వ్యవసాయ సూచనలు జారీ చేస్తున్నాం. ఈ-క్రాప్ విధానం ద్వారా రైతులకు పూర్తి సహకారం అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. రైతులు బాగుంటేనే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బాగుంటుంది. గత పాలకులు సాగునీరు కూడా ఇవ్వకుండా వ్యవసాయ రంగాన్ని నిర్లక్ష్యం చేశారు. ప్రకృతి సేద్యంలో ఏపీ అగ్రస్థానంలో ఉన్నట్టు ప్రధాని కూడా వెల్లడించారని.. 20 లక్షల ఎకరాల్లో రైతులు ప్రకృతి సేద్యం చేస్తున్నారని తెలిపారు. ఇటీవల స్విట్జర్లాండ్ కూడా మన ప్రకృతి సేద్యానికి ప్లానెట్ ఫుడ్ ప్రైజ్ ఇచ్చిందన్నారు.

### క్రిమిసంహారకాలతో తీరని నష్టం

మితిమీరిన ఎరువులు, పురుగుమందులతో పంటలకు అపార మైన నష్టం జరుగుతుందని వ్యాఖ్యానించారు. కన్నతల్లితో సమాన మైన భూమిని వీటితో విషతుల్యం చేస్తున్నాం. క్రిమి సంహారకాల అవశేషాలు ఉన్నాయనే కారణంతో గుంటూరు నుంచి పంపిన 3 మిర్చి కంటైనర్లను చైనా తిప్పి పంపించిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రపంచ వ్యాప్తంగా చాలా దేశాలు క్రిమి సంహారకాలు ఉన్న ఉత్పత్తులను తిరస్కరిస్తున్నాయని పేర్కొన్నారు. అంతర్జాతీయ మార్కెట్లకు మన వ్యవసాయ, ఉద్యాన ఉత్పత్తులు వెళ్లాలంటే మన పంటలపై జాగ్రత్తలు తీసుకోవాల్సిందేనని స్పష్టం చేశారు. శాస్త్రవే త్తలు, వ్యవసాయ విశ్వవిద్యాలయాల సూచనల మేరకే వీటిని వినియోగించాలన్నారు. ఉమ్మడి గుంటూరు జిల్లా నుంచి వెళ్లే వాణిజ్య పంటలు, రాయలసీమ నుంచి ఉద్యాన ఉత్పత్తులు, ఉభ యగోదావరి నుంచి ఆక్వా ఉత్పత్తులు పెద్దఎత్తున విదేశీ మార్కెట్ల కు వెళుతున్నాయని చెప్పారు. భూసారం కాపాడి మన పంటలకు అత్యధిక విలువ వచ్చేందుకు పురుగుమందులు, ఎరువులకు విరు గుడు ప్రకృతి సేద్యమేనని తెలిపారు. పలనాడు జిల్లా సహా రాష్ట్రంలో కొందరు రైతులు ప్రకృతి సేద్యం చేస్తూ భూమి తల్లిని కాపాడుతున్నారని వ్యాఖ్యానించారు. రైతులు గానుగ ద్వారా సహజ రీతిలో నూనెను ఉత్పత్తి చేయటం సంతోషదాయకమని అభినందించారు. భూసారం బాగుంటేనే పంటల దిగుబడి పెరుగుతుందని.. మన ఆరోగ్యం కూడా కాపాడుకునే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. దేశంలో, రాష్ట్రంలో పంట దిగుబడులు పెరిగాయని రెండేళ్లకు సరిపడా ధాన్యం నిల్వలు ఉన్నాయన్నారు. ఎక్కువ దిగుబడి వచ్చే వంగడాలు అందుబాటులో ఉన్నందున రైతులు ప్రత్యామ్నాయ పంటలు ఎంచుకోవాలన్నారు. రాష్ట్రంలో ఎక్కడా ఎరువుల కొరత లేదని రైతుల పంటకు ఎంత ఎరువు కావాలో ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు.

### రైతుకు అండగా ప్రజా ప్రభుత్వం

పశ్చిమాసియాలో యుద్ధ ప్రభావంతో రైతులు ఇబ్బందులు పడకుండా చర్యలు చేపడుతున్నాం. రైతులను కాపాడుకునేందు కు ప్రజా ప్రభుత్వం ఎప్పుడూ ముందు ఉంటుంది. ఆక్వా రైతులకు ఫీడ్ ధరలు పెరిగి ఇబ్బందులు పడుతుంటే ఆ ధరను రూ.4 మేర తగ్గించాలని ఆదేశాలిచ్చాం. గతంలో తోతాపురి మామిడికి టన్నుకు రూ.4 వేలు ఇచ్చి ఆదుకున్నాం. గత ఏడాది బర్లీ పొగాకును రూ.279 కోట్లతో కొనుగోలు చేసి రైతులను ఆదుకున్నాం. ఈసారి కూడా రూ.200కు తక్కువ కాకుండా కొనుగోలు చేయాలని స్పష్టమైన ఆదేశాలిచ్చాం. ఈ అంశంపై బయ్యర్లతో మరోమారు మాట్లాడి కేంద్రానికి కూడా లేఖ రాసి సంప్రదింపులు జరుపుతాం. అన్నదాతల కష్టాలను తెలుసుకు నేందుకు త్వరలోనే ప్రతీ రైతు ఇంటికీ ప్రజాప్రతినిధులు వస్తారని తెలిపారు. పంట మార్పిడి, ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన కల్పించటంతో పాటు రైతులకు ప్రయోజనం కల్పించేలా ప్రతీ రైతు ఇంటికీ వెళ్లి వివరించాలని నిర్ణయించినట్టు స్పష్టం చేశారు. 2027 ఏప్రిల్ నాటికి పోలవరం ప్రాజెక్టు పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని.. ఏపీకి జీవనాడిగా పోలవరం మారుతుంద న్నారు. గుంటూరు ఛానల్ ద్వారా పల్నాడు ప్రాంతానికీ

(తరువాయి 3లో..)





# అంగన్‌వాడీ కేంద్రానికి ఇండక్షన్ స్టవ్‌లు

**అందజేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు - చిన్నారులతో కలిసి రాగి జావ రుచి**



చిలకలూరిపేట(చైతన్యరథం): పల్నాడు జిల్లా చిలకలూరిపేట నియోజకవర్గం లింగంగుంట్లలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని ముఖ్య మంత్రి చంద్రబాబు శనివారం సందర్శించారు. స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర, అన్నదాత సుఖీభవ కార్యక్రమాల్లో పాల్గొనేందుకు లింగంగుంట్ల గ్రామానికి వచ్చిన ముఖ్యమంత్రి తొలుత అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించారు. నెట్ జీరో విధా నంలో భాగంగా రూ.32 కోట్లతో రాష్ట్రంలోని 44,346 అంగ న్వాడీ కేంద్రాలకు ప్రభుత్వం ఇండక్షన్ స్టవ్‌లు, పాత్రలను అంద జేస్తోంది. ఇందులో భాగంగా ముఖ్యమంత్రి లింగంగుట్ల అంగన్వా డీ కేంద్రానికి ఇండక్షన్ స్టవ్, స్టీల్ పాత్రలను అందజేశారు. అనంతరం అంగన్వాడీ కేంద్రంలోని సరుకుల నిల్వ వివరాలను అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడీ కేంద్రానికి వచ్చిన సీఎంకు ముందుగా టీచర్, సహాయకురాలు స్వాగతం పలికారు. అంగన్ వాడీ కేంద్రం ద్వారా చిన్నారులకు ఇచ్చే పోషకాహారం, ప్రాథమిక విద్య, గర్భిణులు, బాలింతలకు అందిస్తోన్న సేవలను గురించి సీఎం అడిగి తెలుసుకున్నారు. ఇండక్షన్ స్టవ్‌ను అందుకున్న అంగన్వాడీ సహాయకురాలు సీఎం సమక్షంలోనే రాగి జావను కాచారు. చిన్నారులతో మమేకమై వారితో కలిసి కింద కూర్చుని సీఎం రాగి జావ తీసుకున్నారు. కాసేపు వారితో ముచ్చటించారు. పచ్చదనం పెంపులో భాగంగా అంగన్వాడీ ప్రాంగణంలో మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పత్తిపాటి పుల్లారావు, కలెక్టర్ కృతికా శుక్లా, అధికారులు పాల్గొన్నారు.











# రైతుకు ప్రజాప్రభుత్వం అభయం

**(2వ పేజీ తరువాయి..)**



నీరు వస్తుంది. నీరందితే బంగారం పండించే రైతులు మన రాష్ట్రంలో ఉన్నారు. నల్లమల సాగర్‌కు, వంశధారకు, బనకచర్ల వరకూ గోదావరి నీటిని తీసుకెళ్లి ఏపీకి తిరుగేలేదని నిరూపిస్తాం. ప్రతీ ఎకరాకూ నీరు ఇవ్వాలన్నదే ఎన్టీఆర్ చేసిన సంకల్పం..ఆ సంక ల్పాన్ని తాము నెరవేరుస్తున్నామని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో ప్రాధాన్యతా క్రమంలో ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు ఇరిగేషన్ క్యాలెండర్ కూడా విడుదల చేశామని స్పష్టం చేశారు.

**గొడ్డలి పార్టీది విద్వేష రాజకీయం**

రాష్ట్రంలో గొడ్డలి పార్టీకి విద్వేషాలు, విద్రోహాలు తప్ప అభివృద్ధి తెలియదని వ్యాఖ్యానించారు. ప్రతీ అంశంలోనూ విషప్రచారమే ఆ పార్టీ అజెండా. విషం చిమ్మడం, అభివృద్ధిని ఆపటం, ప్రజలను ఇబ్బంది పెట్టటం తప్ప ఆ పార్టీకి మరేమీ తెలీదు. గతంలో తీసుకువచ్చిన ఐటీ విధానం, విజన్ రైతు బిడ్డలను ఐటీ ప్రొఫెష నల్స్‌గా మార్చింది. ఇప్పుడు క్వాంటం కంప్యూటింగ్ లాంటి ఆధు నిక టెక్నాలజీని ఏపీకి తీసుకువస్తున్నామని.. క్వాంటం, డేటా సెం టర్లు, ఏఐ, సెమీ కండక్టర్ల లాంటి ఆధునిక టెక్నాలజీ యూనిట్లను కూడా ఏపీకి తెచ్చామని పేర్కొన్నారు. 5వ జనరేషన్ ఫైటర్ జెట్ తయారీ లాంటి డిఫెన్స్ పరిశ్రమలు కూడా ఏపీలో ఏర్పాటు అవు తున్నాయని చెప్పారు. కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే అప్పటి రాష్ట్ర పరిస్థితిపై 7 శ్వేతపత్రాలు విడుదల చేశామని.. ఇప్పుడు గడచిన రెండేళ్లుగా కూటమి ప్రభుత్వ పాలనపై ప్రోగ్రెస్ రిపోర్టును కూడా ప్రజల ముందు ఉంచుతామని ప్రకటించారు.


**పచ్చదనం 50 శాతం పెంపు లక్ష్యం**

రాష్ట్రాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమం చేపట్టాం. రాష్ట్రంలో ఉన్న 31 శాతం పచ్చదనాన్ని 50 శాతానికి తీసుకెళ్లాల్సి ఉంది. గత పాలకులు రాష్ట్రంలో 131 లక్షల టన్నులు వ్యర్థాలను వదిలేసి వెళ్లారని వ్యాఖ్యానించారు. రూ.1300 కోట్లు ఖర్చు పెట్టి ఆ చెత్తను వదిలించుకోవాల్సి వచ్చిం ది. ఇప్పుడు వేస్ట్ టూ ఎనర్జీ ప్లాంట్ల ద్వారా వ్యర్థాలను సంపదగా మార్చుకునే ప్రయత్నం చేస్తున్నాం. రాష్ట్రంలో 8 చోట్ల వీటిని ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. స్వచ్ఛ రథాల ద్వారా గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఘన వ్యర్థాలు సేకరించి నిత్యావసర వస్తువులు ఇస్తున్నామం. గత పాలనలో గుంతలు పడిన రోడ్లను మరమ్మతు లు చేస్తున్నామని తెలిపారు. అంతకుముందు ప్రజావేదిక సభ వద్ద వ్యవసాయ ఉద్యాన, పురపాలక, స్వచ్ఛాంధ్ర కార్పోరేషన్లు ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించారు. స్వచ్ఛాంధ్ర- స్వర్ణాంధ్ర కార్యక్ర మంలో భాగంగా కడప, కర్నూలులో రూ.330 కోట్ల విలువైన 15 మెగావాట్ల సామర్థ్యం ఉన్న వేస్ట్ టూ ఎనర్జీ ప్లాంట్లకు శంకు స్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు అచ్చెన్నాయుడు, గొట్టిపాటి రవికుమార్, ఎంపీ కృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే పత్తిపాటి పుల్లారావు, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కె.పట్టాభిరామ్ ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

చైతన్యరథం

# ఉద్యమ స్ఫూర్తితో యోగాంధ్ర

- ప్రధాని మోదీ అంతర్జాతీయ గుర్తింపు తెచ్చారు
- సంస్కృతి, విలువలే విశ్వగురుగా నిలిపాయి
- వాటిని కాపాడుకుని భావితరాలకు అందించాలి
- ఆధ్యాత్మిక, పర్యాటక ప్రాంతాల్లోనూ ప్రచారం
- సంజీవనిలోనూ యోగాసాధన, ప్రాణాయామం
- రాజధానిలో ఆధ్యాత్మికం, పర్యాటకానికి పెద్దపీట
- సాంకేతిక వినియోగం..వ్యసనం కాకూడదు
- ప్రచారానికి సంకల్పించిన రామ్‌దేవ్‌కి ధన్యవాదాలు
- ఉండవల్లి గుహల్లో యోగాంధ్రలో సీఎం చంద్రబాబు
- బాబు యోగి, కర్మయోగి: బాబా రామ్‌దేవ్ కితాబు



అమరావతి(చైతన్యరథం): మన సంస్కృతి, విలువలే భారత దేశాన్ని ప్రపంచానికి విశ్వగురు స్థానంలో నిలిపాయని ముఖ్య మంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. వాటిని కాపాడుకుని భావితరా లకు అందించాల్సిన బాధ్యత ప్రతిఒక్కరి మీద ఉందని సూచిం చారు. యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం ఉండవల్లి గుహల వద్ద బాబా రామ్‌దేవ్ నిర్వహించిన యోగా సాధన కార్యక్రమానికి హాజరయ్యారు. యోగాంధ్ర లోగో ఉన్న చొక్కాను ధరించి వేశారు. బాబా రామ్‌దేవ్ నేతృత్వంలో జరిగిన యోగా భ్యాసాన్ని తిలకించారు. వివిధ రకాల యోగాసనాలను రామ్‌దేవ్ వివరించారు. సీఎం చంద్రబాబు ఎదుట చక్రాసనం, వృశ్చికాస నం, మయూరాసనం, హనుమానాసనం, రాజ్ కపోతాసనం, పవర్ యోగా వంటి ఆసనాలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ బాబా రామ్‌దేవ్‌తో నాకు 30 ఏళ్ల నుంచి పరిచయం ఉంది. ఆయన యోగాను ప్రజల్లోకి తీసుకెళ్లారు. వేలాది మంది స్వచ్ఛందంగా వచ్చి ఆయన దగ్గర యోగాలో శిక్షణ తీసుకుంటారు. యోగాను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లినందుకు దేశ ప్రజల తరపున కృతజ్ఞతలు. నేను 30 ఏళ్ల నుంచి టెక్నాలజీని ప్రమోట్ చేస్తున్నాను.. రామ్‌దేవ్ బాబా యోగా ను ప్రమోట్ చేస్తున్నారు. టెక్నాలజీ వితవుట్ అడిక్షన్ అనే విధానంలో వెళ్లాలి.. దీనికి ఆధ్యాత్మిక, యోగా వంటివి ఉపకరి స్తాయి. యోగాతో శరీరం, మెదడు అనుసంధానం అవుతాయి. అమరావతి, విజయవాడల్లోని వివిధ ప్రాంతాల్లో యోగా భ్యాసం చేస్తూ మీడియా ద్వారా ప్రచారం చేయడానికి సంకల్పించిన రామ్‌దేవ్ బాబాకు ధన్యవాదాలు. ఏపీని దేశానికి ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దాలని కోరుతున్నా.

యోగా సాధన కోసం ఉద్యమ స్ఫూర్తితో పనిచేయాలి. ప్రస్తుత తరానికి యోగా సాధన ను అలవాటు చేస్తే అద్భుతమైన భవిష్యత్తును అందించినట్టే. యోగాకు ప్రాచుర్యం లభించేలా చేయడంతో పాటు రాష్ట్రంలోని వివిధ ఆధ్యాత్మిక, పర్యాటక ప్రాంతాల్లో యోగాంధ్ర నిర్వహిస్తు న్నాం. దాంట్లో భాగంగా ఉండవల్లి గుహల వద్ద యోగా సాధన చేయడం విశేషం. 6-7 శతాబ్దాలకు చెందిన ఉండవల్లి గుహల కు చారిత్రక, ఆధ్యాత్మిక ప్రాశస్త్యం ఉంది. పద్మనాభ స్వామి ఈ ఉండవల్లి గుహల్లో కొలువై ఉన్నాడని చెప్పారు.

**రసాయన రహిత పంటలు..యోగా సాధనతో ఆరోగ్యం**

ప్రధాని మోదీ యోగాకు అంతర్జాతీయ గుర్తింపు తెచ్చారు.. 190 దేశాలు అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని నిర్వహిస్తున్నా యి. భారతదేశ కీర్తి ప్రతిష్టలను మరింతగా ఇనుమడింపచేసేవి మన సంస్కృతి, విలువలే. అలాంటి మన దేశ సంస్కృతిని ప్రపంచ దేశాల ముందు ఉంచిన ఘనత మోదీకే దక్కింది. మన విలువల ను కాపాడుకోవాలి.. భావితరాలకు అందించాలి. ఆధ్యాత్మికతో కూడిన వికసిత్ భారత్ సాధించాలని ప్రధాని ప్రయత్నిస్తున్నారు.. ఆయనకు సహకరిద్దాం. రాష్ట్రంలో 50 శాతం పచ్చదనం పెంచేం దుకు చర్యలు తీసుకుంటున్నాం. ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహి స్తున్నాం.. 20 లక్షల మంది రైతులు ప్రకృతి వ్యవసాయంలోకి వస్తున్నారు. రసాయన రహిత పంటలను ప్రజలకు అందించే లక్ష్యంతో పనిచేస్తున్నాం. ప్రజారోగ్యం కోసం సంజీవని ప్రాజెక్టును అమలు చేస్తున్నాం. సంజీవనిలో భాగంగా యోగాసాధన, ప్రాణా యామం వంటివి కూడా చేరుస్తున్నాం. సంజీవని కార్యక్రమంలో రోగ చికిత్స కంటే రోగ నివారణకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నాం. దేవతల రాజధాని అమరావతి స్ఫూర్తితో ప్రజా రాజధానిని నిర్మిస్తున్నాం. రాజధానికి భూములిచ్చిన రైతులకు ధన్యవాదాలు. నెట్ జీరో విధానంలో కాలుష్య రహిత రాజధానిగా అమరావతిని తీర్చిదిద్దుతున్నాం. రాజధాని ప్రాంతంలో అభివృద్ధితో పాటు ఆధ్యాత్మికతకు, పర్యాటకానికి పెద్దపీట వేస్తున్నాం. నివాస యోగ్య ప్రాంతంగా అమరావతిని తీర్చిదిద్దుతున్నాం. అమరావతి భవిష్యత్ నగరమని చెప్పారు.

**సీఎంలు చంద్రబాబులా పనిచేయాలి: రామ్‌దేవ్ బాబా**


ఉండవల్లి గుహల వద్ద తన శిష్యులతో కలిసి యోగాభ్యాసం నిర్వహించిన రామ్‌దేవ్ బాబా సీఎం చంద్రబాబు చేపడుతున్న వివిధ కార్యక్రమాలను ప్రస్తావించారు. యోగా మన దేశానికి గర్వకారణం. సీఎం చంద్రబాబు ముఖ్యఅతిథిగా రమ్మన్నారు.. కానీ యోగా అతిథిగా వచ్చాను. ఈ వయసులో కూడా చంద్ర బాబు ఆరోగ్యంగా ఉన్నారు. ఆయన అభివృద్ధి, విజన్ కలిగిన ముఖ్యమంత్రి. ప్రధాని మోదీ వికసిత్ భారత్ లక్ష్యాలకు అనుగు ణంగా కృషి చేస్తున్నారు. ఏక్ భారత్... శ్రేష్ట్ భారత్ అనే నినాదం తో ప్రధాని పనిచేస్తున్నారు.. దానికి చంద్రబాబు సహకరిస్తున్నా రు. ఆత్మనిర్భర్ భారత్ కోసం కృషి చేస్తూ భారతదేశాన్ని విశ్వగు రుగా నిలిపేందుకు ప్రధాని చేస్తున్న కృషికి చంద్రబాబు తోడ య్యారు. చంద్రబాబు తరహాలో ప్రతి ముఖ్యమంత్రి పనిచేస్తే వికసిత్ భారత్ 2047 లక్ష్యం ముందుగానే సాకారం అవుతుంది. ప్రజా రాజధాని అమరావతి.. ఇప్పుడు యోగా రాజధాని అయిం ది. రాజధానిని పచ్చదనంతో విలసిల్లేలా నిర్మిస్తున్నారు. స్విట్జర్లాం డ్ దేశంలో ఉన్న అందాలు అమరావతిలో ఉన్నాయి. ఉండవల్లి గుహల్లో కొలువైన పద్మనాభస్వామిని దర్శించుకున్నాను. ఇక్కడి అరటి, మామిడి పండ్లు చాలా రుచిగా ఉన్నాయి. ప్రకృతి వ్యవసా యాన్ని సీఎం చంద్రబాబు ప్రోత్సహిస్తున్నారు. సీఎం చంద్రబాబు ప్రకృతి ప్రేమికుడు, సాంస్కృతిక ప్రేమికుడు, యోగ ప్రేమికుడు సర్వజన ప్రేమికుడు. చంద్రబాబు యోగి, కర్మయోగి అని ప్రశం సించారు. ఈ కార్యక్రమంలో వైద్యఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ సహా వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.













# చెత్త నుంచి విద్యుత్ తయారీ ప్లాంట్లు



- శంకుస్థాపన చేసిన సీఎం చంద్రబాబు
- ప్రజావేదిక ప్రాంగణంలో స్టాల్స్ పరిశీలన

చిలకలూరిపేట (చైతన్యరథం): పల్నాడు జిల్లా చిలకలూరిపేట నియోజకవర్గం లింగంగుంట్ల గ్రామంలో ముఖ్యమంత్రి చంద్రబా బు నాయుడు శనివారం స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర, అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ నిధుల విడుదల కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజావేదిక ప్రాంగణంలో ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను సీఎం సందర్శించారు. కర్నూలు, కడపలో రూ.330 కోట్ల చొప్పున 15 మెగావాట్ల సామర్థ్యంతో నిర్మించే చెత్త నుంచి విద్యుత్ తయారీ ప్లాంట్లకు లింగంగుంట్ల నుంచి శంకుస్థాపన చేశారు. వేదిక పైనుంచి రాష్ట్రంలోని 46.86 లక్షల మంది రైతులకు జమచేసే రూ.3,125 కోట్ల అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ నిధుల చెక్కును రైతులకు అందించారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి సీఎం ప్రసంగించారు. ఈ కార్యక్ర మంలో స్థానిక ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు, ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా పాల్గొన్నారు.

# నేరస్థులకు కులం ఉండదు

- కులం, క్రిమినల్సే వైసీపీ బలం
- వైసీపీ గూండాలను తొక్కి నారతీస్తాం
- కాకినాడ మాటా-మంతీలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్

కాకినాడ (చైతన్యరథం): నేరస్థులకు కులాలు అంటగట్టవద్దని, ఏ కులానికి చెందినా నేరస్థుడు.. నేరస్థుడే అవుతాడని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. నేరస్థలకు కొమ్ముకాసే నేతలను ప్రజలు దూరం పెట్టాలని తెలిపారు. ప్రాథమిక హక్కులకు భంగం కలిగించే వారిని ఎన్నుకోబోమని గట్టిగా చెప్పాలన్నారు. నేరస్థులను ఆదరిస్తే.. మన భవిష్యత్తును మంటగలిపేస్తారని హెచ్చరించారు. కాకినాడలో జిల్లా నేతలు, అధికారులతో కలిసి శనివారం నిర్వహించిన 'మన ఊరు.. మాట మంతి' కార్యక్రమంలో పాల్గొన్న పవన్ మాట్లాడుతూ వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. క్రిమినల్స్ రాజ్యాంగ పదవుల్లో



కూర్చుని ప్రజల జీవితాలను శాసిస్తామంటే కుదరదని హెచ్చరించారు. తిరగబడటానికి జీవితకాలం తాము సిద్ధంగా ఉంటామని స్పష్టం చేశారు. క్రిమినల్స్‌ను తెచ్చుకుని నెత్తిన పెట్టుకుంటే ప్రజల తలరాతలను ఎవరూ బాగుచేయలేరని చెప్పుకొచ్చారు. వైసీపీ కులం, క్రిమినల్సే బలం అని ఎద్దేవా చేశారు. క్రిమినల్స్ పాలకులు కాకూడదని పవన్ కల్యాణ్ అన్నారు. వైసీపీ అధికారంలో లేకున్నా ఆ పార్టీ నేతలు క్రిమినల్స్‌గా బెదిరిస్తున్నారని ధ్వజమెత్తారు. వైసీపీ గూండాలను ఇక నుంచి తొక్కి నారతీస్తామని హెచ్చరించారు. తాను హోంమంత్రిని కాదని... అది క్రిమినల్స్ అదృష్టమని చెప్పుకొచ్చారు. ఈ రెండేళ్లు సహనంంగా, శాంతంగా ఉన్నానని స్పష్టం చేశారు.

వైసీపీ నేత అనంత బాబు తన డ్రైవర్‌ని చంపి డోర్ డెలివరీ చేస్తే ఆయన కులం గురించి ఆ పార్టీ నేతలు ఎందుకు మాట్లాడలేదని పవన్ కల్యాణ్ ప్రశ్నించారు. కులాల దరిద్రం పోకపోతే ఏపీ బాగుపడదన్నారు. వైసీపీకి శవాలు లేస్తేగానీ సంతోషం రాదని వ్యంగ్యంగా అన్నారు. రానున్న మూడేళ్లలో వైసీపీకి తన యాక్షన్ చూపిస్తానని వార్నింగ్ ఇచ్చారు.

లా అండ్ ఆర్డర్ చాలా కఠినంగా ఉండాలని పవన్ కల్యాణ్ అన్నారు. జగన్ హయాంలో సుగాలి ప్రీతి కేసులో సాక్ష్యాలను ధ్వంసం చేశారని దుయ్యబట్టారు. ఆధారాలు లేకపోతే ఎవరినీ ఏమీ చేయలేమని చెప్పుకొచ్చారు. క్రిమినల్స్ పాలకులుగా ఉండకూడదని చెప్పారు. క్రిమినల్స్‌ను కులం కోణంలో చూడకూడదని చెప్పారు. క్రిమినల్స్‌ను వెనకేసుకొచ్చే నేతలను పక్కనపెట్టాలని పవన్ కల్యాణ్ హితవు పలికారు.

జెన్ జీ.. జెన్ జీ అని కథలు చెప్పడం కాదు.. మీ భవిష్యత్తును మీరే నిర్ణయించుకోవాలి. కొందరు కొన్ని అంశాలపైనే స్పందిస్తారు... నేను అన్ని అంశాలపై స్పందిస్తా. హోంమంత్రి వేసుకునే మేకప్‌తో గోడ నిర్మించవచ్చంటూ వైసీపీ నేతలు వ్యంగ్యంగా మాట్లాడుతున్నారు. వీళ్లనే కొందరు ఆదర్శంగా తీసుకొని... రేపు కాలేజీల్లో విద్యార్థినులను ఏడిపిస్తారు. కూటమి ప్రభుత్వంలో శాంతి భద్రతలు తన చేతుల్లో లేవని తెలిపారు. తనను కులానికి పరిమితం చేయొద్దని.. ఏం జరిగినా తనను కులాల్లోకి లాగుతున్నారని పవన్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

# తిరుపతిలో ఘనంగా భువనమ్మ జన్మదిన వేడుకలు







**'శాప్' చైర్మన్ రవినాయుడు ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు**

తిరుపతి (చైతన్యరథం): నారా భువనేశ్వరి జన్మదినాన్ని పురస్కరించుకుని 'శాప్' చైర్మన్ రవినాయుడు నగరంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. దినసరి కూలీలు, కార్మికులకు అల్పాహారం పంపిణీ చేయడంతో పాటు స్వచ్ఛంద రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అనిమిని రవి నాయుడు మాట్లాడుతూ ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా భువనేశ్వరి రాష్ట్రవ్యాప్తంగా అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నారన్నారు. ముఖ్యంగా బ్లడ్ బ్యాంకుల ఏర్పాటు, తలసేమియా బాధితులకు అందిస్తున్న సహాయం, ప్రకృతి వైపరీత్యాలు, అత్యవసర పరిస్థితుల్లో బాధితులకు అండగా నిలుస్తూ అందిస్తున్న సేవలు ప్రశంసనీయమనిన్నారు. తెలుగుజాతి ఆత్మగౌరవానికి ప్రతీక అయిన ఎన్టీఆర్ కుమార్తెగా, సీఎం చంద్రబాబు సతీమణిగా, మంత్రి లోకేష్ మాతృమూర్తిగా ఎప్పుడూ అధికారాన్ని, కుటుంబ హోదాను వ్యక్తిగత ప్రయోజనాల కోసం వినియోగించుకోలేద న్నారు. ప్రజాసేవ పట్ల ఆమెకున్న అంకితభావం, నిరాడంబరత, వినయం అందరికీ ఆదర్శమని కొనియాడారు. 2015-16లో తిరుపతి ప్రాంతంలో వరదల సమయంలో బాధితులకు సహాయం అందించడంలో భువనేశ్వరి చూపిన చొరవను గుర్తు చేశారు. సమాజంలో అవసరమైన వారికి సేవ చేయాలనే సంక ల్పంతో ఆమె నిరంతరం పని చేస్తున్నారన్నారు. భువనేశ్వరి జన్మదినాన్ని సేవా దినోత్సవంగా నిర్వహించడం సంతోషకరమని, ఆమె ఆశయాలకు అనుగుణంగా భవిష్యత్తులో కూడా మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని రవినాయుడు చెప్పారు. పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఎన్టీఆర్ అభిమానులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

చైతన్యరథం

# లింగంగుంటలో ప్రకృతి వ్యవసాయం

- క్షేత్రాన్ని సందర్శించిన చంద్రబాబు
- ఆర్గానిక్ వేరుశనగ గానుగ సందర్శన
- భువనమ్మతో ఫోన్‌లో మాట్లాడి
- కోల్డ్‌ప్రెస్డ్ వేరుశనగ కొనుగోలు
- రైతు నాగభూషణానికి ప్రశంసలు



చిలకలూరిపేట(చైతన్యరథం): అన్నదాత సుఖీభవ కార్యక్రమం సందర్భంగా పల్నాడు జిల్లాలో పర్యటించిన ముఖ్యమంత్రి చంద్ర బాబు లింగంగుంట్లలో ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతు గుడిపల్లి నాగభూషణంకు చెందిన పొలాన్ని శనివారం సందర్శిం చారు. రాష్ట్రంలో ప్రకృతి వ్యవసాయానికి ఇస్తున్న ప్రోత్సాహం, రసాయనాల వల్ల కలిగే నష్టాలపై రైతుల్లో అవగాహన కల్పిస్తు న్నామని చెప్పారు. ఈ సందర్భంగా రైతు నాగభూషణం తాను చేపడుతున్న ప్రకృతి వ్యవసాయ విధానాన్ని వివరించారు. గత నాలుగేళ్లుగా ప్రకృతి వ్యవసాయం చేస్తున్నామని తెలిపారు. ప్రకృతి వ్యవసాయం వల్ల పెట్టుబడి వ్యయం తగ్గడంతో పాటు భూసారం, దిగుబడులు పెరిగి వ్యవసాయం లాభాదయకంగా మారిందని వివరించారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా తనకు కలిగిన లబ్ధిని, ప్రయోజనాలను తెలిపారు. నాగభూషణం లాంటి రైతులే ప్రకృతి వ్యవసాయానికి ఆదర్శంగా నిలుస్తారని సీఎం ప్రశంసించారు. ఇదే సమయంలో నాగభూషణానికి చెందిన గానుగను కూడా పరిశీ లించారు.

వేరుశనగ, నువ్వులు, కొబ్బరి తదితర నూనెగింజలను సహజ పద్ధతిలో గానుగ ద్వారా నూనె ఉత్పత్తి చేస్తున్నట్టు రైతు వివరించారు. గానుగ ఏర్పాటు అదనపు ఆదాయవనరుగా మారిం దని, ఇటువంటి సంప్రదాయ ఆధారిత పరిశ్రమలు గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తాయని సీఎం అభిప్రాయపడ్డారు. తాము ఉత్పత్తి చేస్తున్న కోల్డ్‌ప్రెస్డ్ వేరుశెనగ నూనెను అనేకమందికి సరఫ రా చేస్తున్నామని, మీరు కూడా వినియోగించాలని నాగభూషణం కోరారు. దాంతో సీఎం చంద్రబాబు సతీమణి భువనేశ్వరికి ఫోన్ చేసి మాట్లాడి ఒక లీటరు వేరుశనగ నూనెను కొనుగోలు చేశారు.




**వివిధ రకాల పంటలతో మెరుగవుతున్న జీవ వైవిధ్యం**




అనంతరం ముఖ్యమంత్రి గో ఆధారిత ప్రకృతి వ్యవసాయ వన రుల కేంద్రాన్ని సందర్శించారు. జీవామృతం, ఘన జీవామృతం, వేపాస్త్రం వంటి సహజ వ్యవసాయ ఉత్పాదనలను స్థానికంగా లభించే వనరులతో తయారు చేసి రైతులకు అందజేస్తున్న విధా నాన్ని పరిశీలించారు. ప్రకృతి వ్యవసాయం చేసేందుకు రైతులకు శిక్షణ, ప్రదర్శనలు, సాంకేతిక సహాయాన్ని కూడా ఈ కేంద్రం అందిస్తోందని నాగభూషణం చెప్పారు. ఆ తర్వాత బొప్పాయి తోటను పరిశీలించి రైతు అందించిన బొప్పాయి పండును తిన్నారు. బొప్పాయితో పాటు ఇతర పంటలను సాగుతో జీవ వైవిధ్యం పెరగడంతో పాటు భూసారం, తేమ నిల్వ సామర్థ్యం మెరుగుపడుతోందని రైతు వివరించారు. చీడపీడల నివారణకు కూడా ఇది దోహదపడుతోందని వివరించారు.











# విజనరీ లీడర్ సీఎం చంద్రబాబు

- దేవతల రాజధాని అమరావతి
- పచ్చదనంతో విలసిల్లేలా అభివృద్ధి చేస్తున్నారు
- ఆయనలా అందరు సీఎంలూ పనిచేస్తే 2047- వికసిత్ భారత్ లక్ష్యం ముందుగానే సాకారం
- యోగా గురువు బాబా రామ్‌దేవ్ ప్రశంసలు



అమరావతి (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు విజనరీ లీడర్ అని ప్రముఖ యోగా గురువు బాబా రామ్‌దేవ్ కొనియాడారు. సీఎంని కలవడం చాలా సంతోషంగా ఉందని పేర్కొన్నారు. అమరావతి దేవతల రాజధాని అని వ్యాఖ్యానించారు. అమరావతిని చాలా బాగా అభివృద్ధి చేశారని ప్రశంసల వర్షం కురిపించారు. రాజధాని అమరావతిలోని ఉండవల్లి గుహల వద్ద రామ్‌దేవ్ బాబా శిక్షణలో జరిగిన యోగాసాధన కార్యక్రమాన్ని శనివారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తిలకించారు. ముఖ్యమంత్రికి మంత్రి సత్యకుమార్ యాదవ్, అధికారులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వివిధ రకాల యోగా ప్రక్రియలను సీఎం చంద్రబాబుకు రామ్‌దేవ్ బాబా వివరించారు. సీఎం చంద్రబాబు ఎదుట చక్రాసనం, వృశ్చికాసనం, మయూరాసనం, హనుమానాసన్, రాజ్ కపోతాసన్, పవర్ యోగా వంటి ప్రక్రియలను ప్రదర్శించారు.

ఈ సందర్భంగా రామ్‌దేవ్ బాబా మాట్లాడుతూ ఈ వయస్సులో కూడా సీఎం చంద్రబాబు సంపూర్ణ ఆరోగ్యంతో ఉన్నారన్నారు. చంద్రబాబు అభివృద్ధి, విజన్ కలిగిన ముఖ్యమంత్రి అంటూ బాబా రామ్‌దేవ్ కితాబు ఇచ్చారు. ప్రధాని వికసిత్ భారత్ లక్ష్యాలకు అనుగుణంగా సీఎం చంద్రబాబు కృషి చేస్తున్నారని కొనియాడారు. యోగా మన దేశానికి గర్వకారణం. సీఎం చంద్రబాబు నన్ను ముఖ్య అతిధిగా రమ్మన్నారు.. కానీ నేను యోగా అతిథిగా వచ్చాను. చంద్రబాబు తరహాలో ప్రతి ముఖ్యమంత్రి పని చేస్తే వికసిత్ భారత్ 2047 లక్ష్యం ముందుగానే సాకారం అవుతుంది.

దేవతల రాజధాని అమరావతి.. ఇప్పుడు యోగ రాజధాని అయింది. రాజధానిని పచ్చదనంతో విలసిల్లేలా చేస్తున్నారు. స్విట్జర్లాండ్ వంటి అందాలు అమరావతిలో ఉన్నాయి. ఉండవల్లి గుహల్లో కొలువు ఉన్న అనంత పద్మనాభ స్వామిని దర్శించుకున్నాను. ఇక్కడి అరటి, మామిడి పండ్లు చాలా రుచిగా ఉన్నాయి. ప్రకృతి వ్యవసాయాన్ని సీఎం చంద్రబాబు ప్రోత్సహిస్తున్నారు. సీఎం చంద్రబాబు ప్రకృతి ప్రేమికుడు, సాంస్కృతిక ప్రేమికుడు, యోగ ప్రేమికుడు సర్వజన ప్రేమికుడు. ఏక్ భారత్... శ్రేష్ట్ భారత్ అనే నినాదంతో ప్రధాని పని చేస్తున్నారు.. దానికి చంద్రబాబు సహకరిస్తున్నారు. ఆత్మనిర్భర్ భారత్ కోసం కృషి చేస్తూ.. భారత దేశాన్ని విశ్వగురుగా నిలిపేందుకు ప్రధాని చేస్తున్న కృషికి చంద్రబాబు తోడయ్యారు. చంద్రబాబు యోగి, కర్మయోగి అని బాబా రామ్‌దేవ్ ప్రశంసించారు.

**సనాతన ధర్మాన్ని కాపాడాలి**

విజయవాడ ఇంద్రకీలాద్రి దుర్గామల్లేశ్వరస్వామిని దర్శించుకుని బాబా రామ్‌దేవ్ ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. దుర్గమ్మని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందని బాబా రామ్‌దేవ్ తెలిపారు. జగన్మాత దర్శనం ఎన్నో జన్మల పుణ్యఫలమని చెప్పుకొచ్చారు. అమ్మని దర్శించుకోవడం తనకు కొత్త అనుభూతిని ఇచ్చిందని వివరించారు. మనమందరం సనాతన ధర్మాన్ని కాపాడాలని పిలుపునిచ్చారు. అమ్మవారి ఆశీర్వచనాలు ప్రజలందరిపైన ఉండాలని కోరుకున్నానని అన్నారు. అమ్మవారు ఇంద్రకీలాద్రిపై స్వయంభువుగా వెలిశారని చెప్పుకొచ్చారు. ఆంధ్రప్రదేశ్‌లో అమ్మవారి శక్తి పీఠం ఉండటం ఎంతో అదృష్టమని బాబా రామ్‌దేవ్ పేర్కొన్నారు.

# ఆప్కోకు తొలిసారి టీటీడీ ఆర్డర్

- నేతన్నలకు ఉపాధితో పాటు వెంకన్నకు సేవ చేసే భాగ్యం
- రాష్ట్ర చేనేత, జౌళి శాఖల మంత్రి సవిత



అమరావతి (చైతన్యరథం): తిరుమల తిరుపతి దేవస్థానం ఆర్డర్‌తో నేతన్నలకు ఉపాధితో పాటు కలియుగ దైవం వెంకన్నకు సేవ చేసే అవకాశం కలిగిందని రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. ఆప్కో చరిత్రలో గతంలో ఎన్నడూ టీటీడీ ఆర్డర్ రాలేదని, ఇది కూటమి ప్రభుత్వ విజయమని తెలిపారు. క్వాలిటీతో కూడిన చేనేత వస్త్రాలను టీటీడీకి సరఫరా చేయాలని, 45 రోజుల్లోనే చెల్లింపులు చేస్తామని మంత్రి సవిత తెలిపారు. తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో చేనేత సహకార సంఘాల ప్రతినిధులతో శనివారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఆప్కో చరిత్రలోనే మొట్టమొదటిసారిగా తిరుమల తిరుపతి దేవస్థానం నుంచి ఆర్డర్ వచ్చిందన్నారు. గతంలో తమిళనాడుకు చెందిన కో ఆప్టెక్స్ మాత్రమే టీటీడీకి చేనేత వస్త్రాలను సరఫరా చేసేదన్నారు. కూటమి ప్రభుత్వం జోక్యంతో ఆప్కోకు టీటీడీ ఆర్డర్ ఇచ్చిందన్నారు. ఎనిమిది రకాలైన చేనేత, సిల్క్ వస్త్రాలను సరఫరా చేయాలని టీటీడీ నుంచి ఆర్డర్ వచ్చిందన్నారు. మగ్గం మీద నేసే ఉత్తరీయం వస్త్రాలు, 5.50 మీటర్ల పట్టు చీరలు, 6 గజాల పట్టు చీరలతో పాటు పవర్ లూమ్ మీద నేసే సిల్క్, పాలిస్టర్ దుశ్శాలువాలు, కాటన్ బ్లౌజ్ లు తదితర వస్త్రాలను టీటీడీకి సరఫరా చేయాల్సి ఉంటుందన్నారు. క్వాలిటీతో కూడిన వస్త్రాలకు మాత్రమే టీటీడీ అనుమతిస్తుందన్నారు. ఈ ఎనిమిది రకాల వస్త్రాలను పంపిణీ చేసిన 45 రోజుల తరవాత ఆప్కో ద్వారా చెల్లింపులు చేస్తామన్నారు. ఆసక్తి కలిగిన చేనేత సంఘాల ప్రతినిదులు ముందుకు రావాలని మంత్రి సవిత పిలుపునిచ్చారు. టీటీడీ ఆర్డరే కాకుండా ఇతర సంక్షేమ శాఖల నుంచి కూడా త్వరలో ఆర్డర్లు రానున్నాయన్నారు. నేతన్నలకు 365 రోజులూ ఉపాధి కల్పించాలన్నదే సీఎం చంద్రబాబు లక్ష్యమన్నారు. టీటీడీ వస్త్రాల సరఫరాతో నేతన్నలకు ఉపాధితో పాటు వెంకన్నకు సేవ చేసే అవకాశం కలిగిందని మంత్రి సవిత అభిప్రాయపడ్డారు. చేనేత, జౌళి ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పీ సిసోడియా మాట్లాడుతూ, టీటీడీకి నాణ్యత కలిగిన వస్త్రాలను సరఫరా చేయాలని, లేకుంటే తిరస్కరిస్తారని తెలిపారు. ఆసక్తి కలిగిన వారు ముందుకొస్తే, టీటీడీ ఆర్డర్ ప్రకారం వస్త్రాల సరఫరాకు అవకాశమిస్తామన్నారు. ఏయే వస్త్రానికి ఎంతమేర టీటీడీ ధర చెల్లించనుందో కమిషనర్ రేఖారాణి వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రంలో వివిధ జిల్లాలకు చెందిన చేనేత సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# నేటి నీట్ రీ ఎగ్జామ్‌కు సర్వం సిద్ధం

- పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట ఏర్పాట్లు
- జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో సీఎస్ సాయి ప్రసాద్ వీడియో కాన్ఫరెన్స్




అమరావతి (చైతన్యరథం): ఈనెల 21వ తేదీ ఆదివారం జరగనున్న నీట్(యుజీ) 2026 రీ ఎగ్జామినేషన్ ఏర్పాట్లపై విజయవాడ సీఎస్ క్యాంపు కార్యాలయం నుండి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి.సాయి ప్రసాద్ శనివారం జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో వీడియో సమావేశం ద్వారా సమీక్షించారు. రాష్ట్రం నుండి 65వేల 790 మంది అభ్యర్థులు నీట్ పరీక్ష రాయనున్నారని ఇందుకోసం 185 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని ఎటువంటి అవకతవకలకు ఆస్కారం లేని రీతిలో పరీక్షల నిర్వహణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి జిల్లాలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి పరీక్ష నిర్వహణను పూర్తిగా పర్యవేక్షించాలని చెప్పారు.

పరీక్షలు సజావుగా సాగేందుకు వీలుగా ఎక్కడా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు వీలుగా సుమారు 1500 మంది పోలీస్, సీఆర్పీఎఫ్ సిబ్బందిని నియమించామని తెలిపారు. పరీక్షా పత్రాలను ఆయా పరీక్షా కేంద్రాలకు తగిన పోలీస్ భద్రత మధ్య తరలించడం, పరీక్ష పూర్తయ్యాక తిరిగి ఆయా జవాబు పత్రాలను స్ట్రాంగ్ రూమ్ కు తీసుకువచ్చి సీసీ టీవీ నిఘా మధ్య భద్రపర్చాల్సి ఉందని దీనిపై కలెక్టర్లు, ఎస్పీలు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సీఎస్ సాయి ప్రసాద్ స్పష్టం చేశారు.

నీటి పరీక్ష ఆదివారం మధ్యాహ్నం 2గం.ల నుండి సా.5గం.ల వరకూ నిర్వహిస్తారని, ఆయా పరీక్షా కేంద్రాలకు వెలుపల ఇంటర్నెట్ సేవలు నిలిపివేసి నిషేధాజ్ఞలు అమలు చేయాలని ఆదేశించారు. దివ్యాంగులైన అభ్యర్థులకు పరీక్ష రాసేందుకు అదనంగా గంట సమయం ఇస్తారని సీఎస్ సాయి ప్రసాద్ పేర్కొన్నారు.

పరీక్షా కేంద్రాల సమీపంలోని ఫోటోకాపీ దుకాణాలు, సైబర్ కేఫ్‌లు, కోచింగ్ హబ్‌లపై ప్రత్యేక నిఘా ఉంచి నిషేధాజ్ఞలను అమలు చేయాలని సీఎస్ ఆదేశించారు. అన్ని పరీక్షా కేంద్రాల్లో తాగునీరు, ఓఆర్ఎస్ ఫ్యాకెట్లు, ప్రాథమిక చికిత్స సౌకర్యాలను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు.

సోషల్ మీడియాలో పేపర్ లీకేజీ వంటి వదంతులు సృష్టించి ప్రసారం చేసే వారిపై గట్టి నిఘా ఉంచి సకాలంలో తగిన చర్యలు తీసుకోవాలన్నారు. నకిలీ గుర్తింపు కార్డులు, ఫొటోలతో ఒకరి తరపున మరొకరు పరీక్ష రాసేందుకు వచ్చినట్టు తనిఖీల్లో గుర్తిస్తే పోలీసులకు అప్పగించి ఎఫ్ఐఆర్ నమోదు చేసి దర్యాప్తు చేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.

ఈ వీడియో సమావేశంలో శాంతిభద్రతల అదనపు డీజీ వై.మధుసూదన్ రెడ్డి, ఉన్నత విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి జె.శ్యామల రావు, కేంద్రం తరుపున నీట్ రాష్ట్ర పరిశీలకులు సత్యనారాయణ్ దాస్, ఐ అండ్ పీఆర్ డైరెక్టర్ కెఎస్.విశ్వనాథన్, వివిధ జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# రైతులకు అండగా 'అన్నదాత సుఖీభవ'

- సీఎం చంద్రబాబు నాయకత్వంలో వ్యవసాయ రంగానికి పునర్వైభవం
- సాగును లాభదాయకంగా మార్చడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం
- గత ప్రభుత్వ వైఫల్యాలతో దెబ్బతిన్న రంగాలను తిరిగి బలోపేతం చేస్తున్నాం
- అభివృద్ధి, సంక్షేమం రెండింటినీ సమన్వయం చేస్తున్నాం
- మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు



చిలకలూరిపేట (చైతన్యరథం): రైతు సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న 'అన్నదాత సుఖీభవ--పీఎం కిసాన్' పథకం ద్వారా రాష్ట్రంలోని లక్షలాది రైతు కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పిస్తున్నట్లు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. పల్నాడు జిల్లా చిలకలూరిపేట నియోజకవర్గంలోని లింగంగుంట్ల గ్రామంలో శనివారం నిర్వహించిన అన్నదాత సుఖీభవ--పీఎం కిసాన్ నిధుల విడుదల కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, రైతుల అభ్యున్నతికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. రైతు కుటుంబానికి సంవత్సరానికి రూ.20 వేల ఆర్థిక సాయం అందించే ఈ పథకం వ్యవసాయ రంగానికి బలమైన అండగా నిలుస్తోందని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, చిలకలూరిపేట నియోజకవర్గంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. ప్రస్తుత పరిణామాలతో పాటు గత పరిస్థితులను కూడా గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. 2014లో ప్రజల అభిప్రాయానికి విరుద్ధంగా ఆంధ్రప్రదేశ్‌ను రెండు రాష్ట్రాలుగా విభజించారని, ఆ సమయంలో కొత్త రాష్ట్రానికి రాజధాని లేకపోవడం, కార్యాలయాలు లేకపోవడం, ఉద్యోగులు పనిచేసే పరిస్థితులు లేకపోవడం, రూ.16 వేల కోట్ల రెవెన్యూ లోటుతో రాష్ట్రం తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొన్నదని గుర్తు చేశారు.అలాంటి క్లిష్ట సమయంలో రాష్ట్రాన్ని ముందుకు నడిపించగల నాయకుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాత్రమేనని ప్రజలు విశ్వసించి బాధ్యతలు అప్పగించారని చెప్పారు. ఆయన సమర్థవంతమైన నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. 2019లో కూడా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా కొనసాగి ఉంటే రాష్ట్రం దేశంలో అగ్రగామిగా నిలిచేదని అభిప్రాయపడ్డారు.

అయితే 2019 ఎన్నికల్లో తప్పుడు హామీలు, మాయమాటలతో అధికారంలోకి వచ్చిన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం రాష్ట్రంలోని వ్యవస్థలను దెబ్బతీసిందని విమర్శించారు. అన్ని వర్గాల ప్రజల మధ్య విభేదాలు సృష్టించి, హరిజన, గిరిజన, బడుగు బలహీన వర్గాల ప్రయోజనాలను దెబ్బతీసిందన్నారు. 2024 ఎన్నికల్లో ప్రధాని నరేంద్ర మోదీ, టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కలిసి కూటమిగా ఏర్పడి పోటీ చేయగా, రాష్ట్రాన్ని మళ్లీ గాడిలో పెట్టగల నాయకుడు చంద్రబాబేనని ప్రజలు విశ్వసించారని తెలిపారు. ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్ర ఆర్థిక పరిస్థితి తీవ్రంగా దెబ్బతిన్నట్లు గుర్తించామని, అన్ని శాఖల ఖజానాలు ఖాళీ అయ్యాయని చెప్పారు. అయినప్పటికీ ఎన్నికల హామీలు, సూపర్ సిక్స్ పథకాల అమలుకు ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందన్నారు. రాష్ట్రాన్ని తిరిగి అభివృద్ధి పథంలో నడిపేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ఇటీవల ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం మాజీ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ పాలనా రికార్డును అధిగమించిందని తెలిపారు.

### రైతు కుటుంబానికి ఏడాదికి రూ.20 వేల ఆర్థిక సాయం

అన్నదాత సుఖీభవ పథకంలో భాగంగా గత ఏడాది రాష్ట్ర ప్రభుత్వం మొత్తం రూ.8,985.41 కోట్లు పంపిణీ చేసిందని మంత్రి తెలిపారు. ఇందులో రాష్ట్ర ప్రభుత్వ వాటా రూ.6,560.18 కోట్లు, కేంద్ర ప్రభుత్వ వాటా రూ.2,425.23 కోట్లు ఉన్నాయని చెప్పారు. సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా అమలవుతున్న ఈ పథకం ద్వారా అర్హత కలిగిన ప్రతి రైతు కుటుంబానికి సంవత్సరానికి రూ.20 వేల ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. ఇందులో రాష్ట్ర ప్రభుత్వం రూ.14 వేలు, కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్ పథకం కింద రూ.6 వేలు అందిస్తోందన్నారు. ఈ మొత్తాన్ని మూడు విడతల్లో రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నట్లు చెప్పారు. ఈ ఏడాది తొలి విడతలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం రూ.5 వేలు, కేంద్ర ప్రభుత్వం రూ.2 వేలు కలిపి ఒక్కో రైతు ఖాతాలో రూ.7 వేలు జమ చేసామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 46,85,838 రైతు కుటుంబాలు ఈ పథకం ద్వారా లబ్ధి పొందాయని వెల్లడించారు. వీరిలో 45,69,817 మంది భూ యజమానులైన రైతులు, 1,16,021 మంది అటవీ హక్కుల చట్టం (RoFR) కింద సాగు చేస్తున్న రైతు కుటుంబాలు ఉన్నాయని పేర్కొన్నారు. మొత్తం రూ.3,125.47 కోట్లను రైతుల ఖాతాల్లో జమ చేసామని తెలిపారు. ఇందులో రాష్ట్ర ప్రభుత్వ వాటా రూ.2,342.92 కోట్లు, కేంద్ర ప్రభుత్వ వాటా రూ.782.55 కోట్లు అని వివరించారు.

### రైతు సంక్షేమం ఆచరణలో చూపిన నాయకుడు చంద్రబాబు

రైతుల గురించి మాట్లాడేవారు చాలా మంది ఉన్నప్పటికీ, రైతు సంక్షేమాన్ని ఆచరణలో చూపించిన నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడేనని మంత్రి అన్నారు. తాను ఒక రైతుగా, పౌరుడిగా ఇందుకు గర్వపడుతున్నానని చెప్పారు. గత ఐదేళ్లలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వ్యవసాయ, సాగునీటి శాఖలను నిర్వీర్యం చేసిందని విమర్శించారు. రైతు భరోసా పేరుతో రైతులను మోసం చేసిందన్నారు. ప్రస్తుతం రైతులకు ఆర్థిక సాయం అందిస్తూ కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు. భూసార పరిరక్షణ, స్ప్రింక్లర్లు, డ్రిప్ ఇరిగేషన్, వ్యవసాయ యాంత్రీకరణ, డ్రోన్ల వినియోగం వంటి కార్యక్రమాలు గతంలో నిలిచిపోయాయని, ప్రస్తుతం వాటిని పునరుద్ధరించి రైతులకు అందిస్తున్నామని తెలిపారు. వ్యవసాయ రంగంలో అంతర్జాతీయ పరిస్థితుల ప్రభావం కూడా ఉంటోందని, శాస్త్రవేత్తల సూచనలు, ఆధునిక సాంకేతికతను వినియోగించి వ్యవసాయం చేస్తే లాభదాయకంగా ఉంటుందని రైతులకు సూచించారు. గత ఏడాది పొగాకు, కోకో, ఉల్లి, తోతాపురి మామిడి వంటి పంటలకు మార్కెట్ ధరలు తగ్గిన సందర్భాల్లో రాష్ట్ర ప్రభుత్వం మద్దతు ధరలు అందించి రైతులకు తోడ్పాటును అందించిందన్నారు. తోతాపురి మామిడి ధరలు తగ్గిన నేపథ్యంలో ఈ ఏడాది కూడా కిలోకు రూ.4 ప్రోత్సాహకం అందిస్తున్నట్లు తెలిపారు.

### ఎరువుల వినియోగంలో రైతులు జాగ్రత్తలు పాటించాలి

ఎరువుల పంపిణీ కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక యాప్‌ను అందుబాటులోకి తీసుకువచ్చిందని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో యూరియా, డీఏపీ ఎరువులు పుష్కలంగా అందుబాటులో ఉన్నాయని చెప్పారు. అయితే రైతులు యూరియాను అధికంగా వినియోగిస్తున్నారని, దీని వల్ల నేల సారం దెబ్బతినడంతో పాటు పంటలపై ప్రతికూల ప్రభావం పడుతుందని హెచ్చరించారు. రైతులు యాప్ ద్వారా అవసరమైన ఎరువులను పొందుతూ యూరియా వినియోగాన్ని తగ్గించాలని సూచించారు. ఎరువుల సరఫరాలో ఎక్కడైనా సమస్యలు ఉంటే టోల్ ఫ్రీ నంబర్‌కు ఫిర్యాదు చేయాలని కోరారు. గుంటూరు మిర్చికి ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు ఉందని మంత్రి పేర్కొన్నారు. అయితే ఇటీవల చైనాకు ఎగుమతి చేసిన మూడు కంటైనర్ల మిర్చిని రసాయన అవశేషాల కారణంగా తిరిగి పంపించిన ఘటనను గుర్తు చేశారు. అందువల్ల రైతులు రసాయన ఎరువులు, పురుగుమందుల వినియోగాన్ని తగ్గించి, సేంద్రియ వ్యవసాయ పద్ధతుల వైపు మొగ్గు చూపాలని సూచించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం వేగంగా అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని, ప్రజలందరూ ప్రభుత్వానికి సహకరించాలని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పిలుపునిచ్చారు.

# ఇది రైతు పక్షపాత ప్రభుత్వం

- మంత్రి నిమ్మల రామానాయుడు
- అన్నదాత సుఖీభవ సాయం నిధులు పంపిణీ



పాలకొల్లు (చైతన్యరథం): రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం రైతుల పక్షపాతిగా పనిచేస్తుందని, ఈ రెండేళ్లలో రైతులకు మేలు జరిగే పనులకే అధిక అధిక ప్రాధాన్యతనిస్తున్నామని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. రైతులకు ఎలాంటి అవసరం వచ్చినా వెంటనే స్పందిస్తున్నామన్నారు.పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లు నియోజకవర్గం యలమంచిలి మండలం కొంతేరు గ్రామంలో శనివారం అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ కింద 2026-27 తొలి విడత సాయంగా 14,458 మంది రైతులకు రూ.9.40 కోట్ల చెక్కును అందజేసిన కార్యక్రమంలో మంత్రి రామానాయుడు మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా తొలి విడతలో 46.85 లక్షల మంది రైతులకు రూ.3,125 కోట్లు విడుదల అందిస్తున్నామని, 2025-26లో మూడు విడతలుగా 46 లక్షల మందికి రూ.8,965 కోట్లు అందజేశామన్నారు. రైతుల పెట్టుబడి భారం తగ్గించడమే లక్ష్యం గా కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి రైతులకు ఆర్థిక భరోసా కల్పిస్తున్నాయన్నారు. వ్యవసాయం లాభసాటిగా మారేందుకు కూటమి కృషి కృషి చేస్తుందని తెలిపారు. గత వైసిపి పాలనలో రైతులు ధాన్యం అమ్మకానికి మిల్లుల వద్ద వారం రోజులు రాత్రింబవళ్లు రోజులు పడిగాపులు పడాల్సి వచ్చేదని, నచ్చిన మిల్లుకు అమ్ముకునే స్వేచ్ఛ కూడా ఉండేది కాదన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం రైతులకు పూర్తి స్వేచ్ఛ కల్పించిందని మంత్రి స్పష్టం చేశారు. ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల్లోనే రైతుల ఖాతాల్లో నగదు జమ చేస్తున్నామని, గత ప్రభుత్వం బకాయి పెట్టిన రూ.1,640 కోట్ల ధాన్యం చెల్లింపులు చేసామన్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తో రైతుల ఆస్తులపై ప్రమాదకర నిర్ణయాలను గత ప్రభుత్వం తీసుకువచ్చిందని, ఆ చట్టాన్ని కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే సీఎం చంద్రబాబు రద్దు చేశారని గుర్తుచేశారు. గత పాలకులు పట్టాదారు పాస్ పుస్తకాలపై జగన్ బొమ్మ వేసుకుంటే ప్రస్తుతం రాజముద్రతో పాస్ పుస్తకాలు అందజేస్తున్నామని స్పష్టం చేశారు. గతంలో సాగునీటి వ్యవస్థ నిర్లక్ష్యానికి గురైందని, ఇప్పుడు కాలువలు, డ్రైన్ల అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నామన్నారు. రైతు సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి నిమ్మల రామానాయుడు స్పష్టం చేశారు. పాలకొల్లు నియోజకవర్గంలో రెండేళ్లలో రూ.980 కోట్లతో పలు అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. ప్రధానంగా రైతులకు అవసరమైన పనులకే అధిక ప్రాధాన్యత నిచ్చినట్లు చెప్పారు. పనిచేసే ప్రభుత్వాన్ని, పనిచేసే నాయకుడిని ఎల్లప్పుడూ ఆశీర్వదించాలని మంత్రి కోరారు

## పవిత్ర ఉమ్రా యాత్రకు మంత్రి ఫరూక్

- మర్యాదపూర్వకంగా కలిసిన ఉర్దూ అకాడమీ చైర్మన్, సుఫీ ప్రతినిధులు



అమరావతి (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనారిటీ సంక్షేమ, న్యాయ శాఖల మంత్రి ఎన్ఎండీ ఫరూక్ శనివారం పవిత్ర ఉమ్రా యాత్రకు బయలుదేరారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఉర్దూ అకాడమీ చైర్మన్ మొహమ్మద్ ఫరూక్ షుబ్లీ నేతృత్వంలో, ఆంధ్రప్రదేశ్ సుఫీ సంత్ కన్వీనర్ మొహమ్మద్ అల్తాఫ్ అలీ రజా, మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర కార్యదర్శి మౌలానా హుస్సేన్ అహ్మద్, ప్రభుత్వ ఖాజీ సమద్ లు మర్యాదపూర్వకంగా మంత్రిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మొహమ్మద్ అల్తాఫ్ అలీ రజా మాట్లాడుతూ, మంత్రి మహమ్మద్ ఫరూక్ పవిత్ర ఉమ్రా యాత్రను విజయవంతంగా పూర్తి చేసుకుని క్షేమంగా తిరిగి రావాలని ప్రత్యేక దువా చేశారు. మొహమ్మద్ ఫరూక్ షుబ్లీ మాట్లాడుతూ, పవిత్ర ఉమ్రా యాత్ర సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణం ఎలాంటి ఆటంకాలు లేకుండా విజయవంతంగా కొనసాగాలని, రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి సాధించాలని, ప్రజలందరికీ శాంతి, సౌభాగ్యం కలగాలని పవిత్ర మక్కా మదీనాల్లో ప్రత్యేక దువాలు చేయాలని మంత్రి ఫరూక్‌ను కోరారు. మంత్రి ఫరూక్ ఉమ్రా యాత్ర విజయవంతంగా పూర్తిచేసుకుని క్షేమంగా తిరిగి రావాలని వారు ఆకాంక్షించారు.

# భారత ఆరోగ్య రంగానికి ప్రొటిజెనిక్స్ సేవలు ఆదర్శం

- రాష్ట్రంలోనే తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలన్న సంస్థ సంకల్పం సంతోషకరం
- ప్రొటిజెనిక్స్ సంస్థను ఆదర్శంగా తీసుకొని స్వదేశంలో పెట్టుబడులు పెట్టండి
- విదేశాల్లో ఉన్న తెలుగువారికి టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్యే పల్లా శ్రీనావాస్ పిలుపు
- ప్రొటిజెనిక్స్ ప్లాంట్ సందర్శన



విశాఖపట్నం (చైతన్యరథం): దేశంలో అత్యవసరమైన ప్లాస్మా ఆధారిత ఔషధాల తయారీలో స్వదేశీ సామర్థ్యాన్ని పెంపొందించేందుకు విశాఖ వేదికగా ప్రొటిజెనిక్స్ సంస్థ చేస్తున్న కృషిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, గాజువాక శాసనసభ్యుడు పల్లా శ్రీనివాస్ కొనియాడారు. సంస్థ ప్రతినిధుల ఆహ్వానం మేరకు శనివారం ఆయన సంస్థ కార్యకలాపాలను పరిశీలించి, సంస్థ యాజమాన్యంతో సమావేశమయ్యారు.

ఈ సందర్భంగా పల్లా శ్రీనివాస్ మాట్లాడుతూ... "ఆంధ్రప్రదేశ్‌లో ప్లాస్మా ప్రోటీన్ థెరప్యూటిక్స్‌పై దృష్టి సారించిన మొట్టమొదటి సంస్థగా ప్రొటిజెనిక్స్ లైఫ్ సైన్సెస్ సంస్థ గుర్తింపు పొందిందన్నారు. దేశంలో అత్యవసరమైన ప్లాస్మా ఆధారిత ఔషధాల తయారీలో స్వదేశీ సామర్థ్యాన్ని పెంపొందించేందుకు విశాఖలోని జీనోమ్ వ్యాలీ వేదికగా ప్రొటిజెనిక్స్ చేస్తున్న ప్రయత్నాలు అభినందనీయం. ఆరోగ్య రంగంలో ఆత్మనిర్భర భారత్ లక్ష్య సాధనకు ఇటువంటి బయోటెక్నాలజీ సంస్థలు కీలక పాత్ర పోషిస్తాయి. 2021లో ఎన్నారై వైద్యుల బృందం స్థాపించిన ఈ సంస్థ ప్రస్తుతం ఇన్‌ట్రావీనస్ ఇమ్యూనోగ్లోబులిన్ (ఐవీఐజీ), హ్యూమన్ ఆల్బుమిన్, ఫ్యాక్టర్ VIII, ఫ్యాక్టర్ IX, ఫైబ్రిన్ సీలెంట్ కిట్ వంటి కీలక ప్లాస్మా ఆధారిత ఉత్పత్తుల అభివృద్ధిలో ముందంజలో ఉంది. రోగనిరోధక లోపాలు, ఆటో ఇమ్యూన్ వ్యాధులు, రక్తస్రావ సంబంధిత సమస్యలు, క్యాన్సర్ చికిత్స వంటి రంగాల్లో ఈ ఉత్పత్తులు ఎంతో ఉపయోగకరం. రాబోయే కాలంలో దేశీయ అవసరాలను తీర్చడంతో పాటు అంతర్జాతీయ స్థాయిలో కూడా ప్రొటిజెనిక్స్ తన ముద్ర వేయనుంది. ఆంధ్రప్రదేశ్‌లో బయోటెక్నాలజీ రంగ అభివృద్ధికి విశేష అవకాశాలు ఉన్నాయి. విశాఖపట్నం సహా రాష్ట్రంలోని పారిశ్రామిక వాతావరణం, పెట్టుబడులకు అనుకూలమైన విధానాలు ఇటువంటి పరిశ్రమల అభివృద్ధికి దోహదపడతాయి. ప్రొటీజెనిక్స్ సంస్థను ఆదర్శంగా తీసుకొని విదేశాల్లో ఉన్న తెలుగువారు స్వదేశంలో పెట్టుబడులు పెట్టండి" అని పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా ప్రభుత్వం నుండి ప్రోత్సాహం, సహకారం ఎల్లప్పుడూ అందిస్తానని పల్లా శ్రీనివాస్ హామీ ఇచ్చారు. ప్రజల ఆరోగ్య భద్రతకు, దేశ వైద్య రంగ స్వావలంబనకు తోడ్పడే సంస్థలతో ప్రభుత్వం, సమాజం కలిసి నడవాల్సిన అవసరం ఉందన్నారు.

# కోలాహలంగా మంత్రి కొల్లు రవీంద్ర పుట్టిన రోజు వేడుకలు

**- టీడీపీ నేతల ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు**

మచిలీపట్నం/విజయవాడ (చైతన్యరథం): వేలాది మంది కార్యకర్తలు, మంగళ వాయిద్యాలు, వేద మంత్రాలు, సేవా కార్యక్రమాల నడుమ రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పుట్టిన రోజు వేడుకలు శనివారం అత్యంత వైభవంగా జరిగాయి. మచిలీపట్నం బందలదొడ్డిలో స్వచ్ఛాంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి రవీంద్ర... మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు తోపుడు బండ్లు, కొత్త బట్టలు పంపిణీ చేశారు. ప్రజల కోసం నిత్యం కృషి చేస్తున్న పారిశుధ్య కార్మికులకు ఎంత తోడ్పాటు అందించినా తక్కువేనని పేర్కొన్నారు.

అనంతరం రాష్ట్ర ముస్లిం మైనార్టీ కార్పొరేషన్ డైరెక్టర్ హాసీం బెగ్ ఆధ్వర్యంలో పేద కుటుంబాలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. జార్జికారనేషన్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు స్కూలు పుస్తకాలు, యూనిఫాం అందించారు. రాజుపేట కొత్త మసీదులోని మదర్సాలో మైనార్టీ నాయకులు షేక్ బాజానీ, అమీన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నూతన వస్త్రాలు పంపిణీ చేశారు. చింతచెట్టు సెంటర్ వద్దనున్న జారీ ఆస్థానంలో ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. అన్నదానం కేంద్రాన్ని



ప్రారంభించి భోజనం వడ్డించారు. దేశాయిపేట హైస్కూల్‌లో విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేశారు. అనంతరం విద్యార్థులకు యూనిఫాం, బుక్స్ పంపిణీ చేశారు. 26వ డివిజన్ టీడీపీ కమిటీ సభ్యులు ఎండీ జిలానీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మెగా మెడికల్ క్యాంపు ప్రారంభించారు. కోనేరు సెంటర్లో మున్సిపల్ మాజీ ఛైర్మన్ మోటమర్రి బాబాప్రసాద్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించారు. హైనీ ఎడ్యుకేషనల్ సొసైటీలో టీడీపీ నేత ఐపీసీ కరుణకుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. విద్యార్థులకు పుస్తకాల కిట్ పంపిణీ చేశారు. 44వ డివిజన్ ఇంఛార్జి మంచాల రాంబాబు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేడుకల్లో పాల్గొన్నారు. అన్నదానం ప్రారంభించారు. 50వ డివిజన్ ఇంఛార్జి పడమట నాగరాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మెడికల్ క్యాంపును ప్రారంభించారు. పేదలకు మందులు పంపిణీ చేశారు.

విజయవాడలోని క్యాంపు కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఎక్సైజ్ ఉద్యోగులు, మైనింగ్ ఉద్యోగుల సమక్షంలో పుట్టిన రోజు వేడుకలు జరుపుకున్నారు. నియోజకవర్గ ప్రజలు, పార్టీ కార్యకర్తలు చూపించే ఆదరాభిమానాల ముందు ఎంత కష్టమైనా చిన్నదిగా అనిపిస్తోందని, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి కోసం చిత్తశుద్ధితో పని చేస్తోంది. వారికి చివరి శ్వాస వరకు సేవలు అందిస్తానని, వారికి ఏ కష్టమూ రాకుండా చూసుకునే బాధ్యత తీసుకుంటానని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు.

ఇలాఉంటే మచిలీపట్నానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకురాలు కంది శ్యామలాదేవి మనుమడు తేజ ప్రమోద రామచంద్ర ప్రముఖ క్రీడాకారుడు పుల్లెల గోపీచంద్ ఆధ్వర్యంలో నిర్వహించిన హార్ట్ ఫుల్ నెస్ ప్రీమియర్ లీగ్‌లో రన్నర్ అప్ గా నిలవడం పట్ల మంత్రి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రమోద రామచంద్రను సన్మానించి, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## 'చెత్త పన్ను' గత పాలకుల చరిత్ర..

# కూటమి ప్రభుత్వానిది 'స్వచ్ఛాంధ్ర' సంకల్పం

- మంత్రి కందుల దుర్గేష్ ఉద్ఘాటన
- 'స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర'లో భాగంగా నిడదవోలులో 'ఆపరేషన్ క్లీన్ స్వీప్' కార్యక్రమం
- చీపురు పట్టి చెత్త ఊడ్చి స్ఫూర్తినింపిన మంత్రి
- ప్లాస్టిక్‌ను దూరం పెట్టి, పర్యావరణాన్ని కాపాడుకుందామని ప్రజలకు పిలుపు



నిడదవోలు (చైతన్యరథం): రాష్ట్రాన్ని చెత్త రహితంగా మార్చడమే సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ల లక్ష్యమని అందులో భాగంగా చెత్త రహిత నియోజకవర్గంగా నిడదవోలును తీర్చిదిద్దుతామని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. రాష్ట్రాన్ని పూర్తి స్థాయి స్వచ్ఛాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దాలన్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సంకల్పానికి అనుగుణంగా శనివారం తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు పట్టణంలో 'స్వర్ణాంధ్ర – స్వచ్ఛాంధ్ర' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. నిడదవోలు పురపాలక సంఘం ఆధ్వర్యంలో 'ఆపరేషన్ క్లీన్ స్వీప్' థీమ్‌తో జరిగిన ఈ పారిశుద్ధ్య డ్రైవ్‌లో రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పారిశుద్ధ్య కార్మికులకు సంఘీభావంగా వారి యూనిఫామ్ ధరించిన మంత్రి దుర్గేష్ చేత చీపురు పట్టి పట్టణ వీధుల్లోని చెత్తను స్వయంగా ఊడ్చి, డస్ట్‌బిన్‌లో వేశారు. అనంతరం అధికార యంత్రాంగం, ప్రజలతో కలిసి 'స్వచ్ఛాంధ్ర' ప్రతిజ్ఞ చేశారు.

ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ.. గత ప్రభుత్వ హయాంలో నిధుల దుర్వినియోగం, నిర్లక్ష్యం వల్ల పట్టణాలు, గ్రామాలు చెత్తతో నిండి దుర్గంధం వెదజల్లేవని విమర్శించారు. పారిశుద్ధ్యాన్ని గాలికొదిలేసిన గత పాలకులు.. చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా 'చెత్తపై పన్ను' వేసి ప్రజలను పీడించారని గుర్తుచేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లు ప్రత్యేక దృష్టి సారించి, స్థానిక సంస్థలకు పూర్వవైభవం తెస్తూ పరిశుభ్రమైన నగరాలు, గ్రామాలను ఆవిష్కరిస్తున్నారని.. ఆ సంస్కరణలు నేడు సత్ఫలితాలనిస్తున్నాయని కొనియాడారు. గత రెండేళ్లుగా నిడదవోలు మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ ఛైర్మన్‌లు ప్రత్యేక శ్రద్ధ వహించి పట్టణాన్ని చెత్త రహితంగా మార్చడం అభినందనీయమన్నారు. కేవలం ప్రభుత్వ సంకల్పం మాత్రమే సరిపోదని, ప్రజా భాగస్వామ్యం తోడైతేనే ఫలితాలు మెరుగ్గా ఉంటాయని మంత్రి స్పష్టం చేశారు. ప్రతి కుటుంబం తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడానికి రోజుకు కనీసం అరగంట సమయం కేటాయించాలని కోరారు.

### ప్లాస్టిక్ రహితంగా రాష్ట్రం

ఇళ్లలోనే తడి, పొడి చెత్తను విడివిడిగా ఉంచాలని, వాటిని మున్సిపల్ వాహనాల్లోనే వేయాలని సూచించారు. తడి చెత్త ద్వారా కంపోస్ట్ (సేంద్రియ ఎరువు) తయారు చేసేలా ప్రణాళికలు ఉన్నాయని, దీని ద్వారా పురపాలక సంఘాలకు ఆదాయం సమకూరడమే కాకుండా రైతులకు ఎంతో మేలు జరుగుతుందని వివరించారు. మన చిన్నతంలో కూరగాయలు, నిత్యావసరాల కోసం గుడ్డ సంచులను వాడే సంస్కృతి ఉండేదని మంత్రి గుర్తు చేశారు. ప్లాస్టిక్ భూమిలో కలిసిపోకుండా పర్యావరణానికి తీవ్ర విఘాతం కలిగిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రాన్ని ప్లాస్టిక్ రహితంగా మార్చడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రజలు ప్లాస్టిక్ వాడకాన్ని తక్షణమే తగ్గించి, మెప్మా, స్వయం సహాయక సంఘాల మహిళలు తయారు చేసే పర్యావరణ అనుకూల గుడ్డ సంచులను వినియోగించి, మహిళా సాధికారతకు మరియు పర్యావరణ పరిరక్షణకు సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మున్సిపల్ సిబ్బంది సేవలను కొనియాడారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ ఛైర్మన్, స్థానిక కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు, వివిధ విభాగాల అధికారులు, పారిశుద్ధ్య సిబ్బంది, పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆర్థిక ఇబ్బందులున్నా మాట నిలబెట్టుకుంటున్నాం

- ‘అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్’పై ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్
- కాకినాడ జిల్లా రైతుల ఖాతాల్లోకి నిధులు జమ




కాకినాడ (చైతన్యరథం): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు పెట్టుబడి సాయంగా అందిస్తున్న ‘అన్నదాత సుఖీభవ -- పీఎం కిసాన్’ పథకం కింద 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి మొదటి విడత నిధులను కాకినాడ జిల్లా పరిధిలోని రైతులకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ శనివారం విడుదల చేశారు. కాకినాడ జిల్లావ్యాప్తంగా 2.73 లక్షల రైతు కుటుంబాలు ఈ పథకం ద్వారా లబ్ధి పొందుతుండగా, రూ. 99.58 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేశారు. శనివారం మన ఊరు మాటా మంతి కార్యక్రమంలో ప్రాధాన్యతాంశంగా ‘అన్నదాత సుఖీభవ -- పీఎం కిసాన్’ను తీసుకున్నారు. రైతులతో కలిసి ఈ మొత్తం నిధులు విడుదల చేశారు. తొలి విడత ఆర్థిక సాయం కింద రాష్ట్రవ్యాప్తంగా సుమారు 47 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ. 7,000 చొప్పున జమ కానున్నాయి. అందులో కేంద్ర ప్రభుత్వం రూ. 2 వేలు, రాష్ట్ర ప్రభుత్వం 5 వేలు అందజేస్తుంది. అన్నదాత కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించడమే లక్ష్యంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గారు ఏటా మూడు విడతల్లో రూ. 6 వేలు అందజేస్తుండగా, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం మరో రూ. 14,000 కలిపి ఏడాదికి రూ. 20 వేల చొప్పున పెట్టుబడి సాయం కింద అందజేస్తోంది. ఆర్థిక ఇబ్బందులు ఉన్నా ఇచ్చిన హామీ నిలబెట్టుకుంటూ వరుసగా రెండో ఏడాది అన్నదాతకు అండగా నిలవడం రైతు సంక్షేమం పట్ల కూటమి ప్రభుత్వానికి ఉన్న సంకల్పానికి నిదర్శనమని ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. రైతులతో కలసి నిధులు విడుదల చేయడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. రాష్ట్ర ఆహార పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్, ఎంపీలు లింగమనేని రమేష్, వల్లభనేని బాలశౌరి, ఉదయ్ శ్రీనివాస్, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు , జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# విదేశాల్లోనూ ‘లేపాక్షి’ షోరూమ్‌లు

- రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత వెల్లడి
- త్వరలో నేతన్న భరోసా పథకానికి శ్రీకారం
- నేతన్నలు, హస్త కళాకారుల గౌరవప్రద జీవనమే లక్ష్యం
- ఉచిత విద్యుత్‌తో చేనేత కుటుంబాల్లో వెలుగులు
- క్లస్టర్లు, మెగా క్లస్టర్ల ఏర్పాటుతో నిత్య ఉపాధి
- ఆప్కో, లేపాక్షి షోరూమ్‌ల ప్రక్షాళన
- ఆప్కో డిజిటలైజేషన్‌కు స్కోచ్ అవార్డు
- అమరావతిలో 10 ఎకరాల్లో నిఫ్ట్ ఏర్పాటు
- ఖాదీ, గ్రామీణ మండలి ద్వారా యువతకు ఉపాధి




అమరావతి (చైతన్యరథం): రాష్ట్ర వ్యాప్తంగా నేతన్నలు, హస్త కళాకారులు గౌరవప్రదమైన జీవనం సాగించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, త్వరలో నేతన్న భరోసా పథకానికి శ్రీకారం చట్టనున్నామని రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత వెల్లడించారు. విదేశాల్లో కూడా లేపాక్షి షోరూమ్ లు ఏర్పాటు చేయనున్నామన్నారు. అమరావతిలోని శాఖమూరులో పది ఎకరాల విస్తీర్ణంలో నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ టెక్నాలజీ(నిఫ్ట్) ఏర్పాటుకు నిర్ణయించామన్నారు. ఖాదీ, గ్రామీణ పరిశ్రమల మండలి ద్వారా యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామన్నారు. అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో చేనేత, జౌళి శాఖ ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత రెండేళ్ల ప్రగతిపై శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి సవిత మాట్లాడారు. ఆనాడు అన్న ఎన్టీఆర్ కూడు, గూడు, గుడ్డ నినాదంతో, చేనేత వస్త్రాలకు ప్రాచుర్యం కల్పించారన్నారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో పాలన సాగిస్తున్న సీఎం చంద్రబాబు నేతన్నల సంక్షేమానికి ప్రాధాన్యమిస్తున్నారు. చేనేత రంగానికి పూర్వవైభం తీసుకురావడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే టెక్స్ టైల్స్ అప్పారెల్ అండ్ గార్మెంట్స్ పాలసీ 2024-29 పాలసీ తీసుకొచ్చామన్నారు. ఈ పాలసీలో భాగంగా రాష్ట్రంలో టెక్స్ టైల్స్ రంగంలో రూ.10 వేలకోట్ల పెట్టుబడులు ఆకర్షణతో పాటు 2 లక్షల మందికి పైగా ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. గతేడాది విశాఖలో జరిగిన సీఐఐ సమ్మిట్‌లో టెక్స్ టైల్స్ రంగంలో అయిదు ఒప్పందాలు జరిగాయని, రూ.4,700 కోట్ల పెట్టుబడులు వచ్చాయని తెలిపారు. వాటిలో కొన్ని పరిశ్రమలకు భూములు కేటాయించి, ఇతర మౌలిక సదుపాయాలను కల్పించామన్నారు. 50 ఏళ్లు నిండిన నేతన్నలకు పెన్షన్లు అందజేస్తున్నామని, బడ్జెట్ లో త్రిఫ్ట్ ఫండ్ నిధులు కేటాయించామని తెలిపారు. 2024-25లో 90 సంఘాలకు రూ.71.21 కోట్ల విలువైన నూలు సరఫరా చేశామన్నారు. 2025-26లో 109 సంఘాలకు రూ.175.20 కోట్ల విలువైన నూలు సరఫరా చేశామన్నారు. రెండేళ్లలో కలిపి రూ.246.41 కోట్ల విలువైన నూలు అందించి ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించామన్నారు. గత సంవత్సరం వన్ డిస్ట్రిక్ట్-వన్ ప్రొడెక్ట్ కింద ఏపీకి 10 అవార్డులు వస్తే, వాటిలో నాలుగు చేనేత రంగానికే వచ్చాయన్నారు.

### నేతన్న కుటుంబాల్లో ‘ఉచిత’ వెలుగులు

నేతన్నలకు ఉచిత విద్యుత్ సరఫరా హామీని నెరవేర్చామని మంత్రి సవిత తెలిపారు. ఈ ఏడాది ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి 50,565 చేనేత కుటుంబాలకు ఉచిత విద్యుత్ పథకం అమలు చేస్తున్నామన్నారు. మగ్గాలకు 200 యూనిట్లు, మరమగ్గాలకు 500 యూనిట్లు అందిస్తున్నామన్నారు. మగ్గం నేతన్నలకు నెలకు రూ.720లు, ఏడాదికి రూ. 8,640లు, మరమగ్గం నేతలన్నలకు నెల రూ.1,860లు, ఏడాదికి రూ.21,600లు లబ్ధి కలుగుతోందన్నారు. ఉచిత విద్యుత్ పథకం కోసం రూ.150 కోట్లు వెచ్చిస్తున్నామని, ఈ పథకం అమలుతో నేతన్నల కుటుంబాల్లో వెలుగులు నిండాయని మంత్రి సవిత తెలిపారు. చేనేత కార్మికులకు ఆర్థిక పరిపుష్టి లక్ష్యంగా పథకాలు అమలు చేస్తున్నామన్నారు. చేనేత కార్మికులకు రంగులు వేయడం, బ్లీచింగ్ ఛార్జీల వేతనాలు పెంచామన్నారు. 90 శాతం సబ్సిడీతో మగ్గం పనిముట్లు అందజేస్తున్నామన్నారు. చేనేత కార్మికుల గుర్తింపు కార్డులు ఇస్తున్నామని, వస్త్రాలకు క్యూఆర్ కోడింగ్ ఇచ్చి... నేతన్నల కష్టం, వస్త్రం తయారీ గురించి తెలిపేలా ఆ కోడ్ లో పేర్కొంటున్నామని తెలిపారు. ఈ కోడింగ్ తో నకిలీ వస్త్రాల అమ్మకాలకు అడ్డుకట్టపడుతోందన్నారు.

### రాష్ట్రంలో క్లస్టర్లు, మెగా క్లస్టర్ల ఏర్పాటు

నేతన్నలకు ఉపాధి కల్పనే లక్ష్యంగా క్లస్టర్లు ఏర్పాటు చేస్తున్నామని మంత్రి సవిత తెలిపారు. రూ.10.44 కోట్లతో 10 చిన్న క్లస్టర్లు ఏర్పాటు చేస్తున్నామని, ధర్మవరంలో రూ.38.31 కోట్లతో మెగా చేనేత క్లస్టర్ నిర్మిస్తున్నామని తెలిపారు. అమరావతిలో చేనేత, హస్తకళల మ్యూజియం నిర్మించబోతున్నామని వెల్లడించారు. పిఠాపురంలోని ఉప్పాడలో రూ.15.01 కోట్లు, మంగళగిరిలో హ్యాండ్లూమ్ ప్రాజెక్టుకు రూ.22.50 కోట్లతో చేనేత పార్క్ లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. 7 వేల మంది చేనేతలకు రూ.65.35 కోట్లు ముద్ర రుణాలు మంజూరు. నేత వస్త్రాల అమ్మకాలు పెంచేలా ఆద్యం, టాటా తనేరియా, కో ఆప్టెక్స్ వంటి సంస్థలతో పాటు తిరుమల తిరుపతి దేవస్థానంతో కూడా ఒప్పందం చేసుకున్నామని తెలిపారు. చేనేత వస్త్రాలు, హస్త కళారూపాలు ఒకే చోట విక్రయించేలా షో రూమ్ లు ఏర్పాటు చేస్తున్నామని మంత్రి సవిత తెలిపారు. చేనేత కుటుంబాలు గౌరవమైన, ఆర్థిక భరోసాతో కూడిన జీవనం సాగించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు

### ఆప్కో బ్రాండ్ కు విస్తృత ప్రాచుర్యం

ఆప్కో బ్రాండ్ నిలిబెట్టేలా షో రూమ్ ల్లో కేవలం మగ్గం మీద నేసే వస్త్రాల విక్రయాలకు చర్యలు తీసుకుంటున్నామని మంత్రి సవిత తెలిపారు. ఆప్కో షో రూమ్ లను ప్రక్షాళన చేస్తున్నామని, షో రూమ్ ల్లో రెడీ మేడ్ వస్త్రాల అమ్మకాలతో పాటు కొత్త స్టాక్ ఉండేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. పారదర్శకత పెంచేలా ఆప్కోలో కంప్యూటరీకరణ చేపట్టామని, డిజిటల్ పే మెంట్లు చెల్లించేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఆప్కోలో డిజిటలైజేషన్ కు ప్రతిష్టాత్మక స్కోచ్ అవార్డు 2025 లభించిందన్నారు. ఆప్కో ద్వారా 24 నెలల కాలంలో రూ.190 కోట్ల అమ్మకాలు చేశామన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరవాత రాష్ట్రంలో అయిదు చోట్ల పుట్టపర్తి, ఎమ్మిగనూరు, ప్రొద్దుటూరు, టెక్కలి, అనకాపల్లిలో ఆప్కో షో రూమ్‌లు ఏర్పాటు చేశామన్నారు. జాతీయ, రాష్ట్ర స్థాయిలో ఎగ్జిబిషన్లు నిర్వహిస్తున్నామని, రెండేళ్లలో ఎగ్జిబిషన్ల ద్వారా రూ.20 కోట్ల మేర చేనేత వస్త్రాలు అమ్మకాలు జరిపామన్నారు. 40, 50 శాతం డిస్కౌంట్లతో చేనేత వస్త్రాల అమ్మకాలు చేస్తున్నామన్నారు. చేనేత వస్త్రాల అమ్మకాలు పెంచేలా సోషల్ మీడియాలో విస్తృతం ప్రచారం చేస్తున్నామన్నారు. చేనేత సహకార సంఘాలకు ఆప్కో బకాయిలు చెల్లిస్తున్నామని, గత డిసెంబర్, జనవరి నెలలో రూ.9 కోట్లకు పైగా బకాయిలను చేనేత సహకార సంఘాల ఖాతాల్లో జమ చేశామని తెలిపారు.

### హస్త కళాకారులకు గౌరవప్రద జీవనమే లక్ష్యం

రాష్ట్రంలో 2.05 లక్షల హస్త కళాకారుల గుర్తించామని, వారికి ఆర్థిక భరోసా కల్పిస్తూ గౌరవ ప్రద జీవనం అందజేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని మంత్రి సవిత తెలిపారు. రాష్ట్రంతో పాటు జాతీయ స్థాయిలో 19 లేపాక్షి షో రూమ్‌లు ఉన్నాయని, వాటన్నింటినీ ఆధునీకరిస్తున్నామని తెలిపారు. ఇటీవలే రాజమండ్రి ఎయిర్ పోర్టులో లేపాక్షి షో రూమ్ ఏర్పాటు చేశామన్నారు. విదేశాల్లోనూ లేపాక్షి షో రూమ్ లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. కళాక్షి వాట్సాప్, తరంగా సేవ పేరుతో ఆన్ లైన్ లోనూ హస్త కళల విక్రయాలు చేస్తున్నామన్నారు. పారదర్శకంగా లేపాక్షి షో రూమ్‌ల నిర్వహణకు తరంగా ఏపీ ఆధారిత రియల్ టైమ్ వ్యవస్థ రూపకల్పన చేశామన్నారు. హస్త కళారూపాల అమ్మకాలు పెరిగేలా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో 65 ఎగ్జిబిషన్ల ఏర్పాటు చేశామన్నారు. 202424-25 లో 56.47 కోట్లు, 2025-26లో రూ.60.78 కోట్ల అమ్మకాల హస్త కళారూపాల అమ్మకాలు జరిపామన్నారు. హస్త కళాకారులను ప్రోత్సహించేలా అవార్డుల బహుకరించామని, 20 మంది కళాకారులకు రూ.3 లక్షల వరకు నగదు బహుమతి అందజేశామని తెలిపారు. వన్ డిస్ట్రిక్ట్ - వన్ ప్రొడెక్ట్(ఓడీ ఓపీ) కింద ప్రతి జిల్లా నుంచి హస్త కళలకు గుర్తింపునకు కృషి చేస్తున్నామన్నారు. విశాఖపట్నం సీఐఐ - 2025 సదస్సు, సింగపూర్ లో జరిగిన భారతదేశ గణతంత్ర వేడుకలకు, హాంకాంగ్ మరియు ఇతర అంతర్జాతీయ వేడుకలకు ఏపీ హస్త కళల గిఫ్ట్ బాక్స్ లు సరఫరా చేశామన్నారు.

### యువతకు పెద్ద ఎత్తున ఉపాధి

ఖాదీ, గ్రామీణ పరిశ్రమల మండలి ద్వారా రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు పెద్ద ఎత్తున ఉపాధి కల్పిస్తున్నామని మంత్రి తెలిపారు. ప్రధానమంత్రి ఉపాధి కల్పన కార్యక్రమం పథకం కింద 2024-25లో 974 యూనిట్లు స్థాపించి, రూ.38.51 కోట్ల మార్జిన్ మనీ అందజేసి, 10,714 మందికి ఉపాధి అవకాశాలు కల్పించామన్నారు. 2025-26లో 2,319 యూనిట్ల ఏర్పాటుకు నిర్ణయించామని, వాటికి రూ.70.15 కోట్ల మార్జిన్ మనీ మంజూరు చేశామని తెలిపారు. ఈ యూనిట్ల స్థాపన ద్వారా 25,509 మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయన్నారు. నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాల ద్వారా 463 మంది యువతకు, మహిళలకు టైలరింగ్, ఫ్యాషన్ డిజైనింగ్, మగ్గం వర్క్, కాగితం తయారీ, కొవ్వొత్తుల తయారీ తదితర ఉపాధి ఆధారిత కోర్సుల్లో శిక్షణ ఇచ్చి స్వయం ఉపాధి అవకాశాలను కల్పిస్తున్నామని మంత్రి సవిత తెలిపారు.

### గత ప్రభుత్వ పాలనతో ‘చేనేత’కు తీవ్ర నష్టం

2014-19 చేనేత రంగానికి సర్ణయుగమని, ఆనాటి టీడీపీ ప్రభుత్వం నేతన్నల మేలు కోసం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిందని మంత్రి సవిత తెలిపారు. తరవాత వచ్చిన వైసీపీ ప్రభుత్వంలో అన్ని రంగాల మాదిరిగానే చేనేత రంగానికి తీవ్రనష్టం కలిగిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో, నేతన్నలు ఊపిరిపీల్చుకోగలిగారని మంత్రి సవిత తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర చేనేత, జౌళి శాఖ ముఖ్య ప్రధాన కార్యదర్శి ఆర్పీ సిసోడియా, ఖాదీ, గ్రామీణ పరిశ్రమల మండలి సీఈవో సింహాచలం, కమిషనర్ రేఖారాణి, లేపాక్షి ఎండీ విశ్వ, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# యోగాంధ్రతో ఆరోగ్య విప్లవానికి చిరునామాగా ఏపీ

- పట్టణాల నుంచి పల్లెల వరకు యోగా శ్వాస
- ఆరోగ్యాంధ్ర దిశగా అడుగులు
- నేడు 1.07 కోట్ల మందితో రాష్ట్రవ్యాప్తంగా ఏకకాలంలో యోగాసన కార్యక్రమాలు
- యోగా ట్రైనర్ల కేటగిరిలో వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ నమోదు
- విజయవాడలో జరిగే కార్యక్రమంలో పాల్గొననున్న సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్, బాబా రాందేవ్

అమరావతి (చైతన్యరథం): ఒకప్పుడు నగరాల్లోని ఆరోగ్యాభిలాషులకు మాత్రమే పరిమితమైన యోగా...కూటమి ప్రభుత్వం చొరవతో ఇప్పుడు పల్లెల వరకు వచ్చింది. 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని యోగాంధ్ర-2026 పేరుతో దేశంలోనే ఆంధ్రప్రదేశ్‌లో మాత్రమే రెండు వారాలపాటు యోగాసన కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించారు. గ్రామ/వార్డు సచివాలయాలు, అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలలు, కళాశాలలు, పార్కులు సముద్రతీరాలు, ఇలా... ప్రజలు చేరే ప్రతి ప్రదేశం యోగాసనాలకు వేదికగా మారాయి. 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలు అనుసరించి ఈ నెల 7 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభమైన యోగాంధ్ర- 2026 ప్రచార కార్యక్రమాలు శనివారం(2 వారాలు) తో ముగిశాయి. ఆదివారం ఉదయం అమరావతిలో రాష్ట్ర స్థాయి యోగాసన కార్యక్రమం, జిల్లా కేంద్రాల నుంచి గ్రామ/వార్డు సచివాలయాల వరకు యోగాసన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు జరిగాయి. యోగాను కేవలం వ్యాయామంగా కాకుండా జీవనశైలిగా మలచాలన్న సంకల్పంతో ప్రభుత్వం ప్రతిష్టాకరంగా చేపట్టిన భాగస్వామ్య రిజిస్ట్రేషన్ల ద్వారా 1,07,41,148 మంది పేర్లు నమోదు చేసుకున్నారు. జిల్లాల జనాభా ప్రతిపాదికన 1,04,93,947 మందిచే రిజిస్ట్రేషన్లు చేయించాలని లక్ష్యంగా పెట్టుకోగా దీనిని అధిగమించి అదనంగా 2,47,201 (మొత్తంమీద 102%) మంది పేర్లు నమోదు చేసుకున్నారని వైద్య ఆరోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

మరోవైపు 26 థీమాటిక్ యోగాసన కార్యక్రమాలు జరగ్గా 35,603 మంది పాల్గొన్నారు. పర్యాటక ప్రాంతాల్లో 56 కార్యక్రమాలు జరగ్గా



59,458 మంది పాల్గొన్నారని ఆయుష్ డైరెక్టర్ రోణంకి గోపాలకృష్ణ తెలిపారు.

### 1.33 లక్షల వేదికల ద్వారా యోగాసన కార్యక్రమాలు

విజయవాడలోని ఇందిరాగాంధీ స్టేడియంలో జరిగే రాష్ట్ర స్థాయి కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, ఇతర మంత్రులు, ప్రజాప్రతినిధులు, ప్రత్యేక అతిథులుగా బాబా రాందేవ్, యోగా అండ్ నేచురోపతి ప్రభుత్వ సలహాదారు మంతెన సత్యనారాయణ రాజు, ప్రభృతులు పాల్గొనబోతున్నారు. ఈ కార్యక్రమానికి సమాంతరంగా జిల్లాల్లో జరిగే కార్యక్రమాల్లో మంత్రులు, ప్రజాప్రతినిధులు, జిల్లాల కలెక్టర్లు, ఇతర అధికారులు పాల్గొననున్నారని ఆయుష్ డైరెక్టర్ రోణంకి గోపాలకృష్ణ పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 1.33 లక్షల వేదికల ద్వారా 1,07,41,148 మంది యోగాసనాలు చేయనున్నారు. ప్రతి జిల్లాలో సగటున 4,450 చొప్పున వేదికలు సిద్ధమయ్యాయి.

విజయవాడలో జరిగే రాష్ట్ర స్థాయి కార్యక్రమానికి సంబంధించి ఇందిరాగాంధీ స్టేడియం, అంబేద్కర్ ఆడిటోరియంలో కలిపి పదివేల మంది యోగాసనాలు వేయనున్నారు. వీటితోపాటు జిల్లాల్లో జరిగే కార్యక్రమాల్లో సోలో పెర్ఫార్మెన్స్, బృంద పెర్ఫార్మెన్స్, ఉత్తమ ఛాయాచిత్రాలు, దృశ్యం, పాటలు, నినాదాలు, వక్తృత్వ, ఇతర పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు అందచేయనున్నారు. విజయవాడలో శనివారం జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర స్థాయి పోటీల విజేతలు 150 మందికి వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ బహుమతులు అందజేశారు

### వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ కింద నమోదు!

రాష్ట్ర వ్యాప్తంగా 2.6 లక్షల మంది యోగా ట్రైనర్లను సిద్ధం చేయడం వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం దక్కించుకోబోతుంది. ఈ మేరకు సూత్రప్రాయంగా సమాచారం అందింది. దీనిపై ఆదివారం ప్రకటన చేయనున్నారు. 2.6 లక్షల మంది ద్వారా రిజిస్ట్రేషన్లు చేసుకున్న వారికి యోగాసనాలపై శిక్షణ ఇచ్చారు. ఇంతకుముందు 1.5 లక్షల మంది ద్వారా శిక్షణ కార్యక్రమాలు జరిగాయి. ఈ సారి ఈ సంఖ్యను అదనంగా మరో లక్షకు పెంచారు. సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు అధికారులు ఈ చర్యలు తీసుకున్నారు.

### కార్యక్రమాల నిర్వహణలో జిల్లాల మధ్య పోటీ!

యోగాసన కార్యక్రమాలు, ఏర్పాట్లు, ఇతర అంశాల్లో జిల్లా అధికారుల మధ్య ప్రభుత్వం పోటీ పెట్టింది. రిజిస్ట్రేషన్లు, ట్రైనర్లకు శిక్షణ, పౌరుల మ్యాపింగ్, వేదికల ఖరారు, యోగా పోటీల కేటగిరీల్లో జిల్లాల మధ్య పోటీ పెట్టగా అన్ని కేటగిరీల్లో కలిపి ఏలూరు తొలిస్థానంలో నిల్చింది. పశ్చిమగోదావరి జిల్లా-2, శ్రీకాకుళం-3, మార్కాపురం-4, అనంతపురం జిల్లా 5వ స్థానంలో నిలిచింది. వైఎస్సార్ కడప జిల్లా 26, ఎన్టీఆర్ జిల్లా 25, తూర్పుగోదావరి-24, నెల్లూరు-23, ప్రకాశం జిల్లా 22వ స్థానంలో నిల్చింది.

### యోగాంధ్ర కార్యక్రమాలతో చైతన్యం: మంత్రి సత్యకుమార్ యాదవ్

యోగాంధ్ర కార్యక్రమాలతో ముఖ్యంగా యువత, మహిళల్లో చైతన్యం కనిపించింది. మహిళా సంఘాలు, స్వయం సహాయక బృందాలు, యువజన సంఘాలు, ఇతర అసోసియేషన్లు యోగాంధ్ర కార్యక్రమాలను తమవిగా భావించి విజయవంతంచేశాయి. యోగా ద్వారా కుటుంబ ఆరోగ్యాన్ని సంరక్షించుకోవచ్చునన్న సందేశం ప్రజల్లోనికి వెళ్లింది. దీనివల్లే లక్ష్యాన్ని మించి రిజిస్ట్రేషన్లు జరిగాయి. యోగాసన కార్యక్రమాలకు ఏపీ చిరునామాగా మారింది.

---

## పాస్‌పోర్ట్ పోలీస్ వెరిఫికేషన్ సేవల్లో వరుసగా రెండో ఏడాది ఏపీకి అవార్డు

**- ఢిల్లీలో ఉత్తమ ప్రతిభా పురస్కారం అందుకున్న ఏపీ పోలీస్**




అమరావతి (చైతన్యరథం): పాస్‌పోర్ట్ పోలీస్ వెరిఫికేషన్ సేవలు అందించడంలో అత్యుత్తమ పనితీరును కనబరిచినందుకు ఆంధ్రప్రదేశ్ పోలీస్‌కు మరోసారి జాతీయ స్థాయిలో గుర్తింపు లభించింది. ఏపీ పాస్‌పోర్ట్ సేవా దివస్-2026 సందర్భంగా, శుక్రవారం న్యూఢిల్లీలోని సుష్మా స్వరాజ్ భవన్‌లో నిర్వహించిన ప్రాంతీయ పాస్‌పోర్ట్ అధికారుల సదస్సులో ఆంధ్రప్రదేశ్ పోలీస్‌కు "బెస్ట్ పెర్ఫార్మెన్స్ అవార్డు" ప్రదానం చేశారు.

ఆంధ్రప్రదేశ్ పోలీస్ తరపున ఇంటెలిజెన్స్ విభాగం ఎస్పీ ఎ. రమాదేవి ఈ ప్రతిష్ఠాత్మక పురస్కారాన్ని భారత విదేశాంగ శాఖ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ చేతుల మీదుగా అందుకున్నారు.

రాష్ట్రవ్యాప్తంగా పాస్‌పోర్ట్ పోలీస్ వెరిఫికేషన్ ప్రక్రియను వేగవంతంగా, పారదర్శకంగా, ప్రజా అనుకూలంగా నిర్వహించడంలో ఆంధ్రప్రదేశ్ పోలీస్ కనబరిచిన విశిష్ట ప్రతిభకు గుర్తింపుగా ఈ అవార్డు లభించింది. పాస్‌పోర్ట్ జారీ ప్రక్రియను మరింత సమర్థవంతంగా తీర్చిదిద్దడంలో రాష్ట్ర పోలీస్ శాఖ అందిస్తున్న సేవలను కేంద్ర ప్రభుత్వం ఈ సందర్భంగా ప్రత్యేకంగా ప్రశంసించింది.

గత ఏడాది కూడా ఇదే పురస్కారాన్ని అందుకున్న ఆంధ్రప్రదేశ్ పోలీస్, వరుసగా రెండో ఏడాది ఈ గౌరవాన్ని దక్కించుకోవడం విశేషం. ఇది రాష్ట్ర పోలీస్ శాఖలోని అధికారులు, సిబ్బంది నిబద్ధత, వృత్తి నైపుణ్యం, సేవా దృక్పథానికి నిదర్శనంగా నిలుస్తోంది.

పాస్‌పోర్ట్ వెరిఫికేషన్ సేవల్లో భాగస్వాములైన ప్రతి అధికారి, సిబ్బంది కృషికి ఈ పురస్కారం గుర్తింపుగా నిలుస్తుందని, భవిష్యత్తులో కూడా ప్రజలకు మరింత వేగవంతమైన, సాంకేతికత ఆధారిత మరియు నాణ్యమైన సేవలను అందించేందుకు ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖ కట్టుబడి ఉందని అధికారులు తెలిపారు.

---

## ప్రజారోగ్యానికి కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత

- స్వచ్ఛ ఆంధ్ర- స్వర్ణాంధ్ర కార్యక్రమంలో ప్రజలందరూ పాల్గొనాలి
- ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ సాకారానికి సహకరించాలి
- మంత్రి కొలుసు పార్థసారథి పిలుపు
- నెక్కలం గొల్లగూడెంలో స్వచ్ఛ ఆంధ్ర- స్వర్ణాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి




ఆగిరిపల్లి/ఏలూరు (చైతన్యరథం): రాష్ట్రంలో సంజీవని కార్యక్రమం ద్వారా ఏటా 60 లక్షల మంది ప్రజలకు 41 రకాల ఆరోగ్య పరీక్షలు నిర్వహించి వారి ఆరోగ్య వివరాలను ఆన్‌లైన్‌లో పొందుపరుస్తామని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. స్వచ్ఛ ఆంధ్ర- స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం ఏలూరు జిల్లా నూజివీడు నియోజకవర్గం ఆగిరిపల్లి మండలం నెక్కలం గొల్లగూడెంలో పారిశుద్ధ్య కార్యక్రమంలో అధికారులతో కలిసి మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పార్థసారథి మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య పరిరక్షణకు, ఆరోగ్య భద్రతకు కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతను ఇస్తోందన్నారు. రాష్ట్రంలో 104 వాహనాల మాదిరిగా 904 వాహనాలతో మారుమూల గ్రామాలలోని ప్రజలవద్దకు వెళ్లి సుమారు. రూ.7 వేల నుండి రూ.10 వేల విలువచేసే వైద్య పరీక్షలు నిర్వహించి, వాటి వివరాలను ఆన్లైన్ లో పొందుపరుస్తారని అందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ప్రజలెవరైనా అనారోగ్యానికి గురైనప్పుడు వారి ఆరోగ్య చరిత్రను తెలుసుకునేందుకు ఇది ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. దీర్ఘకాలిక వ్యాధులకు గురైనవారికి ఈ ఆరోగ్య పరీక్షల వివరాలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ఏటా 60 లక్షల మందికి ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తారని, 10 సంవత్సరాలలో రాష్ట్రంలోని ప్రతీ ఒక్కరికి ఆరోగ్య వివరాలు ఆన్లైన్ లో పొందుపరచి ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌కు రాష్ట్రప్రభుత్వం కృషిచేస్తుందన్నారు.

### స్వచ్ఛాంధ్ర అందరి బాధ్యత

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర- స్వర్ణాంధ్ర కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని, పారిశుద్ధ్యాన్ని ప్రతీ పౌరుడు బాధ్యతగా తీసుకుని, వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతకు పాటుపడాలన్నారు. మన పరిసరాలు పరిశుభ్రంగా ఉండే అందరం ఆరోగ్యంగా ఉంటామన్నారు. గత ప్రభుత్వం ప్రజల ఆరోగ్య పరిరక్షణను గాలికి వదిలేసిందని, పారిశుద్ధ్య కార్యక్రమాలు సక్రమంగా అమలు చేయని కారణంగా చెత్త పేరుకొనిపోయి ప్రజల ఆరోగ్యం క్షీణించి అనారోగ్యానికి గురై ఆర్థికంగా ఇబ్బంది పడ్డారని అన్నారు. ఆరోగ్య పరిరక్షణపట్ల బాధ్యత కలిగిన ముఖ్యమంత్రి చంద్రబాబు ఆ చెత్తనుండి విద్యుత్ ను ఉత్పత్తికి చర్యలు తీసుకున్నారని, అదేవిధంగా తడిచెత్త నుండి సేంద్రియ ఎరువుల తయారీకి చర్యలు తీసుకున్నారన్నారు. ప్లాస్టిక్ రీ సైక్లింగ్ ద్వారా రోడ్ల నిర్మాణానికి వినియోగించే వినూత్న ఆలోచనను ప్రభుత్వం చేస్తున్నదన్నారు. అంతేకాక చెత్త సంపద వాహనాల ద్వారా ప్లాస్టిక్ వ్యర్థాలు అందించిన వారికి వారి ఇంటికి అవసరమయ్యే టూత్ పేస్ట్‌లు, సబ్బులు వంటి నిత్యం వినియోగించే వస్తువులను అందిస్తున్నారన్నారు. ఆగిరిపల్లి మండలాన్ని సంపూర్ణ పారిశుద్ధ్యముగా తీర్చిదిద్ది రాష్ట్రానికే ఆదర్శంగా నిలపాలని మంత్రి పార్థసారథి అధికారులను ఆదేశించారు.

ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నిర్మూలించి భావితరాలకు మంచి పర్యావరణాన్ని అందించాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. పర్యావరణానికి పెనుముప్పుగా పరిణమిస్తున్న ప్లాస్టిక్ వినియోగాన్ని నిర్మూలించడమే మార్గమన్నారు. ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా మానివేసి, గుడ్డ సంచులను వినియోగించాలని మంత్రి పిలుపునిచ్చారు. గ్రామీణాభివృద్ధికి వివిధ శాఖల అధికారులు.నాయకులు సమన్వయంతో పనిచేసి గ్రామ పరిధిలోని రోడ్లు, డ్రైనేజ్, విద్యుత్, త్రాగునీరు వంటి సమస్యలను తెలుసుకుని ఉన్నత అధికారులు, దృష్టికి తీసుకురావాలని మంత్రి చెప్పారు.

నూజివీడు సబ్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న మాట్లాడుతూ స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమం ప్రతీ 3నెల వ శనివారం నిర్వహించి పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ప్రస్తుతం ప్లాస్టిక్ నిర్మూలన నినాదంతో స్వచ్ఛ ఆంధ్ర- స్వర్ణాంధ్ర కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు.

అనంతరం స్వచ్ఛ ఆంధ్ర- స్వర్ణాంధ్ర ప్రతిజ్ఞను ప్రజలతో మంత్రి చేయించారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ కేంద్ర కార్యాలయంలో

# ఘనంగా నారా భువనేశ్వరి జన్మదిన వేడుకలు



అమరావతి (చైతన్యరథం): ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి, హెరిటేజ్ ఫుడ్స్ మేనేజింగ్ డైరెక్టర్ నారా భువనేశ్వరి జన్మదిన వేడుకలు టీడీపీ కేంద్ర కార్యాలయంలో శనివారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సంబరాల్లో బీసీ సంక్షేమ శాఖ మంత్రి సంజీవరెడ్డిగారి సవిత ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె కేక్ కట్ చేసి, నారా భువనేశ్వరికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. భువనేశ్వరి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, సమాజ సేవలో మరిన్ని విజయాలు అందుకోవాలని ఆకాంక్షించారు. ఈ పుట్టినరోజు వేడుకలను పురస్కరించుకుని పార్టీ కార్యాలయంలో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. అందులో భాగంగా కార్యాలయ హౌస్‌కీపింగ్, సెక్యూరిటీ సిబ్బందికి నూతన వస్త్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఆర్యవైశ్య కార్పొరేషన్ ఛైర్మన్ డూండి రాకేష్, ఏపీ కుమ్మరి కార్పొరేషన్ ఛైర్మన్ పేరేపి ఈశ్వర్, ఏపీ గౌడ కార్పొరేషన్ ఛైర్మన్ వీరంకి గురుమూర్తి, ఏపీ వడ్డెర కార్పొరేషన్ ఛైర్మన్ మల్లెల ఈశ్వరరావు, ఏపీ కమ్మ కార్పొరేషన్ ఛైర్మన్ నాదెండ్ల బ్రహ్మం చౌదరి, ఏపీ ఖాదీ, గ్రామీణ పరిశ్రమల బోర్డు ఛైర్మన్ కేకే చౌదరి, ఏపీ నాగవంశం కార్పొరేషన్ ఛైర్మన్ ఎరుబోతు రమణారావు, మాజీ ఎమ్మెల్సీ, టీడీపీ రాష్ట్ర సెక్రటరీ పర్చూరి అశోక్ బాబు, నాలెడ్జ్ సెంటర్ ఛైర్మన్ గురజాల మాల్యాద్రి, టీడీపీ అధికార ప్రతినిధి మద్దిపట్ల సూర్యప్రకాష్, మీడియా కోఆర్డినేటర్ దారపనేని నరేంద్రబాబు, తదితరులు పాల్గొన్నారు.

## మద్యం కుంభకోణంలో..

# ఎవరూ తప్పించుకోలేరు

- **పీఏ వందల కోట్లు దోచుకుంటే, పెద్ద తలకాయలు ఎన్ని వేల కోట్లు దండుకున్నారో?**
- **మద్యం రవాణాలోనూ భారీ కుంభకోణం**
- **ఛార్జీలను రూ.13 నుండి రూ. 36 లకు పెంచి, 'సిగ్మా' డొల్ల కంపెనీ ద్వారా రూ.400 కోట్లు దోపిడీ**
- **రవాణా దోపిడీని ప్రాంతాల వారీగా పంచుకున్న కారుమూరి కుటుంబం, మిథున్ రెడ్డి**
- **ఈడీ అరెస్టుల భయంతోనే 'సాయికృష్ణ' వ్యవహారంతో జగన్ రెడ్డి డైవర్షన్ డ్రామాల రచ్చ**
- **ఊరికొక మోసం, పూటకొక అబద్ధం చెప్పి గతంలో అధికారంలోకి జగన్ రెడ్డి**
- **టీడీపీ అధికార ప్రతినిధి మద్దిపట్ల సూర్యప్రకాష్**

అమరావతి (చైతన్యరథం): వైసీపీ హయాంలో రాష్ట్రంలో జరిగిన భారీ కుంభకోణంలో కిందిస్థాయి నేతలు, అధికారులు, పీఏ స్థాయి వ్యక్తులే వందల కోట్ల రూపాయలు దోచుకుంటే ఇక పెద్ద తలకాయలు ఎన్ని వేల కోట్ల రూపాయలు దోచుకున్నారోనని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి మద్దిపట్ల సూర్యప్రకాష్ సందేహం వ్యక్తం చేశారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో శనివారం నిర్వహించిన మీడియా సమావేశంలో మద్దిపట్ల మాట్లాడుతూ 2014 నుంచి 2019 వరకు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు జగన్మోహన్ రెడ్డి చెప్పిన మాటలకు, అధికారంలోకి వచ్చాక చేసిన పనులకు అస్సలు పొంతనే లేదని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.పాదయాత్ర పొడవునా ఊరికొక మోసం, పూటకొక అబద్ధం చెప్పి అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డికి... వైసీపీ నాయకులు ఇచ్చే బిల్డప్‌లు చూస్తుంటే నవ్వొస్తోందని ఎద్దేవా చేశారు. 2024 ఎన్నికలు జరిగే నాటికి రాష్ట్రంలో మద్యం అనేది లేకుండా చేసిన తర్వాతనే, సంపూర్ణ మద్యపాన నిషేధం అమలు చేశాకే మీ దగ్గరకు వచ్చి ప్రతి అక్కకూ, చెల్లెమ్మకూ ముఖం చూపిస్తూ ఓట్లు అడుగుతానని జగన్మోహన్ రెడ్డి స్వయంగా మహిళలకు ఇచ్చిన హామీ ఏమయిందని ప్రశ్నించారు. రాజశేఖర్ రెడ్డి బిడ్డ ఒక్క ఛాన్స్ అంటూ ప్రాధేయపడితే నమ్మిన రాష్ట్ర ప్రజలు 151సీట్లు కట్టబెడితే... అధికారంలోకి రాగానే జగన్ రెడ్డి ఆ నమ్మకాన్ని నట్టేట ముంచారని సూర్యప్రకాష్ మండిపడ్డారు. నమ్మి ఓట్లేసిన ప్రజల ప్రాణాలను నాసిరకం, కల్తీ మద్యంతో బలితీసుకున్నారని ఆరోపించారు. 2019 నుంచి 2024 దాకా ఈ నాసిరకం మద్యంపై తెలుగుదేశం పార్టీ నిరంతరం పోరాటం చేస్తూనే ఉందని, ప్రజలు కూడా ఈ మద్యం దారుణాలను



చూసి అసహ్యించుకున్నారన్నారు. ప్రపంచంలో ఎక్కడా లేని విచిత్రమైన, ప్రాణాంతకమైన బ్రాండ్లను ఆంధ్రప్రదేశ్‌లో సొంతంగా తయారు చేసి అమ్మారని విమర్శించారు. మా పరిపాలన చాలా పారదర్శకంగా సాగింది, ఎలాంటి కుంభకోణం జరగలేదని బుకాయిస్తున్న వైసీపీ నాయకులకు సిగ్గుండాలని సూర్యప్రకాష్ దుయ్యబట్టారు. దేశమంతా దొరికే మద్యం ఐదేళ్లపాటు ఆంధ్రాలో ఎందుకు దొరకలేదు? ఆంధ్రాలో మీరు అమ్మిన జె-బ్రాండ్ మద్యం మిగతా దేశంలో ఎక్కడా ఎందుకు దొరకలేదు? దీనికి సమాధానం చెప్పే దమ్ము ఉందా అని సవాల్ విసిరారు.

### ఎవరూ తప్పించుకోలేరు..

వైసీపీ ఐదేళ్ల పాలనలో సాగించిన నాసిరకం మద్యం దోపిడీ, అవినీతి సామ్రాజ్యం పునాదులు ఇప్పుడు ఈడీ (ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్) దర్యాప్తుతో కదులుతున్నాయి. ప్రజల ప్రాణాలను బలితీసుకుని, క్వాలిటీ మద్యం పక్కనబెట్టి కమీషన్ల కోసం నాసి రకం మద్యం అమ్మిన ప్రతి బాటిల్ వెనుక ఉన్న రహస్యం, దాని అంతిమ లబ్ధిదారుడు ఎవరో ఇప్పుడు స్పష్టంగా తేలిపోయిందని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, గత ఐదేళ్ల మద్యం అక్రమాలపై నిగ్గు తేల్చేందుకు 2025 ఫిబ్రవరిలో 'సిట్' ఏర్పాటు చేసిందని "సిట్ విచారణ ప్రారంభించగానే వైసీపీ నాయకులు మైకుల ముందుకు వచ్చి కుక్కల్లా అరిచారు. ఇదంతా తెలుగుదేశం పార్టీ కక్షసాధింపు చర్య అని, రాష్ట్ర ప్రభుత్వం చేతిలో సిట్ ఉంది కాబట్టే తమను ఇబ్బంది పెడుతున్నారని ఊరు వాడా కోడై కూశారు. స్కామే జరగలేదని బుకాయించారని ధ్వజమెత్తారు. కానీ, సిట్ విచారణలో ప్రతి బాటిల్ వెనుక ఉన్న రహస్యాలు, దారులన్నీ తాడేపల్లి ప్యాలెస్ వైపు చూపిస్తున్నాయని... నాసిరకం మద్యం అమ్మి ఏకంగా రూ. 3,500 కోట్లకు పైగా స్కామ్ చేశారని సిట్ ఆధారాలతో సహా తేల్చిందని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పరిధిలోని సిట్‌ను కక్షసాధింపు అన్న వైసీపీ నాయకులు.. ఇప్పుడు కేంద్ర దర్యాప్తు సంస్థ 'ఈడీ' రంగంలోకి దిగి అరెస్టులు చేస్తుంటే ఏం సమాధానం చెబుతారని సూర్యప్రకాష్ నిలదీశారు. సిట్ చేసిన విచారణ వంద శాతం కరెక్ట్ అని ఈడీ దర్యాప్తులో కూడా తేలింది. స్కామ్ జరిగింది వాస్తవమేనని ఈడీ నిర్ధారించి, అరెస్టులు కూడా ప్రారంభించింది. మరి దీనికి జగన్ రెడ్డి ఏం సమాధానం చెప్తారు? నాసిరకం మద్యం తయారు చేయడం, కొన్ని కంపెనీలకే అనుమతులు ఇవ్వడం, వాటి నుంచి కేసుకు ఇంత అని కమీషన్లు దండుకోవడం ఈడీ దర్యాప్తులో బట్టబయలైందని పేర్కొన్నారు. 2019 వరకు మద్యం రవాణా ఖర్చు ఒక్కో కేసుకు కేవలం రూ. 13లు మాత్రమే ఉండేది. కానీ జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక రవాణా ఖర్చును ఏకంగా రూ. 36లకు పెంచేశారు. ఇందుకోసం 'సిగ్మా' అనే ఒక డొల్ల కంపెనీని ఏర్పాటు చేసి, కేవలం మద్యం రవాణాలోనే రూ.400 కోట్ల కుంభకోణానికి తెరలేపారు. ఈ రవాణా ఛార్జీల దోపిడీని వైసీపీలో ఎంపీగా పోటీ చేసిన కారుమూరి సునీల్, మంత్రిగా పనిచేసిన కారుమూరి నాగేశ్వరరావు లాంటి నేతలు ఒక్కొక్క ప్రాంతాన్ని పంచుకుని అక్రమ కంపెనీల ద్వారా దోచేశారు. రాజ్ కశిరెడ్డి, వాసుదేవరెడ్డి, కారుమూరి సునీల్, కారుమూరి నాగేశ్వరరావు, మిథున్ రెడ్డి... ఇలా పాత్రధారుల నుంచి సూత్రధారి జగన్మోహన్ రెడ్డి దాకా ఈ విచారణ పోతుంది. ఎవ్వరూ తప్పించుకోలేరని సూర్యప్రకాష్ హెచ్చరించారు. దోచుకోవడం.. దాచుకోవడం.. ఆ దాచుకున్న సొమ్ముతో రాజకీయాలు చేస్తూ ఎన్నికల్లో మళ్లీ గెలవాలని చూడటం.. ఇదీ వీళ్ల నీచ ప్రయత్నం. అందుకే మొన్నటి ఎన్నికల్లో ప్రజలు వీరికి తగిన బుద్ధి చెప్పారు. ఈడీ దర్యాప్తు ఇంకా ముందుకు వెళ్తే మరిన్ని నిజాలు వస్తాయి. గతంలో సిట్ దర్యాప్తులోనే ఈ మద్యం స్కామ్ సొమ్ముతో 'వందల కిలోల బంగారం కొన్నారు' అనే విస్తుగొలిపే వాస్తవాలు బయటపడ్డాయి. ప్రజల సొమ్మును, ఆరోగ్యాన్ని దోచేసిన ఈ తాడేపల్లి ముఠా పాపాలు ఒక్కొక్కటిగా పండే రోజు దగ్గరపడిందని స్పష్టం చేశారు. ఈ కొన్న వందల కిలోల బంగారం ఎక్కడికి వెళ్ళింది? తాడేపల్లి ప్యాలెస్‌కు చేరిందా లేదా? అన్న నిజాలు అతి త్వరలోనే ఈడీ విచారణలో బయటకు వస్తాయని ఆయన స్పష్టం చేశారు.

### నిత్యం విషం చిమ్మడమే పని

2019 ఎన్నికలకు ముందు జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన "నేను ఉన్నాను.. నేను విన్నాను" అనే స్లోగన్ ఇచ్చినప్పుడు తమకు కష్టం వస్తే ఉంటాడేమో, సమస్యలొస్తే వింటాడేమోనని ప్రజలు పొరపాటు పడ్డారు. కానీ జగన్ రెడ్డి అసలు ఉద్దేశం అది కాదు. 'లిక్కర్ మాఫియా వెనకాల నేను ఉన్నాను, అవినీతి సొమ్ము తినడానికి నేను ఉన్నాను' అని ఆయన ఎన్నికలకు ముందే చూచాయిగా చెప్పారు. దాన్ని అర్థం చేసుకోవడంలోనే ప్రజలు మోసపోయారు. కూటమి ప్రభుత్వం పాలనలో పారదర్శకత కోసం 'సింగిల్ విండో' విధానం తెస్తే... జగన్ రెడ్డి తన గొడ్డలి పార్టీ పాలనలో 'అవినీతిలో సింగిల్ విండో' విధానం తెచ్చారు. మద్యం తయారు చేసేది వాళ్లే, ప్రభుత్వ దుకాణాల పేరుతో అమ్మేది వాళ్లే, చివరికి ఆ కలెక్షన్ మొత్తం తాడేపల్లి ప్యాలెస్‌కు చేరేలా పక్కా స్కెచ్ వేశారని ధ్వజమెత్తారు. ఈడీ విచారణలో అవినీతి వేళ్లన్నీ తాడేపల్లి వైపే చూపిస్తుండటంతో, జగన్ రెడ్డి రోజుకో డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని ఆరోపించారు. ఈడీ అధికారులు వాసుదేవరెడ్డి, రాజ్ కశిరెడ్డి, కారుమూరి సునీల్‌లను అరెస్ట్ చేయగానే...ఆ దర్యాప్తును పక్కదారి పట్టించడానికి సాయికృష్ణ వ్యవహారాన్ని తెచ్చి 'కస్టోడియల్ టార్చర్' అంటూ జగన్ రెడ్డి మొసలి కన్నీరు కారుస్తున్నారని మండిపడ్డారు. సాయికృష్ణ మిస్సింగ్ వ్యవహారంపై ఉన్నత స్థాయి అధికారులు విచారణ చేస్తున్నారని, ఎక్కడ తప్పు జరిగినా కూటమి ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని, జగన్ రెడ్డి నకిలీ సానుభూతి ఇక్కడ అవసరం లేదని తేల్చి చెప్పారు. నీ పార్టీ ఎమ్మెల్సీ దళితుడైన సుబ్రహ్మణ్యాన్ని కొట్టి చంపి, శవాన్ని తెచ్చి డోర్ డెలివరీ చేస్తే... ముఖ్యమంత్రిగా ఉన్న నువ్వు ఆ ఐదేళ్లలో ఒక్క రోజైనా ఆ కుటుంబ సభ్యులను పిలిపించి మాట్లాడావా జగన్ రెడ్డీ? కరోనా సమయంలో మాస్క్ లేదని అడిగినందుకు దళిత డాక్టర్ సుధాకర్‌ని పోలీసులు రోడ్డుపై ఈడ్చుకెళ్లి, చిత్రహింసలు పెట్టారు. మానసిక క్షోభతో ఆయన చనిపోతే... వృద్ధాప్యంలో ఉన్న ఆయన తల్లి దగ్గరకు వెళ్లి పొరపాటు జరిగిందని ఒక్క రోజైనా పరామర్శించావా? మాస్క్ పెట్టుకోలేదన్న కోపంతో చీరాలలో కిరణ్ అనే యాదవ సామాజికవర్గ యువకుడిని లాకప్‌లో కొట్టి చంపితే... ఆ కుటుంబానికి ఏరోజైనా న్యాయం చేశావా? ఎలాంటి గ్యాప్ దొరికినా సమాజంలో కులం, మతం, ప్రాంతం పేరుతో విషం చిమ్మడానికి వైసీపీ సిద్ధంగా ఉంటుందని మదిద్దపట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు.

### మరో అవకాశం ప్రసక్తే లేదు

ప్రజాస్వామ్యంలో ప్రజలకు సేవ చేసి, ప్రభుత్వం తప్పులు చేస్తే హుందాగా ఎత్తిచూపి జనం మన్ననలు పొందాలి తప్ప... ప్రతిరోజూ సమాజంపై విషం చిమ్మి, ఆ విష రాజకీయాలతో మళ్లీ అధికారంలోకి రావాలనుకోవడం జగన్మోహన్ రెడ్డి మూర్ఖత్వమని ధ్వజమెత్తారు. 2019కి ముందు సాగిన ఆ పాత చింతకాయ పచ్చడి వ్యూహాలను, డైవర్షన్ పాలిటిక్స్‌ను ప్రజలు ఎప్పుడో గమనించారని... "నువ్వు ఒక్క అవకాశం అడిగావు, జనం ఇచ్చారు. నీ జీవితంలో ఆ ఒక్కటే ఆఖరి అవకాశం, మరొక్కసారి నీకు అవకాశం వచ్చే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ఈడీ అరెస్టులు చేసిన ప్రతిసారీ ప్రజల దృష్టిని మళ్లించడానికి వైసీపీ కొత్త డ్రామాలను తెరపైకి తెస్తోందని మండిపడ్డారు. సిట్ తేల్చిన ప్రకారం రూ. 3,500 కోట్ల పైచిలుకు మద్యం స్కామ్ జరిగింది పచ్చి నిజం. ఈ మొత్తం వ్యవహారంలో అంతిమ లబ్ధిదారుడు ఎవరో ఈడీ, సిట్ దర్యాప్తుల్లో తేలడం ఖాయమని, తప్పు చేసిన వారు కచ్చితంగా జైలు శిక్ష అనుభవించాల్సిందేనని స్పష్టం చేశారు. ప్రజాస్వామ్య విలువలు, పేద ప్రజల గురించి మాట్లాడే నైతిక హక్కు జగన్మోహన్ రెడ్డికి గానీ, వైసీపీకి గానీ లేదని దుయ్యబట్టారు. వైసీపీలో సమాజం పట్ల కనీస అవగాహన ఉన్న ఒకరో ఇద్దరో నాయకులున్నారు... మీరైనా సిగ్గుతో తలదించుకోండి. మనం మాట్లాడే దాంట్లో నిజముందా, లేదా నిస్సిగ్గుగా అబద్ధాలు చెప్తున్నామా అని కనీసం ఆత్మవిమర్శ చేసుకోండి. సమాజానికి ఉపయోగపడే హుందా రాజకీయాలు చేయాలి తప్ప... కులాలు, మతాల పేరుతో సమాజాన్ని విచ్ఛిన్నం చేసే రాక్షస రాజకీయాలు చేయొద్దని మద్దిపట్ల హెచ్చరించారు.

# నవరత్నాల విధ్వంసం నుంచి ప్రగతి పథంలోకి నవ్యాంధ్ర

- చంద్రబాబు విజన్‌తో ఏపీలో పెట్టుబడుల జాతర
- అత్యాధునిక టెక్నాలజీతో రాజధాని అమరావతి పనులు
- కూటమి విజయోత్సవ సభలో మంత్రి నారాయణ
- నెల్లూరు సిటీలో జన జాతరలా రెండేళ్ల విజయోత్సవం



నెల్లూరు (చైతన్యరథం): సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వ హయాంలో రాష్ట్రం అభివృద్ధిలో దూసుకెళుతోందని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖల మంత్రి పొంగూరు నారాయణ అన్నారు. నెల్లూరులోని మైపాడు గేట్ సెంటర్‌లోని కేపీఆర్ మండపం వేదికగా శనివారం కూటమి రెండేళ్ళ నమ్మకం-అభివృద్ధి సంక్షేమ విజయోత్సవ సభ భారీ జనసందోహంతో ప్రజా జాతరను తలపించేలా జరిగింది. వైఎస్ఆర్సీపీ ఐదేళ్ల రాక్షస పాలనలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ ఛిన్నాభిన్నమై, పారిశ్రామికవేత్తలు భయపడి పారిపోతే.. నేడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అపార అనుభవం, ఐటీ మంత్రి లోకేష్ అద్భుత విజన్‌తో దేశంలోకి వచ్చిన మొత్తం పెట్టుబడుల్లో ఏకంగా 25 శాతాన్ని ఏపీకి రాబట్టి సుపరిపాలన అందిస్తున్నారని ఈ సందర్భంగా కూటమి నేతలు చాటిచెప్పారు. గత ప్రభుత్వం వదిలి వెళ్లిన లక్షల కోట్ల అప్పులను చెల్లిస్తూ, నాడు వైసీపీ నేతలు కక్షగట్టి ఆపేసిన అభివృద్ధి పనులన్నింటినీ కూటమి ప్రభుత్వం పునఃప్రారంభించిందని, రాష్ట్రంలో 65 లక్షల మందికి 34 వేల కోట్లతో పింఛన్లు, 67 లక్షల మందికి తల్లికి వందనం (ఒకే ఇంట్లో ఐదుగురు పిల్లలకు ఈ పథకం అందడం విశేషం), ఉచిత బస్సు, ఏడాదికి 3 ఉచిత సిలిండర్లు, రైతులకు ఏడాదికి 20 వేల పెట్టుబడి సాయం లాంటి సూపర్ సిక్స్ హామీలను నెరవేరుస్తూ అభివృద్ధి-సంక్షేమమే రెండు కళ్ళుగా కూటమి దూసుకుపోతోందని ప్రకటించారు.

**శరవేగంగా అమరావతి పనులు**

మంత్రి నారాయణ మాట్లాడుతూ రాష్ట్ర రాజధాని అమరావతి నిర్మాణంపై నాడు జగన్ ప్రభుత్వం విషం చిమ్మిందని విమర్శించారు. దేశంలో ఎక్కడా వాడని అత్యాధునిక టెక్నాలజీతో రూ.60,000 కోట్లతో రాజధాని పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. 2028 ఆగస్టు నాటికి అమరావతిని పూర్తి చేసి తీరుతామని, అలాగే రాబోయే పుష్కరాల లోపు పోలవరాన్ని ప్రారంభిస్తామని తెలిపారు. పార్లమెంట్‌లో అన్ని పార్టీలు అమరావతి బిల్లుకు మద్దతిస్తే సైకో నాయకత్వంలోని గొడ్డలి పార్టీ మాత్రమే వ్యతిరేకించిందని దుయ్యబట్టారు. నెల్లూరు సిటీ పరిధిలో భగత్ సింగ్ కాలనీలోని 20 ఏళ్ల నాటి దీర్ఘకాలిక సమస్యను పరిష్కరించి 1400 కుటుంబాలకు శాశ్వత ఇంటిపట్టాలు ఇప్పించామని, సింహపురిని రాష్ట్రంలోనే నంబర్ వన్ మోడల్ సిటీగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమన్నారు. కార్పొరేషన్ పరిధిలోని పేద విద్యార్థుల కోసం సొంతంగా 8,000 సైకిళ్లను సిద్ధం చేసి యువనేత, మంత్రి లోకేష్ చేతులమీదుగా పంపిణీ చేయనున్నట్లు మంత్రి తెలిపారు. అలాగే, 800 కోట్లతో అమృత్ 2.0 పనులు, 550 కోట్లతో ఇంటింటికీ కుళాయిలు, స్మార్ట్ స్ట్రీట్ వ్యాపారులకు ఒక్కొక్కరికి 1 లక్ష చొప్పున చేసిన ఆర్థిక సాయాన్ని గుర్తుచేస్తూ.. వైసీపీ ఎన్ని కుట్రలు చేసినా వెనకడుగు వేసే ప్రసక్తే లేదన్నారు. తనకు 72,400 ఓట్ల భారీ మెజారిటీ ఇచ్చిన సిటీ ప్రజల రుణం తీర్చుకుంటానన్నారు.

అభివృద్ధి అంటే నారాయణ-నారాయణ అంటే అభివృద్ధి అంటూ కూటమి నేతలు, నగర మేయర్ సుజాతా అశోక్, నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ మంత్రి నారాయణపై ప్రశంసల వర్షం కురిపించారు. అధికార పదవులతో సంబంధం లేకుండా మంత్రి నారాయణ కోట్లాది రూపాయల సొంత నిధులను నగరంలోని పేదలు, కార్యకర్తల కోసం ఖర్చు చేస్తున్నారని కొనియాడారు. రూ.200 కోట్లతో దాతల సహకారంతో 15 ప్రభుత్వ హైస్కూళ్ల ఆధునికీకరణతో పాటు, వీఆర్సీ బస్సుల మెయింటెనెన్స్ కోసం నారాయణ గ్రూప్ నుంచి నెలకు రూ.6.80 లక్షలు కేటాయిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ కమిషనర్ నందన్, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, జనసేన నేత చిట్టమూరు ప్రవీణ్ కుమార్ రెడ్డి, సుజయ్ బాబు, నూనె మల్లికార్జున యాదవ్, గుణుకుల కిషోర్, బీజేపీ నేతలు వంశీ, రాజేశ్వరి, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తాళ్ళపాక అనూరాధ, మాజీ జెడ్పీటీసీ విజేతా రెడ్డి, టీడీపీ మహిళా నేత కపిర రేవతి, కూటమి ముఖ్యనేతలు, అధికారులు, కార్పొరేటర్లు, అభిమానులు పాల్గొన్నారు.

# సర్కారు బడులకు స్వర్ణయుగం!

ఆంధ్రప్రదేశ్‌లో విద్యా రంగాన్ని ఆధునికీకరించడం, ప్రభుత్వ పాఠశాలలపై తల్లిదండ్రుల్లో నమ్మకాన్ని పెంచడం, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యంగా విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తెచ్చారు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్. విద్యలో నాణ్యతా ప్రమాణాలు పెంచి విద్య మళ్లీ వెలుగులీనే విధంగా చర్యలు చేపట్టి విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేశారు. విద్య రాష్ట్ర భవిష్యత్తును నిర్దేశించే అత్యంత శక్తివంతమైన సాధనం. సమాజాభివృద్ధికి, ఆర్థిక ప్రగతికి, యువత సాధికారతకు విద్యే మూలాధారం. అలాంటి విద్యారంగంలో కాలానుగుణ మార్పులు తీసుకురావడం, ప్రభుత్వ పాఠశాలలను ఆధునిక అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దడం, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడం ఒక సవాలు వంటిది. ఈ సవాలును విద్యాశాఖ మంత్రిగా నారా లోకేష్ అవకాశంగా మలిచారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన నుంచి విద్యార్థుల నైపుణ్యాల పెంపు వరకు, సాంకేతికత వినియోగం నుంచి అంతర్జాతీయ ప్రమాణాల విద్య అందించే దిశగా చేపట్టిన చర్యలు విద్యా రంగంలో ఒక కొత్త అధ్యాయానికి నాంది పలికాయి.

తల్లిదండ్రుల ఆశలు, ఉపాధ్యాయుల బాధ్యత, ప్రభుత్వ సంకల్పంతో విద్యా వ్యవస్థలో సమూల మార్పులకు శ్రీకారం చుట్టి పలు కీలక సంస్కరణలు తీసుకొచ్చారు. విద్యను అందరికీ చేరువ చేసి ప్రభుత్వ పాఠశాలల ప్రతిష్టను పెంచేందుకు ఆయన కృషి చేశారు. ఆయన చేపట్టిన సంస్కరణలు విద్యారంగంలో వెలుగులు నింపుతున్నాయి. ఒక రాష్ట్ర భవిష్యత్తు తరగతి గదుల్లో నిర్మితమవుతుందనే భావనతో విద్యా రంగంలో మార్పులు తీసుకురావడానికి విద్యా మంత్రి చేస్తున్న కృషి ఫలితాలను ఇస్తున్నది. నాణ్యమైన విద్య, నైపుణ్యాలు, సాంకేతిక పరిజ్ఞానం కలిగిన యువతను తయారు చేయడం ద్వారా ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి బలమైన పునాది వేయాలని విద్యా వ్యవస్థను భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దే ప్రయత్నం చేస్తున్నారు లోకేష్. విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో ప్రత్యక్షంగా మమేకమవుతూ సమస్యలను తెలుసుకుంటున్నారు. పాఠశాలల పనితీరును పర్యవేక్షించేందుకు సమీక్షలు చేస్తూ విద్యా వ్యవస్థలో జవాబుదారీతనాన్ని పెంచే చర్యలు తీసుకున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల మెరుగుదలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చారు. తరగతి గదులు, మరుగుదొడ్లు, తాగునీటి సదుపాయాలు, ఫర్నిచర్, డిజిటల్ బోధన వనరుల అభివృద్ధికి చర్యలు తీసుకున్నారు. ప్రభుత్వ బడులను ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా తీర్చిదిద్దారు. తరగతి గదుల ఆధునికీకరణ నుంచి విద్యా ప్రమాణాల పెంపు వరకు ప్రభుత్వం చేపట్టిన చర్యలు ప్రభుత్వ బడులపై తల్లిదండ్రులకు భరోసా నింపుతున్నాయి. మెరుగైన మౌలిక వసతులు, నాణ్యమైన బోధన, సాంకేతిక ఆధారిత విద్యతో ఉత్తమ ఫలితాలు సాధిస్తూ ఇకపై ప్రైవేట్ పాఠశాలలకు తాము ఏమాత్రం తక్కువ కాదని ప్రభుత్వ పాఠశాలలు నిరూపిస్తున్నాయి. ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేటు విద్యాసంస్థలకు దీటుగా నిలవడం ఆంధ్రప్రదేశ్ విద్యా రంగానికి శుభపరిణామం. మౌలిక సదుపాయాల మెరుగుదల, నాణ్యమైన బోధన, పెరుగుతున్న ప్రవేశాలు, మెరుగైన ఫలితాలు ప్రభుత్వ విద్యపై తల్లితండ్రుల విశ్వాసాన్ని పెంచాయి.

**నో అడ్మిషన్స్ బోర్డులు పెట్టడం ప్రభుత్వం సాధించిన విజయం**

రెండేళ్లుగా ప్రభుత్వ పాఠశాలలు ఆత్మవిశ్వాసంతో ప్రైవేట్ విద్యాసంస్థలకు దీటుగా నిలుస్తున్నాయి. గతంలో ప్రైవేట్ బడుల వెంట పరుగులు తీసిన తల్లిదండ్రులు, ఇప్పుడు తిరిగి ప్రభుత్వ పాఠశాలల వైపు అడుగులు వేస్తున్నారు. ఈ మార్పు మన విద్యా వ్యవస్థలో వచ్చిన ఒక గొప్ప పరిణామం. గతంలో ప్రభుత్వ పాఠశాల అంటే నిర్లక్ష్యం, నాణ్యత లేని బోధన అని, ప్రైవేట్ పాఠశాల అంటే నాణ్యమైన విద్యకు ప్రతీకగా భావించే పరిస్థితి ఉండేది. అందుకోసం పిల్లల భవిష్యత్తు కోసం ఎంతటి ఆర్థిక భారం అయినా భరించి ప్రైవేట్ పాఠశాలల్లో చేర్పించాలనే ఆలోచన తల్లిదండ్రుల్లో బలంగా ఉండేది. నేడు ఆ పరిస్థితి మారింది. ప్రభుత్వ పాఠశాలలు ఆధునిక సౌకర్యాలతో, మెరుగైన బోధనా విధానాలతో, ఉత్తమ ఫలితాలతో ప్రజల నమ్మకాన్ని తిరిగి నిలబెట్టుకొంటున్నాయి. అంతేకాదు మౌలిక వసతుల కల్పనతో పాటు విద్యా ప్రమాణాల పెంపుపై కూడా ప్రత్యేక శ్రద్ధ చూపడం ఫలితాల రూపంలో కనిపిస్తోంది. పదవ తరగతి, ఇంటర్ ఫలితాల్లో ప్రభుత్వ విద్యార్థులు ప్రతిభ కనబరుస్తుండటం, జాతీయస్థాయి పోటీల్లో సత్తా చాటడం ప్రభుత్వ విద్యపై విశ్వాసాన్ని మరింత బలోపేతం చేశాయి. ఈ మార్పుల ప్రభావం ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశాలపై స్పష్టంగా కనిపిస్తోంది. ఒకప్పుడు విద్యార్థుల ప్రవేశాల కోసం ఎదురు చూసిన ప్రభుత్వ పాఠశాలలు నేడు ప్రవేశాల కోసం వచ్చే వారి సంఖ్యను నియంత్రించాల్సిన పరిస్థితిలో ఉన్నాయి. కొన్ని ప్రాంతాల్లో సీట్లు పూర్తిగా నిండిపోవడంతో 'నో అడ్మిషన్స్' బోర్డులు పెట్టాల్సి రావడం ప్రభుత్వ విద్య సాధించిన విజయానికి నిదర్శనం. ఈ విజయాన్ని తాత్కాలికంగా కాకుండా శాశ్వతంగా నిలబెట్టడం అవసరం. మౌలిక వసతుల నిర్వహణ, ఉపాధ్యాయుల ఖాళీల భర్తీ, విద్యా ప్రమాణాల నిరంతర మెరుగుదల, సాంకేతిక పరిజ్ఞాన వినియోగం వంటి అంశాల్లో ప్రభుత్వం ఇదే పట్టుదలను కొనసాగించాలి.

**ఆంధ్రప్రదేశ్ విద్యారంగంలో దేశానికే ఆదర్శంగా..**

ప్రభుత్వ బడులు కళకళలాడటం అంటే కేవలం పాఠశాలల అభివృద్ధి కాదు, అది రాష్ట్ర భవిష్యత్తు వెలుగొందుతున్న సంకేతం. ఒకప్పుడు ప్రభుత్వ పాఠశాల అంటే పేద పిల్లలకు మాత్రమే పరిమితమైన విద్యా కేంద్రం అనే భావన ఉండేది. విద్య అనేది కేవలం విద్యార్థుల భవిష్యత్తుకు పునాది మాత్రమే కాదు, సమాజ పురోగతికి మూలాధారం. మౌలిక వసతుల కల్పనతో ప్రభుత్వ పాఠశాలలు కొత్త రూపాన్ని సంతరించుకొని తల్లిదండ్రులలో నమ్మకాన్ని పెంచాయి. లక్షల రూపాయల ఫీజులు చెల్లించి ప్రైవేటు పాఠశాలల్లో చేర్పించాల్సిన అవసరం లేదనే భావన పెరుగుతోంది. ఫలితంగా అనేక ప్రాంతాల్లో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ప్రవేశాలు గణనీయంగా పెరుగుతున్నాయి. కొన్ని ప్రభుత్వ పాఠశాలల్లో సీట్లకు మించి దరఖాస్తులు రావడం విశేషం. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశాలను పరిమితం చేయాల్సిన పరిస్థితి రావడం సాధారణ విషయం కాదు. అందమైన భవనాల నిర్మాణంతో పాటు నాణ్యమైన బోధన కూడా అవసరం. ఉపాధ్యాయుల శిక్షణ, డిజిటల్ టెక్నాలజీ వినియోగం, విద్యార్థుల అభ్యాస సామర్థ్యాల పెంపు, పోటీ పరీక్షలకు సన్నద్ధత వంటి అంశాల్లో కూడా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవడం అభినందనీయం. ఈ మార్పు తాత్కాలిక విజయంగా కాకుండా శాశ్వత విద్యా విప్లవంగా మారాలంటే ఇదే పట్టుదలతో సంస్కరణలు కొనసాగాలి. ఏది ఏమైనా ప్రభుత్వ పాఠశాలల పట్ల ఆదరణ పెరగడం ప్రభుత్వ బడుల విజయానికి నిదర్శనం.

ప్రభుత్వ విద్య పటిష్టమైతే సామాజిక సమానత్వం సాధ్యమవుతుంది. ఇప్పుడు మొదలైన ఈ సాకారాత్మకమైన మార్పును మరింత ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రభుత్వం, ఉపాధ్యాయులు మరియు ప్రజలపై ఉంది. పాఠశాలల నిర్వహణలో స్థానిక కమిటీలను భాగస్వాములను చేయడం, ఉపాధ్యాయులకు నిరంతర శిక్షణ ఇవ్వడం ద్వారా ఈ విద్యా విప్లవాన్ని నిలకడగా కొనసాగించవచ్చు. ప్రభుత్వ పాఠశాలల వైపు మొగ్గు చూపుతున్న తల్లిదండ్రుల నమ్మకాన్ని నిలబెడితే రాబోయే తరాలకు మెరుగైన భవిష్యత్తును అందించిన వారమవుతాం. ప్రభుత్వ పాఠశాలలపై ప్రజల్లో విశ్వాసం పెంచుతూ, విద్యార్థులకు మెరుగైన అవకాశాలు కల్పించే దిశగా చేపట్టిన సంస్కరణలు విద్యా రంగంలో సానుకూల మార్పులకు దారితీశాయి. ఈ సంస్కరణలు నిరంతరంగా కొనసాగి ఆశించిన ఫలితాలు సాధిస్తే, ఆంధ్రప్రదేశ్ విద్యా రంగంలో దేశానికే ఆదర్శంగా నిలిచే అవకాశం ఉంది. ఆ దిశగా ముందుకు సాగుతున్న ప్రయాణంలో లోకేష్ పాత్ర ఒక కీలకంగా నిలుస్తుంది.

- నీరుకొండ ప్రసాద్

## భారత ఆరోగ్య రంగానికి ప్రోటిజెనిక్స్ సేవలు ఆదర్శం

●రాష్ట్రంలోనే తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలన్న సంస్థ సంకల్పం సంతోషకరం

●ప్రోటీజెనిక్స్ సంస్థను ఆదర్శంగా తీసుకొని స్వదేశంలో పెట్టుబడులు పెట్టండి

●విదేశాల్లో ఉన్న తెలుగువారికి పల్లా శ్రీనివాస్ పిలుపు



విశాఖపట్నం (చైతన్యరథం): దేశంలో అత్యవసరమైన ప్లాస్మా ఆధారిత ఔషధాల తయారీలో స్వదేశీ సామర్థ్యాన్ని పెంపొందించేందుకు విశాఖ వేదికగా ప్రోటిజెనిక్స్ సంస్థ చేస్తున్న కృషిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, గాజువాక శాసనసభ్యులు పల్లా శ్రీనివాస్ కొనియాడారు. సంస్థ ప్రతినిధుల ఆహ్వానం మేరకు ఆయన సంస్థ కార్యకలాపాలను పరిశీలించి, సంస్థ యాజమాన్యంతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పల్లా శ్రీనివాస్ మాట్లాడుతూ... "ఆంధ్రప్రదేశ్‌లో ప్లాస్మా ప్రోటీన్ థెరప్యూటిక్స్‌పై దృష్టి సారించిన మొట్టమొదటి సంస్థగా ప్రోటిజెనిక్స్ లైఫ్ సైన్సెస్ సంస్థ గుర్తింపు పొందింది. దేశంలో అత్యవసరమైన ప్లాస్మా ఆధారిత ఔషధాల తయారీలో స్వదేశీ సామర్థ్యాన్ని పెంపొందించేందుకు విశాఖలోని జీనోమ్ వ్యాలీ వేదికగా ప్రోటిజెనిక్స్ చేస్తున్న ప్రయత్నాలు అభినందనీయం. ఆరోగ్య రంగంలో ఆత్మనిర్భర భారత్ లక్ష్య సాధనకు ఇటువంటి బయోటెక్నాలజీ సంస్థలు కీలక పాత్ర పోషిస్తాయి. 2021లో ఎన్నారై వైద్యుల బృందం స్థాపించిన ఈ సంస్థ ప్రస్తుతం ఇన్‌ట్రావీనస్ ఇమ్యూనోగ్లోబులిన్ (IVIG), హ్యూమన్ ఆల్బుమిన్, ఫ్యాక్టర్ VIII, ఫ్యాక్టర్ IX, ఫైబ్రిన్ సీలెంట్ కిట్ వంటి కీలక ప్లాస్మా ఆధారిత ఉత్పత్తుల అభివృద్ధిలో ముందంజలో ఉంది. రోగనిరోధక లోపాలు, ఆటో ఇమ్యూన్ వ్యాధులు, రక్తస్రావ సంబంధిత సమస్యలు, క్యాన్సర్ చికిత్స వంటి రంగాల్లో ఈ ఉత్పత్తులు ఎంతో ఉపయోగకరం. రాబోయే కాలంలో దేశీయ అవసరాలను తీర్చడంతో పాటు అంతర్జాతీయ స్థాయిలో కూడా ప్రోటిజెనిక్స్ తన ముద్ర వేయనుంది. ఆంధ్రప్రదేశ్‌లో బయోటెక్నాలజీ రంగ అభివృద్ధికి విశేష అవకాశాలు ఉన్నాయి. విశాఖపట్నం సహా రాష్ట్రంలోని పారిశ్రామిక వాతావరణం, పెట్టుబడులకు అనుకూలమైన విధానాలు ఇటువంటి పరిశ్రమల అభివృద్ధికి దోహదపడతాయి. ప్రోటీజెనిక్స్ సంస్థను ఆదర్శంగా తీసుకొని విదేశాల్లో ఉన్న తెలుగువారు స్వదేశంలో పెట్టుబడులు పెట్టండి" అని పిలుపునిచ్చారు. సంస్థను సందర్శించిన సందర్భంగా ప్రభుత్వం నుండి ప్రోత్సాహం, సహకారం ఎల్లప్పుడూ అందిస్తానని పల్లా శ్రీనివాస్ హామీ ఇచ్చారు. ప్రజల ఆరోగ్య భద్రతకు, దేశ వైద్య రంగ స్వావలంబనకు తోడ్పడే సంస్థలతో ప్రభుత్వం, సమాజం కలిసి నడవాల్సిన అవసరం ఉందన్నారు.

## రెవెన్యూ వ్యవస్థ ప్రక్షాళనతోనే ప్రజలకు సత్వర సేవలు

●రెవిన్యూ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న : ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి



నరసన్నపేట (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ రెండేళ్ల కాలంలోనే రాష్ట్రంలోని రెవెన్యూ వ్యవస్థను పూర్తిగా ప్రక్షాళన చేసిందని, తద్వారా రైతులకు, సామాన్య ప్రజలకు అత్యంత సమర్థవంతంగా, పారదర్శకంగా సేవలు అందించే దిశగా అడుగులు వేస్తున్నామని నరసన్నపేట నియోజకవర్గ శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి స్పష్టం చేశారు. శనివారం "రెవెన్యూ దినోత్సవం" పురస్కరించుకుని నరసన్నపేట తహసిల్దార్ కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రెవెన్యూ సిబ్బందిని అభినందిస్తూ, వ్యవస్థలో తీసుకొచ్చిన విప్లవాత్మక మార్పులను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి మాట్లాడుతూ... గత ప్రభుత్వ హయాంలో పరిపాలనా వికేంద్రీకరణ పేరుతో వ్యవస్థలను పూర్తిగా నిర్వీర్యం చేశారని మండిపడ్డారు. గత ఐదేళ్లలో రెవెన్యూ అధికారులకు ఎటువంటి స్వతంత్ర బాధ్యతలు లేకుండా చేశారని, దీనివల్ల క్షేత్రస్థాయిలో పాలన స్తంభించిపోయిందని విమర్శించారు. ప్రతి చిన్న విషయానికి రాజకీయ రంగు పులిమి, అర్హులైన రైతులకు సైతం సేవలు అందకుండా అడ్డుకున్నారని ఆరోపించారు. అధికారులపై అనవసర ఒత్తిళ్లు తీసుకురావడం ద్వారా వ్యవస్థలో జవాబుదారీతనాన్ని పూర్తిగా పక్కనబెట్టేశారని దుయ్యబట్టారు. కూటమి ప్రభుత్వంలో నూతన సంస్కరణలు ప్రస్తుత కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి రైతాంగ సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. గతంలో వివాదాస్పదంగా మారిన పాస్ పుస్తకాల స్థానంలో, ప్రస్తుతం రైతులకు నమ్మకాన్ని, భద్రతను చేకూర్చే విధంగా అధికారిక రాజముద్రతో కూడిన నూతన పట్టాదార్ పాస్ పుస్తకాలను అందిస్తున్నట్లు వెల్లడించారు. ఇది రైతుల ఆత్మగౌరవానికి ప్రతీక అని ఆయన అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు మరియు ఇతర ప్రజాప్రతినిధులు, రెవెన్యూ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా 'రెండేళ్ల నమ్మకం' విజయోత్సవ సభలో ఎమ్మెల్యే కూన



ఆముదాలవలస (చైతన్యరథం): ఆముదాలవలస మున్సిపాలిటీ పరిధిలోని శారద కల్యాణ మండపంలో కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో శనివారం "రెండేళ్ల నమ్మకం" విజయోత్సవ సభను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ భారీ బహిరంగ సభకు స్థానిక శాసనసభ్యులు మరియు రాష్ట్ర పీయూసీ చైర్మన్ కూన రవికుమార్ ముఖ్య అతిథిగా హాజరై, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ రెండేళ్ల కాలంలో సాధించిన అపూర్వ విజయాలను ప్రజలకు వివరించారు. ఎన్నికల వేళ ప్రజలకు ఇచ్చిన ప్రతీ హామీని నెరవేరుస్తూ, నమ్మకాన్ని నిలబెట్టుకున్నామని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు, నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను కూన రవికుమార్ ఈ వేదికపై నుంచి ప్రజలకు నివేదించారు. పేదరిక నిర్మూలన, మౌలిక వసతుల కల్పన, యువతకు ఉపాధి అవకాశాల పెంపునకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఆమదాలవలస నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ముందంజలో ఉంచడమే తమ లక్ష్యమని ఆయన పునరుద్ఘాటించారు. ఈ భారీ విజయోత్సవ సభకు నియోజకవర్గ నలుమూలల నుంచి కూటమి నాయకులు, కార్యకర్తలు, మహిళలు స్థానిక ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చారు. సభకు విచ్చేసిన జనసందోహంతో శారద కల్యాణ మండపం ప్రాంగణమంతా కిక్కిరిసిపోయింది.

## వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు కూటమి ప్రభుత్వం కృషి

కాకినాడ (చైతన్యరథం): వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు కూటమి ప్రభుత్వం నిరంతరం కృషి చేయడం జరుగుతుందని, రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు. శనివారం కాకినాడ అర్బన్ మండల రెవెన్యూ అధికారి కార్యాలయం ముందు నిర్వహించిన కార్యక్రమంలో అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ రెండో విడత నిధుల చెక్ ను రైతులకు అందజేశారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ... రైతు సంక్షేమానికి కొత్త నిర్వచనం ఇచ్చిన కూటమి ప్రభుత్వం, అధికారంలోకి వచ్చిన రెండో ఏడాది 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన "అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్" పథకం మొదటి విడత నిధులను జూన్ 20, 2026 న విడుదల చేయడం జరిగిందని, నేడు పశ్చిమబెంగాల్, తారకేశ్వర్ నుంచి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 'పీఎం కిసాన్ ఉత్సవ్ దివస్' వేదికగా నిధులు విడుదల చేస్తుండగా, పల్నాడు జిల్లా చిలకలూరిపేట నుండి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రైతుల ఖాతాల్లో నేరుగా రెండవ విడత నగదు జమ చేయడం జరిగిందని తెలిపారు.

## క్లీన్ ఏలూరు సాధనలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలి

● స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బడేటి



ఏలూరు (చైతన్యరథం): క్లీన్ ఏలూరు సాధనే ధ్యేయంగా ప్రతిఒక్కరూ స్వచ్ఛందంగా శ్రమదానంలో భాగస్వాములవ్వాలని జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి పిలుపునిచ్చారు. ముఖ్యంగా ప్రజలు పారిశుద్ధ్య సిబ్బందికి ఆ దిశగా సంపూర్ణ సహకారం అందించాల్సిన అవసరాన్ని గుర్తించాలని ఆయన హితవు పలికారు. స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఏలూరు 24, 25, 26 డివిజన్ల పరిధిలో శనివారం ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి, ఆర్టీసి విజయవాడ జోన్-2 చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. తొలుత ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులతో కలిసి చీపురు పట్టి రోడ్లు శుభ్రం చేసిన ఎమ్మెల్యే బడేటి చంటి పరిసరాల పరిశుభ్రత పట్ల ప్రజల్లో స్ఫూర్తి నింపారు. అనంతరం పర్యావరణహితంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా న్యూ అశోక్ నగర్‌లో నిర్వహించిన సభా వేదికపై పరిసరాల పరిశుభ్రతపై స్థానికులతో కలిసి ప్రతిజ్ఞ చేశారు. అనంతరం సమర్థవంతంగా పనితీరు కనపరిచిన ముగ్గురు పారిశుద్ధ్య కార్మికులను ఘనంగా సత్కరించిన ఎమ్మెల్యే చంటి... వారికి బహుమతులను అందించి, ప్రోత్సహించారు.

## రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే గోరంట్ల



రాజమహేంద్రవరం (చైతన్యరథం): రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని, రైతులకు అన్ని రకాల ప్రోత్సాహాలు అందిస్తున్నామని రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి పేర్కొన్నారు. అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ కార్యక్రమంలో భాగంగా రూరల్ మండలం రాజవోలు గ్రామంలో రైతు సేవ కేంద్రం వద్ద వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో వర్చువల్‌గా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథులుగా రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి హాజరయ్యారు. ఆ సందర్భంగా ఎమ్మెల్యే గోరంట్ల మాట్లాడుతూ డిమాండ్ ఆధారిత పంటలు అనగా శాసిద్దంగా వరి పంట నుంచి బహువార్షిక బహుళ పంటలు అనగా ఆయిల్ ఫామ్‌లో ఇతర అంతర పంటలు సాగు విస్తీర్ణం పెంచుకోవాలని, రైతులకు లాభసాటి వ్యవసాయం వైపు ప్రయాణించాలని తెలియజేశారు. యూరియా డిఏపి సిఫారస్సు మేరకు తగు మోతాదులో వాడి నేలను పరీక్షించుకున్న తర్వాత అది అనుకూలంగా ఎరువులు వాడకం చేసినట్లయితే మంచి పంటను పండించవచ్చునని, అలాగే వ్యవసాయ యాంత్రికరణ వైపు మొగ్గు చూపాలని తద్వారా ఖర్చులు లేబర్ యొక్క కొరత అధిగమించవచ్చని తెలిపారు.

## మచిలీపట్నంలో నారా భువనేశ్వరి జన్మదిన వేడుకలు



మచిలీపట్నం (చైతన్యరథం): కృష్ణ జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎన్టీఆర్ ట్రస్ట్ అధినేత్రి నారా భువనేశ్వరి, మంత్రి కొల్లు రవీంద్ర జన్మదిన వేడుకలను పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఏపీఎస్ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణరావు, గౌడ కార్పొరేషన్ ఛైర్మన్, కృష్ణా జిల్లా టీడీపీ అధ్యక్షుడు వీరంకి గురుమూర్తి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కేక్‌ను నాయకులు కట్ చేసి తమ అభిమాన నేతలకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా నారా భువనేశ్వరి విద్య, వైద్యం, సేవా కార్యక్రమాల ద్వారా సమాజానికి విశేష సేవలు అందిస్తున్నారని కొనియాడారు. మంత్రి కొల్లు రవీంద్ర ప్రజా సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాల అమలులో ముందుండి పనిచేస్తున్నారని పేర్కొన్నారు.

# మాలకోడు చెరువును 'నిడదవోలు ఐకాన్'గా తీర్చిదిద్దుతాం

●రూ.4.5 కోట్లతో శరవేగంగా సాగుతున్న సుందరీకరణ, ఆధునికీకరణ పనులు

●అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పనుల పురోగతిని స్వయంగా పరిశీలించిన మంత్రి దుర్గేష్..

●పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని దిశానిర్దేశం.. పనుల నాణ్యతలో రాజీ పడొద్దని ఆదేశం



నిడదవోలు (చైతన్యరథం): నిడదవోలు పట్టణానికి ప్రత్యేక గుర్తింపు తెచ్చేలా, 'నిడదవోలు అంటే ఠక్కున గుర్తొచ్చేలా' మాలకోడు చెరువును ఒక అద్భుతమైన పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతున్నామని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేశారు. శనివారం ఆయన మాలకోడు చెరువు ఆధునికీకరణ, సుందరీకరణ పనులను క్షేత్రస్థాయిలో స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా పనుల పనితీరును అడిగి తెలుసుకున్న మంత్రి దుర్గేష్ అభివృద్ధి పనుల మ్యాప్‌ను తెప్పించుకుని, ప్రాజెక్టు తుది రూపం ఎలా ఉండబోతోందో అధికారుల ద్వారా క్షుణ్ణంగా సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ.. ఏప్రిల్ నెలలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మాలకోడు చెరువును సందర్శించిన విషయాన్ని గుర్తు చేశారు. అమృత్ 2.0 క్రింద రూ.4.53 కోట్లతో ఈ పనులు ప్రారంభమయ్యాయని.. ఈ ప్రాంతాన్ని మరింత ఆకర్షణీయంగా మార్చేందుకు కొన్ని అదనపు హంగులను, ఆకర్షణలను జోడించామని తెలిపారు. దీనివల్ల అంచనా వ్యయం పెరగనుందని, అందుకు సంబంధించిన అదనపు నిధుల ప్రతిపాదనలను ఇప్పటికే ప్రభుత్వానికి పంపినట్లు మంత్రి వెల్లడించారు. చెరువులో దాదాపు 6 అడుగుల మేర పూడికతీత పనులు చేపడుతున్నామని, చెరువు గట్టు (బండ్) ఏర్పాటు చేసి దాని పొడవునా ఆహ్లాదకరమైన వాకింగ్ ట్రాక్ నిర్మిస్తున్నామని తెలిపారు.చెరువు పక్కనే రూ. 13 కోట్లతో నిర్మించనున్న ఎస్టీపీ ప్లాంట్ ద్వారా మురుగునీటిని పూర్తిగా శుద్ధి చేసి, కేవలం స్వచ్ఛమైన నీరు మాత్రమే చెరువులోకి వచ్చేలా పక్కా ప్రణాళికతో పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. దీని కోసం చెరువు రెండు పక్కల ప్రధాన డ్రైన్ నిర్మాణాన్ని కూడా చేపట్టామన్నారు. చెరువు చుట్టూ మనోహరమైన గార్డెనింగ్, గ్రీనరీని పెంచి పర్యాటకులను ఆకట్టుకునేలా ల్యాండ్‌స్కేపింగ్ చేయనున్నామన్నారు. గట్టుపై చిన్నపిల్లలు ఆడుకునేలా ప్రత్యేక ప్లే-జోన్ ఏర్పాటు చేయడంతో పాటు, చెరువు మధ్యలో ఆకర్షణీయమైన వాటర్ ఫౌంటెన్ మరియు పర్యాటకుల కోసం బోటింగ్ సౌకర్యాన్ని అందుబాటులోకి తీసుకురానున్నట్లు మంత్రి దుర్గేష్ పేర్కొన్నారు. సుందరీకరణ పనుల్లో ఎక్కడా నాణ్యత లోపించకూడదని, నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడే ప్రసక్తే లేదని మంత్రి అధికారులకు సూచించారు. ఈ విషయమై నిడదవోలు మున్సిపల్ కమిషనర్, టౌన్ ప్లానింగ్ అధికారులతో సుదీర్ఘంగా చర్చించారు. వర్షాలు పూర్తిస్థాయిలో విస్తరించకముందే చెరువు పనులను యుద్ధప్రాతిపదికన, త్వరితగతిన పూర్తి చేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమంలో నిడదవోలు మున్సిపల్ కమిషనర్, టౌన్ ప్లానింగ్ అధికారులు, స్థానిక కూటమి నాయకులు మరియు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమానికి అంకితమైన నారా భువనేశ్వరి

●రామచంద్రపురంలో నారా భువనేశ్వరి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిన మంత్రి వాసంశెట్టి సుభాష్



రామచంద్రపురం (చైతన్యరథం): రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సతీమణి నారా భువనేశ్వరి జన్మదినాన్ని పురస్కరించుకుని రామచంద్రపురంలో రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా రామచంద్రపురం ఏరియా ఆసుపత్రిలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు జరిపారు. అనంతరం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేసి సేవా కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా మంత్రి వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ... నారా భువనేశ్వరి సమాజ సేవలో తనదైన ముద్ర వేసిన గొప్ప వ్యక్తిత్వమని కొనియాడారు. ముఖ్యంగా ఆమె ఆధ్వర్యంలో నడుస్తున్న ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ ద్వారా పేద విద్యార్థులకు విద్యా సహాయం, ఆరోగ్య సేవలు, విపత్తుల సమయంలో సహాయక కార్యక్రమాలు, మహిళా సాధికారత కోసం చేపడుతున్న కార్యక్రమాలు ఆదర్శప్రాయమన్నారు. ప్రత్యేకించి తలసేమియా బాధిత చిన్నారులకు వైద్య సహాయం అందించడం, రక్తదాన శిబిరాలు నిర్వహించడం, అవసరమైన చికిత్సలు అందేలా కృషి చేయడం వంటి సేవా కార్యక్రమాల ద్వారా వేలాది కుటుంబాలకు అండగా నిలిచారని మంత్రి పేర్కొన్నారు. సేవా భావంతో నిరంతరం ప్రజలకు అండగా నిలుస్తున్న నారా భువనేశ్వరికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆమె మరెన్నో సేవా కార్యక్రమాలు చేపట్టి సమాజానికి స్ఫూర్తిగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇన్‌ఛార్జ్ పోలిశెట్టి చంద్రశేఖర్, ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ప్రవీణ్, పట్టణ జనసేన అధ్యక్షులు గొల్లపల్లి కృష్ణ, క్లస్టర్ ఇన్‌ఛార్జ్ కంచుమర్తి బాబురావు, వైద్య సిబ్బంది, అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# విధ్వంసం నుండి వికాసం వైపు : విజయోత్సవ సభలో ఎమ్మెల్యే బండారు




కొత్తపేట (చైతన్యరథం): విధ్వంసం నుండి వికాసం వైపు సంక్షోభం నుండి స్వర్ణంధ్ర వైపు ఆంధ్రప్రదేశ్ రూపురేకలు మారుతున్నాయి ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పేర్కొన్నారు. కొత్తపేట కాపు కళ్యాణ మండపంలో జరిగిన రెండేళ్ల విజయోత్సవ సభలో అయన జిల్లా టీడీపీ అధ్యక్షులు గుత్తుల సాయి,జనసేన పార్టీ ఇంచార్జి బండారు శ్రీనివాస్,బీజేపీ జిల్లా అధ్యక్షులు అడబాల సాయి,ఏపీ బిసి కోపరేటివ్ ఫైనాన్స్ చైర్మన్ రెడ్డి అనంతకుమారి,కొత్తపేట నియోజకవర్గ అబ్జర్వర్ కన్నబాబు,ఆకుల రామకృష్ణ,పల్లి మంగాదేవి భీమరావు మరియు కూటమి నాయకులతో పాల్గొన్నారు.ముందుగా కొత్తపేట సుబ్బరాజు కళ్యాణ మండపం నుండి మహిళా కార్యకర్తలతో కలిసి సైకిల్ ర్యాలీగా కాపు కళ్యాణ మండపం చేరుకున్నారు అనంతరం కళ్యాణ మండపం నందు ఏర్పాటు చేసిన సంక్షేమ పథకల స్టాల్స్ ను చూసి అక్కడ ఉన్న లబ్ధిదారులతో సంక్షేమ పథకాలు గురించి అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఎమ్మెల్యే బండారు సత్యానందరావు మాట్లాడుతూ రాష్ట్రంలో కొత్త చరిత్రను లిఖిస్తూ 2024 ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పుతో ఏర్పడిన కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలన పూర్తి చేసుకుంది. సంక్షేమం, అభివృద్ధి సూపరిపాలనతో ఇది ప్రజల ప్రభుత్వం, ప్రగతి ప్రభుత్వం అనే ముద్రతో ప్రజల నమ్మకాన్ని గెలుచుకుంది.తల్లికి వందనం నుండి స్త్రీ శక్తి వరకు, అన్నదాత సుఖీభవ నుండి ఎన్టీఆర్ భరోసా వరకు, మహిళా సాధికార నుండి యువత ఉపాధి వరకు, రాజధాని అమరావతి నిర్మాణం నుంచి ప్రపంచ స్థాయి పెట్టుబడుల ఆకర్షణ వరకు ప్రతి రంగంలోనూ ప్రతి పౌరుడు గర్వించేల మన కూటమి ప్రభుత్వం పురోగతిని సంధించింది అని తెలిపారు.కొత్తపేట నియోజకవర్గంలో అనేక అభివృద్ధి పనులు చేపటమని దానిలో ఆత్రేయపురం మండలం లొల్ల లాకులు ఆధునికరణ, వాడపల్లి శ్రీ వేంకటేశ్వరస్వామి వారి దేవస్థానం ని కోట్లాది రూపాయలతో అభివృద్ధి, రావులపాలెం మండలం దేవరపల్లి ఎం ఎస్ ఎం ఈ పార్క్ కొత్తపేట మండలం ఏనుగుమహల్ సబ్ స్టేషన్, కమ్మిరెడ్డి పాలెం రోడ్డు ఆలమూరు మండలం బడుగువానిలంక నాది కోత నివారణకు గో?వ్రేల్స్ నిర్మాణం మరియు నియోజకవర్గంలో 36 విల్లాజ్ హెల్త్ క్లినిక్ నిర్మాణ పనులు మొదలు పెట్టాము అని తెలిపారు.

# రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

●రైతుల ఖాతాల్లో రూ.13.81 కోట్లు జమ

●నరసరావుపేట ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు



నరసరావుపేట (చైతన్యరథం) రైతు సంక్షేమానికి అగ్ర ప్రాధాన్యం ఇస్తూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం వ్యవసాయాన్ని లాభసాటి రంగంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తోందని నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు అన్నారు. శనివారం నరసరావుపేట మార్కెట్ యార్డ్‌లో నిర్వహించిన అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ నిధుల విడుదల కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన డిజిటల్ స్క్రీన్ ద్వారా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రసంగాలను రైతులు వీక్షించారు. అనంతరం జరిగిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వ హయాంలో రైతులు ఎదుర్కొన్న ఇబ్బందులను ప్రస్తావిస్తూ గత రెండేళ్లలో కూటమి ప్రభుత్వం రైతు సంక్షేమానికి తీసుకున్న చర్యలను వివరించారు. రాష్ట్రంలో రైతులకు ఆర్థిక భరోసా కల్పించేందుకు అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ పథకం ద్వారా నేరుగా రైతుల ఖాతాల్లో ఆర్థిక సాయం అందజేస్తున్నామని తెలిపారు. ఈ పథకం కింద నరసరావుపేట నియోజకవర్గ రైతుల ఖాతాల్లో రూ.13.81 కోట్లు జమ అయినట్లు వెల్లడించారు. ఈ మొత్తానికి సంబంధించిన చెక్కును రైతులకు అందజేశారు. వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడంలో కృషి విజ్ఞాన్ కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని ఎమ్మెల్యే చెప్పారు. ఆధునిక సాగు పద్ధతులు, భూసార పరీక్షలు, పంటల వైవిధ్యీకరణపై రైతులకు అవగాహన కల్పిస్తున్నాయని పేర్కొన్నారు.

# అన్నదాత సుఖీభవతో రైతులకు అండగా కూటమి ప్రభుత్వం

●రైతు సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం మరోసారి తన నిబద్ధతను చాటింది : మాజీ మంత్రి దేవినేని ఉమా




విజయవాడ (చైతన్యరథం): రైతు సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం మరోసారి తన నిబద్ధతను చాటిందని, రైతు సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని మాజీ మంత్రి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవినేని ఉమామహేశ్వరరావు అన్నారు. గొల్లపూడిలోని తన కార్యాలయంలో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పీఎం కిసాన్ - అన్నదాత సుఖీభవ పథకం కింద 46.85 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.3,125 కోట్లను నేరుగా జమ చేయడం ద్వారా ప్రభుత్వం రైతులకు భరోసా కల్పించిందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ప్రతి రైతు కుటుంబానికి ఏడాదికి రూ.20 వేల ఆర్థిక సహాయం అందించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల్లోనే రైతుల ఖాతాల్లో నగదు జమ చేయడం, తోతాపురి మామిడి రైతులకు కిలోకు రూ.4 ప్రోత్సాహకం, ఆక్వా రైతులకు ఉపశమనం, పామాయిల్ సాగుకు ప్రోత్సాహం వంటి నిర్ణయాలు రైతులకు మేలు చేస్తూ వారిలో కూటమి ప్రభుత్వం భరోసా నింపుతుందని పేర్కొన్నారు. వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు ప్రకృతి వ్యవసాయాన్ని 20 లక్షల ఎకరాలకు విస్తరించే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. వాతావరణ మార్పులు, ఎల్‌నినో ప్రభావం వంటి సవాళ్లను ఎదుర్కొనేందుకు రైతులకు అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. రైతు సంక్షేమమే రాష్ట్ర అభివృద్ధికి పునాదిగా భావిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాయకత్వంలో వ్యవసాయ రంగ అభివృద్ధికి అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు దేవినేని ఉమా తెలిపారు. రైతులకు అండగా నిలుస్తూ వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు

# రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం: ఎమ్మెల్యే నరేంద్ర వర్మ

బాపట్ల (చైతన్యరథం): నియోజకవర్గం, కర్లపాలెం మండలం కేంద్రంలోని ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో శనివారం నిర్వహించిన 'పీఎం కిసాన్ - అన్నదాత సుఖీభవ' మొదటి విడత నిధుల విడుదల కార్యక్రమం పండుగ వాతావరణంలో అత్యంత వైభవంగా సాగింది. ఈ కార్యక్రమానికి బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, అనంతరం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు వర్చువల్ విధానంలో ఢిల్లీ మరియు చిలకలూరిపేట నియోజకవర్గం లింగంగుంట్ల గ్రామం నుండి నిర్వహించిన ప్రత్యక్ష ప్రసారాలను రైతులతో కలిసి ఎమ్మెల్యే వీక్షించారు. అనంతరం ఈ సందర్భంగా బాపట్ల నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న 18,445 మంది రైతులకు గానూ రూ.12,13,00,000 (పన్నెండు కోట్ల పదమూడు లక్షల రూపాయలు) లబ్ధి చేకూరినట్లు ఎమ్మెల్యే ప్రకటించారు. లబ్ధిదారులైన రైతులకు ఈ భారీ మొత్తానికి సంబంధించిన మెగా చెక్కును ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు అధికారులతో కలిసి సగర్వంగా అందజేశారు.

# అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య

**●చిన్నారులతో కలిసి భోజనం చేసి యోగక్షేమాలపై ఆరా**



జగ్గయ్యపేట (చైతన్యరథం): స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే స్థానిక అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా జగ్గయ్యపేట పట్టణంలోని 12వ వార్డు ధనం బోర్డు కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా అంగన్వాడి కేంద్రంలోని వంటగది, వాష్‌రూమ్‌లు, పరిసర ప్రాంతాలను పరిశీలించి పరిశుభ్రత, పారిశుద్ధ్య నిర్వహణపై సిబ్బందికి సూచనలు చేశారు. చిన్నారులకు అందిస్తున్న ఆహారం నాణ్యత, వసతుల పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం అంగన్వాడి పిల్లలకు భోజనాలు ఏర్పాటు చేసే కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే... స్వయంగా చిన్నారులకు భోజనం వడ్డించి, వారితో కలిసి భోజనం చేస్తూ వారి యోగక్షేమాలను తెలుసుకున్నారు. పిల్లలతో ఆప్యాయంగా ముచ్చటిస్తూ ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం, పరిశుభ్రమైన అలవాట్లు పాటించడం ఎంత ముఖ్యమో వివరించారు. అనంతరం ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ మాట్లాడుతూ... స్వచ్ఛత ప్రతి ఒక్కరి బాధ్యత అని, పరిశుభ్రమైన పరిసరాలు ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి దోహదపడతాయని అన్నారు. చిన్ననాటి నుంచే పిల్లల్లో పరిశుభ్రత, పారిశుద్ధ్యంపై అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. అంగన్వాడి పిల్లలు, సిబ్బందికి పరిసరాల పరిశుభ్రత, పారిశుద్ధ్య పరిరక్షణ గురించి వివరించిన ఎమ్మెల్యే, తమ ఇళ్లు, పాఠశాలలు, పరిసర ప్రాంతాలను ఎల్లప్పుడూ శుభ్రంగా ఉంచుతామని, స్వచ్ఛ ఆంధ్ర లక్ష్య సాధనకు సహకరిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, వార్డు కౌన్సిలర్ వేదలాపురి అలేఖ్య సైదా, అధికారులు, అంగన్వాడి సిబ్బంది పాల్గొన్నారు.

# విపత్తుల వేళ అగ్నిమాపక సిబ్బంది పాత్ర ఎంతో కీలకం

**● నందిగామలో అగ్నిమాపక వాహనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య**




నందిగామ (చైతన్యరథం): నందిగామ పట్టణంలోని ముక్కపాటి కాలనీలో ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తు స్పందన మరియు అగ్నిమాపక సేవల శాఖ కార్యాలయంలో నూతన ఫైర్ ఇంజన్‌ను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక కేంద్ర అధికారులు, మున్సిపల్ కమిషనర్, కూటమి నాయకులు మరియు ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ... ప్రజల ప్రాణ, ఆస్తి రక్షణలో అగ్నిమాపక శాఖ కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు. నూతన ఫైర్ ఇంజన్ అందుబాటులోకి రావడం వల్ల అత్యవసర పరిస్థితుల్లో మరింత వేగంగా సేవలు అందించే అవకాశం కలుగుతుందని పేర్కొన్నారు. అనంతరం కార్యాలయ ఆవరణలో ఇంకుడు గుంతను ప్రారంభించి మొక్కలు నాటి పచ్చదనం పెంపొందించాల్సిన అవసరాన్ని వివరించారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు తోడ్పడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, కార్యకర్తలు మరియు స్థానికులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం : ఎమ్మెల్యే యార్లగడ్డ

**●గన్నవరంలో ఘనంగా అన్నదాత సుఖీభవ... పీఎం కిసాన్ నిధుల విడుదల**

గన్నవరం (చైతన్యరథం): గన్నవరం నియోజకవర్గం బాపులపాడు మండలం అరుగొలను గ్రామంలో శనివారం అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ తొలి విడత నిధుల విడుదల కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గన్నవరం మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ గూడవల్లి నరసింహారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అందిస్తున్న ఆర్థిక సహాయంపై అవగాహన కల్పిస్తూ, అర్హులైన ప్రతి రైతుకు అన్నదాత సుఖీభవ కింద రూ.5,000, పీఎం కిసాన్ కింద రూ.2,000 కలిపి మొత్తం రూ.7,000 నేరుగా బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తున్నట్లు వారు వివరించారు. రైతు సంక్షేమం, వ్యవసాయాభివృద్ధే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల్లోనే రైతుల ఖాతాల్లో నగదు జమయ్యే విధానాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వం వ్యవసాయ రంగంలో డ్రోన్స్, డ్రిప్ ఇరిగేషన్‌కు సబ్సిడీలు, ఫార్మ్ వర్క్ యాప్ ద్వారా ఎరువుల సమర్థ పంపిణీ వంటి కార్యక్రమాలను అమలు చేస్తోందని వివరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారి షేక్ షాహిద్ బాబు, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు సునీల్, రాష్ట్ర మాల ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ దయాల రాజేశ్వరరావు, ఎన్‌ఎస్‌పీ లెఫ్ట్ మెయిన్ కెనాల్ ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్ ఆళ్ల గోపాలకృష్ణ, తెలుగు రైతుల విభాగం నేతలు పాల్గొన్నారు.

# స్వచ్ఛ వినుకొండను సాధిద్దాం : ప్రభుత్వ చీఫ్ విప్ జీవి



వినుకొండ (చైతన్యరథం): స్వర్ణాంధ్రప్రదేశ్‌ను సాధించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు వెళుతుందని, స్వర్ణాంధ్ర సాధించాలంటే, స్వచ్ఛ ఆరోగ్య ఆంధ్ర సాధించాలని, అందుకు ప్రజలందరూ సహకరించాలని ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు కోరారు. స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని తిమ్మాయపాలెం రోడ్డులో గల హిందూ స్మశాన వాటిక పక్కన ఉన్న వర్మి కంపోస్ట్ యార్డ్ వద్ద శనివారం స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమం చేపట్టగా చీఫ్ విప్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మొదట ఆయన స్వయంగా మొక్కలు నాటి, పరిసరాల పరిశుభ్రత పర్యావరణ పరిరక్షణపై స్థానికులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గత ఐదేళ్ల వైసిపి పాలనలో ప్రజా ఆరోగ్యాన్ని గాలికి వదిలేసి రాష్ట్రంలో 85 లక్షల టన్నుల చెత్తను పేరపెట్టి ప్రజారోగ్యాన్ని గాలికి వదిలేసారన్నారు. చెత్త మీద పన్ను విధించిన చెత్త ప్రభుత్వంగా వైసిపి చరిత్రలోకి ఎక్కిందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే చెత్తను క్లీన్ చేయడానికి శాస్త్రీయ పద్ధతిలో రీసైక్లింగ్ చేసే ప్రక్రియను చేపట్టిందన్నారు. తడి పొడి చెత్తను వేరుగా వర్మీ కంపోస్ట్, విద్యుత్ ఉత్పత్తితో సంపదను సృష్టిస్తుందన్నారు. ప్రజా ఆరోగ్యాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, పరిసరాలను శుభ్రంగా ఉంచుకొని, ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించి ప్లాస్టిక్ రహిత సమాజాన్ని తయారు చేసుకోవాలని కోరారు.

**అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసిన చీఫ్ విప్ జీవి..**

పట్టణంలోని 16వ వార్డు నిమ్మల బావి బజార్ అంగన్వాడి కేంద్రాన్ని శనివారం ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు ఆకస్మిక తనిఖీ చేశారు. కేంద్రంలో హాజరు పట్టిక, ఆహార పంపిణీ మేము పట్టికను క్షుణ్ణంగా పరిశీలించి వివరాలడిగి తెలుసుకున్నారు. చిన్నారులతో సరదాగా కొద్దిసేపు గడిపిన ప్రభుత్వ చీఫ్ విప్ ఆంజనేయులు వారితో కలిసి భోజనం చేశారు. చిన్నారులకు ఆరోగ్యకరమైన భవిష్యత్తును ప్రసాదించే కేంద్రాలుగా అంగన్వాడీ కేంద్రాలు ఉన్నాయని అన్నారు. చిన్నారులకు, బాలింతలకు, గర్భవతులకు ఎన్డీఏ ప్రభుత్వం బాల సంజీవి, బాలామృతం పేరుతో పౌష్టిక ఆహారాన్ని అందిస్తుందన్నారు. వ్యవహారం ద్వారా పిల్లలు, తల్లులు, గర్భవతులు ఎంతో ఆరోగ్యంగా ఉంటారని వివరించారు. కార్యక్రమంలో జీ.డీ.సీ.సీ.బి చైర్మన్ మల్లికార్జునరావు, కూటమి నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# గుంటుపల్లిలో రాష్ట్ర స్థాయి యోగాంధ్ర పోటీలు

**●ముఖ్య అతిథులుగా పాల్గొన్న మంత్రి సత్యకుమార్, ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు**

**●120 మంది విజేతలకు బహుమతులు అందజేత**



మైలవరం (చైతన్యరథం): ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని గుంటుపల్లి డాన్‌బోస్కో పాఠశాలలో రాష్ట్ర స్థాయి యోగాంధ్ర పోటీలు శనివారం ఉత్సాహభరితంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు, జిల్లా కలెక్టర్ జి.లక్ష్మీశ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ఈ పోటీల్లో రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి దాదాపు 800 మంది యోగా సాధకులు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. 120 మందిని విజేతలుగా ప్రకటించారు. గ్రామ, మండల, జిల్లా స్థాయిల్లో విజేతలుగా నిలిచిన యోగా క్రీడాకారులు రాష్ట్ర స్థాయి పోటీల్లో పోటీపడ్డారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు మాట్లాడుతూ... "యోగాంధ్ర - ఆంధ్రాస్ గ్లోబల్ యోగా షోకేస్" అనే థీమ్‌తో ఈ పోటీలు నిర్వహించడం ఆనందదాయకమన్నారు. యోగా ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుందని, యువత యోగాను జీవనశైలిలో భాగం చేసుకోవాలని సూచించారు. భారత ప్రధాన మంత్రి మోదీ, ఏపీ సీఎం నారా చంద్రబాబునాయుడు, ప్రతిరోజు యోగాను ఆచరిస్తూ ఆరోగ్యంగా ఉన్నారని అన్నారు. విజయవాడలో ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో జరగనున్న యోగాంధ్ర కార్యక్రమంలో ఏపీ సీఎం నారా చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ పాల్గొననున్నారని, దీన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# 25న మెగా జాబ్ మేళా... యువత సద్వినియోగం చేసుకోవాలి

**●వెల్లడించిన గుంటూరు తూర్పు నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే నసీర్**



గుంటూరు (చైతన్యరథం): ఏపీ స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో గుంటూరు తూర్పు నియోజకవర్గంలో ఈ నెల 25వ తేదీన మెగా జాబ్ మేళా నిర్వహించనున్నామని, దీనిని యువత సద్వినియోగం చేసుకోవాలని గుంటూరు గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీస్ కమిటీ చైర్మన్ నసీర్ పిలుపునిచ్చారు. ఈ మేరకు శనివారం విడుదల చేసిన ఓ పత్రిక ప్రకటనలో వెల్లడించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి యువత భవిత కోసం అనేక చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఇప్పటికే గుంటూరు తూర్పు నియోజకవర్గంలో మూడు విడతలుగా మెగా జాబ్ మేళా నిర్వహించామని, వేల మంది నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు కల్పించామని చెప్పారు. జాబ్ మేళాలో 15 ప్రముఖ కంపెనీలు ఇంటర్వ్యూలు చేయనున్నాయని తెలిపారు. పదో తరగతి నుంచి బీటెక్ వరకు విద్యార్హత కలిగి ఉండాలని సూచించారు. వేతనం రూ.15 వేల నుంచి రూ.30 వేల వరకు ఉంటుందన్నారు. నైపుణ్యం వెబ్ సైట్ తోపాటు 9988853335 ఫోన్ నంబర్ ను సంప్రదించాలని సూచించారు. తూర్పు నియోజకవర్గంలోని యువత కలలకు ఇదొక మొదటి మెట్టని చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్ల కాలంలో రాష్ట్రానికి పరిశ్రమల వరద పారించామని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో పారిశ్రామిక ప్రగతికి బాటలు వేశామన్నారు. లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులతో పరిశ్రమలను తీసుకొచ్చి యువతకు ఉజ్వల భవిష్యత్తు అందించనున్నామని చెప్పారు.

# వేమూరులో అన్నదాత సుఖీభవ నిధులు విడుదల

వేమూరు (చైతన్యరథం): ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీ మేరకు అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ పథకాన్ని అమలు చేస్తున్నట్లు నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు తెలిపారు. శనివారం అన్నదాత సుఖీభవ నిధుల విడుదల సందర్భంగా రైతుల ఖాతాల్లో నిధులు జమ చేశారు. గత ప్రభుత్వ హయాంలో రైతు సంక్షేమాన్ని నిర్లక్ష్యం చేసిన వైసీపీ ప్రభుత్వం కారణంగా రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతు సంక్షేమానికి అత్యున్నత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 46,85,838 మంది రైతు కుటుంబాలకు రూ.3,125.47 కోట్లు జమ అవుతున్నాయని తెలిపారు. ఇందులో రాష్ట్ర ప్రభుత్వం వాటా రూ.2,342.92 కోట్లు, కేంద్ర ప్రభుత్వం వాటా రూ.782.55 కోట్లు అని ఎమ్మెల్యే ఆనందబాబు పేర్కొన్నారు.

# కాలినడకన సమస్యల శోధనకు దిగిన ఎమ్మెల్యే, కలెక్టర్

## గ్రామస్తులు చెప్పిన సమస్యలపై క్షేత్రస్థాయి పరిశీలన



కందుకూరు (చైతన్యరథం): జీ రామ్ జీ పథకం ద్వారా చుండిచెరువు కాలువలో జరుగుతున్న పూడిక తీత పనులను పరిశీలించారు. కూలీలతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. డంపింగ్ యార్డును పరిశీలించాక రాజ కాలనీకి వెళ్లి సమస్యలు తెలుసుకున్నారు. చివరగా వెంగళాపురం గ్రామం ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన స్వచ్ఛ ఆంధ్ర దినోత్సవంలో కలెక్టర్, ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ... ఇళ్లు, పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు తీసుకుంటే... గ్రామం కూడా స్వచ్ఛంగా మారుతుందని అన్నారు. తడిచెత్త, పొడిచెత్త వేరు చేసే విధానం గురించి ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలన్నారు. అంతకుముందు ప్రాథమిక పాఠశాల, అంగన్వాడి కేంద్రంలో చిన్నారులను కలెక్టర్, ఎమ్మెల్యే పలకరించారు. గ్రామంలో చెత్త సేకరణను పరిశీలించారు. సబ్ కలెక్టర్ దామెర హిమవంశి, నియోజకవర్గ టిడిపి పరిశీలకురాలు శ్రావణిరెడ్డి, వివిధ శాఖల అధికారులు, టీడీపీ నాయకులు ఉట్లపల్లి మాధవ, రాజారపు మాలకొండయ్య, నారాయణ, లోమడ ప్రసాద్, కూటమి పార్టీల నాయకులు పాల్గొన్నారు.



# ఘనంగా స్వర్ణ ఆంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర

## పాల్గొన్న యర్రగొండపాలెం టీడీపీ ఇన్చార్జి గూడూరి ఎరిక్సన్‌బాబు

యర్రగొండపాలెం (చైతన్యరథం): స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా యర్రగొండపాలెం పట్టణంలోని ఉట్ల స్థంబాల వీధిలోని అంగన్వాడీ కేంద్రంలో వ్యక్తిగత, పారిశుధ్య పరిస్థితిపై యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్సన్ బాబు సమీక్షించారు. ఈ సందర్భంగా చిన్నారుల మరుగుదొడ్లు, పరిసరాల పరిశుభ్రత పరిశీలించారు. అనంతరం చిన్నారులతో ముచ్చటించారు. చిన్నారులకు అందజేస్తున్న పోషకాహారం గురించి అంగన్వాడీ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. స్వయంగా చిన్నారులకు అల్పాహారం వడ్డించారు. కార్యక్రమంలో సీడీపీఓ, ఎంపీడీఓ, ఏఎంసీ ఛైర్మన్ చేకూరి సుబ్బారావు గారు, మండల టీడీపీ అధ్యక్షులు చిట్యాల వెంగళరెడ్డి. పోట్ల గోవిందు అంగన్వాడీ సిబ్బంది, టీడీపీ కూటమి నాయకులు పాల్గొన్నారు.

# రైతన్న కోసం సుఖీభవ నగదు విడుదల

## కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ముత్తుముల



గిద్దలూరు (చైతన్యరథం): నియోజకవర్గం కంబం మార్కెట్ యార్డ్‌లో ఏర్పాటు చేసిన "అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ (రైతన్న మీ కోసం)" 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన మొదటి విడత నగదు పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతుల సంక్షేమం మరియు వ్యవసాయాభివృద్ధే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. రైతులకు ఆర్థిక భరోసా కల్పించే ఉద్దేశ్యంతో ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పి.ఎం. కిసాన్ పథకం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం 5000/- రూపాయలలు, కేంద్ర ప్రభుత్వం 2000/- రూపాయలు మొత్తం 7000/- వేల రూపాయలు మన నియోజకవర్గం లో మొత్తం 34,649 మంది రైతులకు 25.43 కోట్ల రూపాయలు లబ్ధి చేకూరుతుంది , నేరుగా వారి ఖాతాలో నగదు జమ చేస్తు సహాయాన్ని కూటమి ప్రభుత్వం అందజేస్తోందని పేర్కొన్నారు. రైతులకు అందుతున్న సంక్షేమ పథకాల ప్రయోజనాలను సద్వినియోగం చేసుకుని వ్యవసాయాన్ని మరింత అభివృద్ధి చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. ప్రభుత్వం రైతుల పక్షాన నిలిచి వారి అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తుందని హామీ ఇచ్చారు. ముందుగా కార్యక్రమాన్ని ఆర్గానిక్ ఎరువులు, విత్తనాలు, అందించే వసతుల గురించి స్టాల్ లో అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కంబం, గిద్దలూరు మార్కెట్ యార్డ్ చైర్మన్‌లు, వైస్ చైర్మన్ లు, యార్డ్ డైరెక్టర్లు , మండల పార్టీ అధ్యక్షులు, వ్యవసాయ శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.

# స్వచ్ఛతపై అవగాహన కల్పించాలి

తిరుపతి (చైతన్యరథం):విద్యార్థి దశ నుండే పిల్లలకు స్వచ్ఛతపై అవగాహన కల్పిస్తే భవిష్యత్తులో ఉత్తమ ఫలితాలు సాధించే అవకాశం ఉందని ప్రముఖులు తెలిపారు. స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్రలో భాగంగా నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో శనివారం స్థానిక ఉపాధ్యాయుల నగర్ నందు పారిశుధ్యం పై నిర్వహించిన అవగాహన ర్యాలీలో రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ జి నరసింహ యాదవ్, హస్త కళల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ హరి ప్రసాద్, డిప్యూటీ కమిషనర్ అమరయ్య తదితరులు మాట్లాడారు. ఈ కార్యక్రమం లో సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్యామ్ సుందర్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, మునిసిపల్ ఇంజనీర్ తులసి కుమార్, డిసిపీ దేవి కుమారి, డి. ఈ. లు ప్రసాద్, మహేష్, రాజు, శానిటరీ సూపర్ వైజర్లు చెంచయ్య, సుమతి, అధికారులు, సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, పాల్గొన్నారు.




# రైతులకు అండగా కూటమి ప్రభుత్వం



తంబళ్లపల్లె (చైతన్యరథం): రైతు సంక్షేమమే రాష్ట్ర అభివృద్ధికి పునాది అనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ తొలి విడత నిధుల జమ కార్యక్రమం అన్నమయ్య జిల్లా తంబళ్లపల్లె నియోజకవర్గంలోని ములకలచెరువు మార్కెట్ యార్డులో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పరిశీలకులుగా రాష్ట్ర యాదవ్ కార్పొరేషన్ చైర్మన్‌జి. నరసింహ యాదవ్, రాజంపేట పార్లమెంట్ జిల్లా అధ్యక్షుడు సుగవాసి ప్రసాద్ బాబు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి పర్వీన్ తాజ్, జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు లిలిపి. సురేంద్ర యాదవ్, పీఏసీఎస్ చైర్మన్ గుత్తికొండ త్యాగరాజు, జనసేన తంబళ్లపల్లె ఇన్‌చార్జి లిలిసాయినాథ్, బీజేపీ నాయకుడు గోపాల్ రెడ్డి, మండల కన్వీనర్ సిద్ధతో పాటు వ్యవసాయ శాఖ అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నరసింహ యాదవ్, సుగవాసి ప్రసాద్ బాబు మాట్లాడుతూ, 2026-27 ఆర్థిక సంవత్సరానికి తొలి విడతగా రాష్ట్రంలోని 46.85 లక్షల మంది రైతు కుటుంబాలకు రూ.3,125.47 కోట్లు విడుదల చేయడం రైతుల సంక్షేమంపై ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం నుంచి రూ.5,000, కేంద్ర ప్రభుత్వం పీఎం-కిసాన్ పథకం ద్వారా రూ.2,000, మొత్తం తొలి విడతలో రూ.7,000 రైతుల ఖాతాల్లో జమ చేశామని తెలిపారు. ఏడాదికి మొత్తం రూ.20,000 ఆర్థిక సహాయం అందిస్తూ రైతు కుటుంబాలకు అండగా నిలుస్తున్న కూటమి ప్రభుత్వం వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు కట్టుబడి ఉందని చెప్పారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రైతు సంక్షేమం, వ్యవసాయాభివృద్ధి, గ్రామీణ ప్రగతికి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యం ఇస్తోందని పేర్కొన్నారు. "రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుంది... అన్నదాత సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం" అని వారు స్పష్టం చేశారు.

# పుంగనూరులోనూ అదే జోరు

## పాల్గొన్న టీడీపీ ఇన్చార్జి చల్లా రామకృష్ణారెడ్డి

పుంగనూరు (చైతన్యరథం): స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా పుంగనూరు నియోజకవర్గం రొంపిచర్ల మండలం బొమ్మయ్య గారి పల్లి పంచాయతీ పజులుపేట నందు అంగన్వాడీ కేంద్రాన్ని పుంగనూరు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ చల్లా రామచంద్రారెడ్డి తనిఖీ చేశారు. పరిసరాలను శుభ్రం చేయించి అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి అక్కడున్న వసతులు పైన అక్కడ టీచర్ను అడిగి వివరాలు తెలుసుకొని వారు చెప్పిన వివరాల మేరకు వసతులు ఉన్నాయా లేదా సంబంధిత ఆహార పదార్థాలు సక్రమంగా విద్యార్థులకు, గర్భిణులకు అందిస్తున్నారా లేదా అని విద్యార్థులు తల్లిదండ్రుల ద్వారా సమాచారాన్ని తెలుసుకుని వసతులపై ఆరా తీసి పరిసరాల పరిశుభ్రంపై అంగన్వాడి కేంద్ర టీచర్‌కు పుంగనూరు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ చల్లా రామచంద్రారెడ్డి తగు సూచనలు జారీ చేశారు.

# ఘనంగా భువనమ్మ పుట్టిన రోజు వేడుకలు



తిరుపతి (చైతన్యరథం): నగరంలో నారా భువనేశ్వరి జన్మదినాన్ని పురస్కరించుకుని శాప్ చైర్మన్ రవి నాయుడు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. దినసరి కూలీలు, కార్మికులకు అల్పాహారం పంపిణీ చేయడంతో పాటు రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసి స్వచ్ఛంద రక్తదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శాప్ చైర్మన్ రవి నాయుడు మాట్లాడుతూ, నారా భువనేశ్వరి ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని అన్నారు. ముఖ్యంగా బ్లడ్ బ్యాంకుల ఏర్పాటు, తలసేమియా బాధితులకు అందిస్తున్న సహాయం, ప్రకృతి వైపరీత్యాలు అత్యవసర పరిస్థితుల్లో బాధితులకు అండగా నిలుస్తూ చేస్తున్న సేవలు ప్రశంసనీయమని పేర్కొన్నారు. దివంగత ముఖ్యమంత్రి, తెలుగు జాతి గర్వకారణమైన నందమూరి తారక రామారావు కుమార్తెగా, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు సతీమణిగా, రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ తల్లిగా ఉన్నప్పటికీ భువనేశ్వరి ఎప్పుడూ అధికారాన్ని కుటుంబ హోదాను వ్యక్తిగత ప్రయోజనాల కోసం వినియోగించుకోలేదన్నారు. ప్రజాసేవ పట్ల ఆమెకున్న అంకితభావం, నిరాడంబరత, వినయం అందరికీ ఆదర్శమని కొనియాడారు. 2015, 16లో తిరుపతి ప్రాంతంలో సంభవించిన వరదల సమయంలో బాధితులకు సహాయం అందించడంలో భువనేశ్వరి చూపిన చొరవను ఆయన గుర్తు చేశారు. సమాజంలో అవసరమైన వారికి సేవ చేయాలనే సంకల్పంతో ఆమె నిరంతరం పనిచేస్తున్నారని పేర్కొన్నారు. భువనేశ్వరి జన్మదినాన్ని సేవా దినోత్సవంగా నిర్వహించడం సంతోషకరమని, ఆమె ఆశయాలకు అనుగుణంగా భవిష్యత్తులో కూడా మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని రవి నాయుడు తెలిపారు. తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఎన్టీఆర్ అభిమానులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



అనంతపురం క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా దర్బార్‌లో రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. వాటిని నిర్దేశిత సమయంలో పరిష్కరించేలా సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

# పీఎం కిసాన్ 23వ విడతనిధుల విడుదల

## రైతులకు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కందికుంట వేంకట ప్రసాద్



తలుపుల (చైతన్యరథం): ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో భాగంగా సాగుభూమి ఉన్న ప్రతి రైతు కుటుంబానికి, అటవీ భూమి సాగుదారు కుటుంబాలకు అన్నదాత సుఖీభవ పథకం కింద రాష్ట్ర ప్రభుత్వం రూ.14వేలు, పీఎం కిసాన్ పథకం కింద కేంద్ర ప్రభుత్వము రూ. 6వేలు ఎరసి సంవత్సరానికి రూ. 20 వేలు చొప్పున ఆర్థిక సహాయం రైతులకు అందజేస్తున్నామని ఎమ్మెల్యే కందికుంట ప్రసాద్ తెలిపారు. ఈ పథకం 02.08.2025 వ తేదీన ప్రారంభించి మొదటి విడతగా రూ. 5000/- అన్నదాత సుఖీభవ పథకం క్రింద మరియు రూ.2000/- పి.ఎం. కిసాన్ పథకం క్రింద అర్హులైన రైతులకు అందజేయడం జరిగిందన్నారు. రెండో విడతగా రూ.5000/- అన్నదాత సుఖీభవ రూ.2000/- పిఎం కిసాన్ క్రింద 19.11.2025వ తేదీన రైతులకు అందజేయడం జరిగినది. తదుపరి 13.03.2026వ తేదీన రైతులకు అన్నదాత సుఖీభవ మూడవ విడతగా రూ.4000/- వేల రూపాయలు 22వ విడతగా 2000/- రూపాయలు పీఎం కిసాన్ క్రింద అందజేశామన్నారు. 2026 సంవత్సరానికి మొదటి విడతగా రూ. 5000/- అన్నదాత సుఖీభవ పథకం క్రింద మరియు రూ.2000/- పి.ఎం. కిసాన్ పథకం క్రింద కదిరి నియోజకవర్గం వ్యాపంగా 47441 అర్హులైన రైతులకు 31.34/- మూడువేల నూట ముప్పై నాలుగు లక్షల రూపాయలు విడుదల చేయడం జరిగింది అనంతరం 2026 ఖరీఫ్ సీజన్ కు గాను వేరుశెనగ,మరియు కంది విత్తనాలు రైతులకు కదిరి శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ పంపిణీ చేశారు.

# పీర్ల పండుగకు రండి

## టీడీపీ రాజంపేట అధ్యక్షుడు సుగవాసికి ఉత్సవ కమిటీ సభ్యుల ఆహ్వానం

రాయచోటి (చైతన్యరథం): నియోజకవర్గం చిన్నమండ్యం పట్టణంలో ఈ నెల 26వ తేదీన ఘనంగా నిర్వహించనున్న శ్రీ హజరత్ గంధపు పీరు వారి మొహరం (పీర్ల) పండుగ ఉత్సవాలకు రాజంపేట పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు, టీటీడీ పాలకమండలి మాజీ సభ్యుడు సుగవాసి ప్రసాద్ బాబును ఉత్సవ కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి ప్రత్యేక ఆహ్వాన పత్రికను అందజేసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పీర్ల పండుగలు సామరస్యానికి, సోదరభావానికి ప్రతీకలని, అన్ని వర్గాల ప్రజలు కలిసిమెలిసి నిర్వహించే ఇటువంటి ఆధ్యాత్మిక వేడుకలు సమాజంలో ఐక్యతను మరింత బలోపేతం చేస్తాయని సుగవాసి ప్రసాద్ బాబు పేర్కొన్నారు. మత సామరస్యం, పరస్పర గౌరవం, సాంస్కృతిక సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే ఈ మహోత్సవం విజయవంతం కావాలని ఆకాంక్షించారు.



# పరిసరాల శుభ్రత, పౌష్టికాహార పంపిణీ లక్ష్యం కావాలి

## అంగన్‌వాడీ కార్యకర్తలకు డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి పిలుపు



దర్శి (చైతన్యరథం): ముండ్లమూరు మండలం, శంకరాపురం గ్రామంలో శనివారం సాయంత్రం అంగన్వాడీ కేంద్రాన్ని దర్శి తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ అధికారులతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. పిల్లలకు, తల్లులకు, బాలింతలకు అందించే ఆహారం, చుట్టూ పరిసర పరిశుభ్రతపై ఆమె ఆరా తీశారు. అంగన్వాడీ కేంద్రంలోని పరిస్థితులను పర్యవేక్షించారు. స్వర్ణాంధ్ర స్వచ్ఛ్ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించి స్వచ్ఛత శుభ్రతపై అవగాహన కలిగించారు. పిల్లలకు అందిస్తున్న భోజనాన్ని ఆమె స్వయంగా పరిశీలించారు. మరుగుదొడ్లు, వాటర్ సింకులు, చుట్టూ పరిసరాలు, కాలువలను కూటమి ప్రభుత్వంలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్రగా తీర్చిదిద్ది ఆరోగ్యమైన సమాజం నిర్మించేందుకు పౌష్టికాహారం అందించే దిశగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ విద్యాశాఖమాత్యులు నారా లోకేష్ రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీ కేంద్రాలలో పరిస్థితులను పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగా శంకరాపురంలో అంగన్వాడిని తాను పరిశీలించానని ఇంకా మెరుగుగా సేవలందించాలని గొట్టిపాటి లక్ష్మీ కోరారు.

# అన్నదాత సుఖీభవ నిధులు విడుదల

## పాల్గొన్న పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి

కల్లూరు (చైతన్యరథం): మండలం ఉలిందకొండ గ్రామంలో నేడు అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ కార్యక్రమంలో పాణ్యం నియోజకవర్గంలోని 32978 రైతుల కుంటుంబాలకు కలెక్టర్ ఏ సిరితో కలిసి ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని రైతుల ఖాతాల్లోకి మొదటి విడత నిధులు 22.06 కోట్లు విడుదల చేశారు. నారా భువనేశ్వ పుట్టినరోజు సందర్భంగా టీడీపీ శ్రేణులతో కలిసి ఎమ్మెల్యే కేక్ కట్ చేశారు అనంతరం గ్రామ రైతులు సీఎం చంద్రబాబు, ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు,అధికారులు, కూటమి పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.






## నేడు సింగపూర్‌లో మీట్ అండ్ గ్రీట్

### ప్రవాసాంధ్రులతో మంత్రి కొండపల్లి శ్రీనివాస్ భేటీ

### తెలుగు కమ్యూనిటీకి తెలుగుదేశం ఫోరం సింగపూర్ ఆహ్వానం

సింగపూర్: తెలుగుదేశం ఫోరం సింగపూర్ (TDFS) ఆధ్వర్యంలో ప్రవాసాంధ్రుల కోసం ఒక ప్రత్యేక 'మీట్ అండ్ గ్రీట్' కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర MSME (సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు), SERP (గ్రామీణ పేదరిక నిర్మూలనా సంస్థ), ఎన్‌ఆర్‌ఐ (NRI) సాధికారత శాఖల మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా విచ్చేస్తున్నారు. సింగపూర్‌లో నివసిస్తున్న తెలుగువారందరినీ ఒకేచోట చేర్చి వారితో నేరుగా మాట్లాడటానికి, ఏపీ అభివృద్ధిలో భాగస్వామ్యం చేయడానికి ఈ వేదికను సిద్ధం చేశారు. సింగపూర్‌లోని ప్రముఖ వేదిక 'సరిగమ గ్రాండ్'లో ఆదివారం ఉదయం 8 గంటలకు ఈ కార్యక్రమం ప్రారంభమవుతుంది. దీనిని ఒక 'బ్రేక్‌ఫాస్ట్ మీట్' (అల్పాహార విందు సమావేశం)గా రూపకల్పన చేశారు. ఇది ప్రవాసాంధ్రుల మధ్య పరస్పర సంబంధాలను పటిష్టం చేయడానికి, ఆలోచనలను పంచుకోవడానికి, తెలుగు కమ్యూనిటీని మరింత బలోపేతం చేయడానికి ఒక అద్భుతమైన అవకాశంగా నిలవనుంది. ఏపీ ప్రభుత్వం, ఎన్‌ఆర్‌ఐల మధ్య సంబంధాలను మరింత బలోపేతం చేయడమే ఈ పర్యటన ముఖ్యోద్దేశం. సింగపూర్‌లో ఉండే తెలుగువారంతా ఈ వేడుకకు తరలివచ్చి విజయవంతం చేయాలని తెలుగుదేశం ఫోరమ్ సింగపూర్ (TDFS) ప్రతినిధులు హృదయపూర్వకంగా ఆహ్వానిస్తున్నారు. మంత్రి కొండపల్లి శ్రీనివాస్‌తో జరిగే ఈ 'మీట్ అండ్ గ్రీట్' ప్రవాసాంధ్రులకు ఒక మరపురాని జ్ఞాపకంగా మారుతుందని నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.



## నారా భువనేశ్వరి పుట్టినరోజు వేళ

### కువైట్‌లో ఆపదలో ఉన్న టీడీపీ కార్యకర్తకు ఆ పార్టీ శ్రేణులు, సుగవాసి యువసేన సభ్యులు, ఎన్‌ఆర్‌ఐల ఆర్థిక సాయం

**కువైట్ సిటీ:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సతీమణి, ఐటీ, విద్యా శాఖల మంత్రి నారా లోకేష్ మాతృమూర్తి భువనేశ్వరి జన్మదినాన్ని పురస్కరించుకుని కువైట్‌లోని తెలుగుదేశం పార్టీ శ్రేణులు, ఎన్‌ఆర్‌ఐలు ఒక గొప్ప సేవా కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా భువనేశ్వరి స్వదేశంలో చేస్తున్న సేవా కార్యక్రమాల స్ఫూర్తితో కువైట్‌లో ఆపదలో ఉన్న ఒక పేద టీడీపీ కార్యకర్తకు అండగా నిలిచారు. కువైట్‌లో ఉద్యోగం చేస్తున్న సుధాకర్ ఆచారి చేతికి ప్రమాదవశాత్తు గాయం కావడంతో ఇంటికే పరిమితమయ్యాడు. నిస్సహాయ స్థితిలో వున్న అతడి ఇంటికి కువైట్ టీడీపీ నాయకులు, సుగవాసి యువసేన సభ్యులు, ఎన్‌ఆర్‌ఐలు వెళ్లి పరామర్శించారు. భువనేశ్వరి పుట్టినరోజు సందర్భంగా సుధాకర్‌కు 91 కువైట్ దినార్లు ఆర్థిక సహాయం అందజేసి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

సుగవాసి యువసేన అధ్యక్షుడు, ఎన్‌ఆర్‌ఐ టీడీపీ నేత కంచన రెడ్డిశేఖర్, ఎన్‌ఆర్‌ఐ టీడీపీ కువైట్ అధ్యక్షుడు పఠాన్ ఖాదర్‌ఖాన్, సుగవాసి సాయికిరణ్, పద్మరాజు వేణురాజు, మనుబోతు సహదేవ్, ఆవుల నాగేంద్ర, పగడాల సుగుణ, కొండామర్రి శ్రీహరినాయుడు ఆర్థిక చేయూతతో పెద్దలు ఖదురున్ అన్న సమక్షంలో జిలాన్ బాషా, అనీఫ్, చంద్రన్న, గ్రూప్ సభ్యుల సహాయ సహకారాలతో సుధాకర్‌కు ఆర్థిక చేయూత ఇచ్చారు.

# ఎల్లలు దాటిన ప్రేమ

## ఆంధ్రా అబ్బాయితో జర్మనీ అమ్మాయి ఏడడుగులు

### నరసరావుపేటలో హిందూ, క్రైస్తవ సంప్రదాయాల్లో ఘనంగా వివాహం

### రష్యా, జర్మనీల నుంచి బంధువుల రాక... తెలుగు వంటకాలకు ఫిదా

**గత కొన్నేళ్లుగా తెలుగు రాష్ట్రాలకు చెందిన యువతీ, యువకులు ఉన్నత చదువులు, ఉద్యోగాల నిమిత్తం విదేశాలకు వెళ్తున్నారు. కొంతమంది అక్కడే ప్రేమలో పడుతున్నారు. తల్లిదండ్రులను ఒప్పించి పెళ్లి చేసుకుంటున్నారు. అమెరికా అమ్మాయి-ఆంధ్రా అమ్మాయి... లండన్ అబ్బాయి-ఆంధ్రా అమ్మాయి పెళ్లి చేసుకున్నారంటూ వింటున్నాం. వీరు ప్రేమకు ఎల్లలు లేవని, కులం, మతం, జాతి, ప్రాంతం అడ్డుకాదని నిరూపిస్తున్నారు. అదే కోవలో తాజాగా మరో జంట వివాహ బంధంతో ఒక్కటయ్యింది.. జర్మనీ అమ్మాయిని ఆంధ్రా అబ్బాయి పెళ్లి చేసుకున్నాడు.**

నరసరావుపేట (చైతన్యరథం): పల్నాడు జిల్లా నకరికల్లు మండలం దేచవరానికి చెందిన యాంపాటి శ్రీనివాసరావు-బంగారమ్మ కుమారుడు వెంకటేశ్వర్లు ఉన్నత విద్య కోసం కొన్నేళ్ల క్రితం జర్మనీ వెళ్లాడు. పలీనా అనే రష్యా యువతి కుటుంబంతో కలిసి జర్మనీ వచ్చి స్థిరపడింది. వెంకటేశ్వర్లు చదువుతున్న కాలేజీలోనే పలీనా కూడా చేరింది. వీరిద్దరి మధ్య పరిచయం ఏర్పడి ప్రేమగా మారింది. వెంకటేశ్వర్లు చదువు పూర్తి చేసుకుని ఆపిల్ సంస్థలో ఉద్యోగంలో చేరాడు. ఆమె కూడా ఉద్యోగంలో చేరింది. ఆ తర్వాత వారిద్దరూ వివాహం చేసుకోవాలని నిర్ణయించుకుని పెద్దలకు విషయం చెప్పారు. పలీనా తల్లిదండ్రులు సర్గేజోరిన్, ఎలీనా జోరినా... వెంకటేశ్వర్లుతో వివాహానికి అంగీకరించారు. పల్నాడు జిల్లా నరసరావుపేటలోని ఎ1 కన్వెన్షన్ హాల్లో



శుక్రవారం వెంకటేశ్వర్లు, పలీనా వివాహం ఘనంగా జరిగింది. ఈ వేడుకను చూడ్డానికి రష్యా, జర్మనీ దేశాల నుంచి వధువు బంధువులు హాజరయ్యారు. హిందూ, క్రైస్తవ సంప్రదాయాల్లో అందరి సమక్షంలో వారిద్దరూ వివాహ బంధంలోకి అడుగుపెట్టారు. విదేశాల నుంచి వచ్చిన అతిథులకు తెలుగు వంటకాలతో మెనూ సిద్ధం చేశారు. ఇక్కడి వంటలకు వారు ఫిదా అయ్యారు. ఈ వివాహ వేడుకతో రెండు కుటుంబాల్లోనూ సందడి వాతావరణం కనిపించింది.





## ఫిలడెల్ఫియాలో 'మాటా' హంగామా

**కన్నుల పండువగా రెండో కన్వెన్షన్ మహాసభలు**

**వెల్లివిరిసిన తెలుగు సంప్రదాయం**

**సందడి చేసిన ప్రవాస తెలుగు ప్రజానీకం**

**ముఖ్య అతిథిగా ప్రముఖ నటి జయప్రద**

**సుమ యాంకరింగ్, రామ్ మిరియాల పాటలతో జోష్!**

**ఫిలడెల్ఫియా:** అమెరికాలోని ప్రవాస తెలుగు సమాజాన్ని ఒకే తాటిపైకి తెస్తూ 'మన అమెరికన్ తెలుగు అసోసియేషన్' (MATA) ప్రతిష్ఠాత్మకంగా తలపెట్టిన రెండో కన్వెన్షన్ మహాసభలు-2026 అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. గ్రేటర్ ఫిలడెల్ఫియా ఎక్స్‌పో సెంటర్లో వేడుకలు ఘనంగా జరిగాయి. అమెరికాలోని తెలుగు సంస్కృతిని, ఐక్యతను చాటిచెప్పేలా సాగిన కార్యక్రమంలో వేలాది మంది భారతీయ అమెరికన్లు ఉత్సాహంగా పాల్గొన్నారు. మాటా సంస్థ సేవ, సంస్కృతి, సమానత్వం అనే పునాదిపై పనిచేస్తుండగా, అందుకు తగ్గట్టుగానే ఈ మహాసభలు ఆ విలువలనే ప్రతిబింబించేలా విభిన్న కార్యక్రమాలతో రూపుదిద్దుకున్నాయి. మన భావితరాలు తెలుగు గొప్ప సంస్కృతీ సంప్రదాయాలను గర్వంగా ముందుకు తీసుకెళ్లేలా ఈ వేడుకలు స్ఫూర్తి నింపుతున్నాయని నిర్వాహకులు తెలిపారు.

**సినీ ప్రముఖుల హంగామా**

ఈ మహాసభలకు ముఖ్య అతిథిగా ప్రముఖ సినీ నటి, మాజీ ఎంపీ జయప్రద హాజరై ఆకర్షణగా నిలిచారు. యాంకర్ సుమ




కనకాల, నటి ఐశ్వర్య రాజేష్, స్వాతిరెడ్డి, అలీ తదితరులు వేదికపై సందడి చేశారు. సింగర్ రామ్ మిరియాల ప్రత్యేక సంగీత విభావరితో ప్రేక్షకులను ఉర్రూతలూగించారు. సింగర్లు సమీరా భారద్వాజ్, రీటా, రామాచారి తదితరులు తమ గళంతో ఆహుతుల్లో జోష్ నింపారు.





# సోలార్ విలేజ్‌గా రాష్ట్రపతి స్వగ్రామం

## ద్రౌపది ముర్ము పుట్టిన రోజున ప్రకటించిన ప్రధాని నరేంద్రమోదీ



రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఒడిశాలోని మయూర్‌భంజ్‌లో జరిగిన 'వికాస్ రా ధారా, ఒడిశా సారా' బహిరంగ సభలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఒడిశా సర్వతోముఖాభివృద్ధి కోసం దాదాపు రూ.47,000 కోట్ల విలువైన పలు అభివృద్ధి ప్రాజెక్టులకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని మోదీ శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జన్మదినం రోజే ఈ కార్యక్రమం జరగడం విశేషం.

### 'సోలార్ విలేజ్'గా పహాడ్‌పూర్

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జన్మదినం సందర్భంగా ఆమె స్వగ్రామమైన పహాడ్‌పూర్‌ను ప్రధాని మోదీ సందర్శించారు. ఈ గ్రామాన్ని వేగంగా అభివృద్ధి చేసి 'సోలార్ విలేజ్'గా మారుస్తామని ఆయన ప్రకటించారు.

ఈ కార్యక్రమం ద్వారా గ్రామంలోని ప్రతి ఇంటికీ సౌరశక్తి అందుతుంది. ఒడిశాలోని ప్రసిద్ధ కోణార్క్ సూర్య దేవాలయానికి ఉన్న గుర్తింపు తరహాలోనే, పహాడ్‌పూర్ గ్రామం కూడా ప్రపంచపటంలో పునరుత్పాదక ఇంధన కేంద్రంగా సరికొత్త గుర్తింపును పొందుతుందని ప్రధాని పేర్కొన్నారు.

### పారిశ్రామిక ప్రగతి, 'ఉత్కర్ష్ ఒడిశా'

ఒడిశాలోని సహజ వనరులను ఆర్థిక అవకాశాలుగా మార్చడంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని ప్రధాని తెలిపారు. రాష్ట్రంలో భారీగా పారిశ్రామిక వృద్ధి జరుగుతోందని, అంతర్జాతీయ, దేశీయ పెట్టుబడిదారులను ఆకర్షించడంలో 'ఉత్కర్ష్ ఒడిశా' ప్రచారం కీలక పాత్ర పోషిస్తోందని ఆయన కొనియాడారు. కొత్త పరిశ్రమల స్థాపన ద్వారా స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. గిరిజన యువతకు మెరుగైన విద్య, ఉపాధి అవకాశాలను అందించడం ద్వారా వారిని సాధికారత వైపు నడిపించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని మోదీ పునరుద్ఘాటించారు. గిరిజన పిల్లలకు మెరుగైన విద్యా సౌకర్యాలు కల్పించేందుకు దేశవ్యాప్తంగా సుమారు 500 ఏకలవ్య మోడల్ స్కూళ్లను ప్రారంభించామని తెలిపారు.

### సంస్కృతి, సంప్రదాయాలకు గౌరవం

అంతకుముందు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని నరేంద్ర మోదీ కలిసి పహాడ్‌పూర్ గ్రామంలోని 'సంతాలీ జాహిరా', 'హో జాహిరా' అనే పవిత్ర వనాలలో సంప్రదాయ పూజలు, ఆచారాలు నిర్వహించి దేశ శ్రేయస్సు కోసం ప్రార్థించారు. ప్రస్తుతం ఒడిశాలో పండుగ వాతావరణం నెలకొందని, గత వారమే 'గాన్ పర్వా' పండుగను ఘనంగా జరుపుకున్నారని, అలాగే జగన్నాథ రథయాత్ర, బరిపద రథయాత్ర ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయని ఈ సందర్భంగా ప్రధాని గుర్తుచేశారు. ఈ ఉత్సవాల మధ్య 'ప్రజాస్వామ్యం, అభివృద్ధి' అనే పండుగ కూడా ఇక్కడ నడుస్తోందని ఆయన హర్షం వ్యక్తం చేశారు.




# పీఎం కిసాన్ యోజన నిధులు విడుదల

## దేశ వ్యాప్తంగా రైతుల ఖాతాల్లో రూ. 18,880 కోట్లు జమ

పీఎం కిసాన్ డబ్బులు విడుదలయ్యాయి. ప్రధాని మోదీ 23వ విడత నిధులను విడుదల చేశారు. ఈ విడత ద్వారా దేశవ్యాప్తంగా ఉన్న 9.44 కోట్ల మందికి పైగా అర్హులైన రైతుల బ్యాంకు ఖాతాల్లోకి రూ. 2,000 చొప్పున మొత్తం రూ. 18,880 కోట్లు నేరుగా జమయ్యాయి. ఈ విడతలో దేశవ్యాప్తంగా సుమారు 2.18 కోట్ల మంది మహిళా రైతులు లబ్ధి పొందడం విశేషం. 2019 ఫిబ్రవరిలో ప్రారంభమైన ఈ పథకం ద్వారా ఇప్పటివరకు రైతులకు అందిన మొత్తం సాయం రూ. 4.46 లక్షల కోట్లు దాటింది. పశ్చిమ బెంగాల్‌లోని హుగ్లీ జిల్లా తారకేశ్వర్ నుంచి ఇవాళ ప్రధాని నరేంద్ర మోదీ ప్రతిష్టాత్మక పీఎం కిసాన్ యోజన 23వ విడత నిధులను విడుదల చేశారు. ఈ నిధుల విడుదలతో పాటు, పశ్చిమ బెంగాల్ వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు ప్రధాని మోదీ పలు కీలక పథకాలను, డిజిటల్ విప్లవాన్ని ప్రారంభించారు.

# మహారాష్ట్ర మాజీ హోం మంత్రి నిర్దోషి

## నింబాల్కర్ హత్య కేసులో 20 ఏళ్ల అనంతరం వెలువడిన తీర్పు

రెండు దశాబ్దాలుగా మహారాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయాంశంగా ఉన్న పావన్‌రాజే నింబాల్కర్ హత్య కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ముంబైలోని ప్రత్యేక సీబీఐ కోర్టు ఈ కేసులో మహారాష్ట్ర మాజీ హోంమంత్రి, పద్మసింహ్ పాటిల్‌తో పాటు మొత్తం తొమ్మిది మందిని నిర్దోషులుగా ప్రకటించింది. దాదాపు 20 సంవత్సరాల పాటు సాగిన ఈ కేసులో 128 మంది సాక్షులను విచారించిన అనంతరం కోర్టు ఈ తీర్పు వెలువరించింది. 2006 జూన్ 3న కాంగ్రెస్ నేత పావన్‌రాజే నింబాల్కర్ తన డ్రైవర్ సమద్ అబ్దుల్ వాహిద్ కాజీతో కలిసి ప్రయాణిస్తుండగా నవీ ముంబైలోని కలంబోలి ప్రాంతంలో దుండగులు కాల్పులు జరిపారు. ఈ ఘటనలో నింబాల్కర్, ఆయన డ్రైవర్ మరణించారు. ఈ హత్యలకు రాజకీయ శత్రుత్వమే కారణమని దర్యాప్తు సంస్థలు అప్పట్లో వెల్లడించాయి. నింబాల్కర్‌ను రాజకీయంగా తొలగించేందుకు పద్మసింహ్ పాటిల్ కుట్ర పన్నారని, దానికి పలువురు సహకరించారని సీబీఐ పేర్కొంది. దాదాపు రెండు దశాబ్దాల తర్వాత ఈ కేసులో తీర్పు వచ్చింది. నిందితులపై అభియోగాలు నిరూపించేందుకు తగిన ఆధారాలు లేవని ప్రత్యేక సీబీఐ కోర్టు పేర్కొంది. దీంతో పద్మసింహ్ పాటిల్ సహా మిగతా నిందితులందరినీ నిర్దోషులుగా ప్రకటించింది. కోర్టు తీర్పుపై సీబీఐ అసంతృప్తి వ్యక్తం చేసింది. ఈ తీర్పును బాంబే హైకోర్టులో సవాలు చేయనున్నట్లు సమాచారం.



# చికిత్సకు పనికిరాని ఎఫ్‌డీసీ ఔషధాలపై నిషేధం

## శాస్త్రీయంగా ధ్రువీకరించిన మందులు మాత్రమే ప్రజలకు అందుబాటులో ఉంచడమే లక్ష్యం : కేంద్రం ప్రకటన




వైద్యపరంగా సరైన ఆధారాలు లేవని, చికిత్సలో ప్రత్యేక ప్రయోజనం లేదని నిపుణుల కమిటీ నిర్ధారించిన 16 ఫిక్స్‌డ్ డోస్ కాంబినేషన్ ఔషధాల తయారీ, అమ్మకం, పంపిణీపై కేంద్రం నిషేధం విధించింది. ఔషధాలు, సౌందర్య సాధనాల చట్టం కింద, ఆరోగ్య మంత్రిత్వ శాఖ శనివారం ఈ మందుల తయారీ, అమ్మకం, పంపిణీని తక్షణమే నిషేధించింది. రెండు లేదా అంతకంటే ఎక్కువ ఔషధ పదార్థాలను ఒకే మాత్ర లేదా సిరప్ రూపంలో కలిపి తయారు చేయడాన్ని ఫిక్స్‌డ్ డోస్ కాంబినేషన్ అంటారు. అయితే కొన్ని కాంబినేషన్లు రోగులకు అదనపు ప్రయోజనం కలిగించకపోగా, ఆరోగ్య సమస్యలు సృష్టించే అవకాశం ఉందని కమిటీ హెచ్చరించింది. కమిటీ సిఫార్సుల ఆధారంగా, 16 కాంబినేషన్లు అహేతుకమైనవని, వాటిని కొనసాగించడం ప్రయోజనకరం కాదని ప్రభుత్వం నిర్ధారించింది. నిషేధిత జాబితాలో యాంటీబయాటిక్స్, నొప్పి నివారణ, కడుపు తిమ్మిర్లకు ఉపయోగించే మందులు, కలబంద ఆధారిత చర్మ సంబంధిత ఉత్పత్తులు ఉన్నాయి. అమోక్సిసిలిన్ సెరాటియోపెప్టిడేస్, అమోక్సిసిలిన్ సెరాటియోపెప్టిడేస్ లాక్టోబాసిల్లస్ స్పోరోజెనెస్, సెఫ్యూరాక్సిమ్ సెరాటియోపెప్టిడేస్, సెఫాడ్రాక్సిల్ ప్రోబెనెసిడ్, డైసైక్లోమైన్ పారాసెటమాల్ క్లిడినియం బ్రోమైడ్ క్లోర్డియాజెపాక్సైడ్‌తో పాటు అనేక కలబంద ఆధారిత చర్మ సంబంధిత ఉత్పత్తులు ఉన్నాయి. సురక్షితమైన, ప్రభావవంతమైన, శాస్త్రీయంగా ధ్రువీకరించిన మందులు మాత్రమే ప్రజలకు అందుబాటులో ఉండేలా చూడటమే తమ లక్ష్యమని ప్రభుత్వం తెలిపింది.



# మహారాష్ట్రలో కూలిన ఆలయ మండపం

## నలుగురు భక్తుల మృతి
## శిథిలాల్లో చిక్కుకున్న 20 మంది

మహారాష్ట్రలోని పర్భానీ జిల్లా యశ్వాడి గ్రామంలో ఇవాళ (శనివారం) ఘోర ప్రమాదం సంభవించింది. ఇక్కడి ప్రసిద్ధ హనుమాన్ ఆలయంలో నిర్మాణంలో ఉన్న మండపం పైకప్పు భాగం ఒక్కసారిగా కూలింది. ఈ ప్రమాదంలో నలుగురు భక్తులు చనిపోగా, 20 మందికి పైగా తీవ్రంగా గాయపడ్డారు. మరికొందరు శిథిలాల కింద చిక్కుకున్నారు. హనుమాన్ దేవాలయాల్లో శనివారం భక్తుల రద్దీ సాధారణంగానే ఎక్కువగా ఉంటుంది. యశ్వాడి గ్రామంలోని ఈ ఆలయానికి కూడా ఉదయం నుంచే పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. భక్తులంతా దర్శనం కోసం వేచి ఉన్న సమయంలో, గత కొన్ని రోజులుగా నిర్మాణంలో ఉన్న మండపం పైకప్పు, దానికి ఆసరాగా ఉన్న ఒక పిల్లర్, గోవా కర్రలు ఒక్కసారిగా కుప్పకూలి కింద ఉన్న భక్తులపై పడ్డాయి. ఈ హఠాత్పరిణామంతో ఆలయ ప్రాంగణంలో ఒక్కసారిగా తీవ్ర కలకలం, భయాందోళనలు రేగాయి. ప్రాథమిక సమాచారం ప్రకారం.. ఈ ప్రమాదంలో నలుగురు ప్రాణాలు కోల్పోయినట్టు సమాచారం. మరికొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్టు తెలుస్తోంది. ఈ దుర్ఘటనలో దాదాపు 20 మంది భక్తులకు తీవ్ర గాయాలయినట్టు సమాచారం. వెంటనే స్పందించిన స్థానికులు, ఆలయ సిబ్బంది గాయపడిన వారిని సమీపంలోని ఆస్పత్రులకు తరలించారు. సమాచారం అందుకున్న వెంటనే స్థానిక పోలీసులు, సహాయక బృందాలు ఘటనా స్థలానికి చేరుకున్నాయి. గత కొన్ని రోజులుగా ఈ సభామండపం నిర్మాణ పనులు జరుగుతున్నాయి. నిర్మాణంలో ఉన్న మండపం కూలిపోవడానికి గల కచ్చితమైన కారణాలు ఇంకా తెలియరాలేదు.

చైతన్యరథం

# లెబనాన్‌పై ఇజ్రాయెల్ దాడులు

**కాల్పుల విరమణకు అంగీకరించి మళ్లీ దాడులకు దిగిన ఇజ్రాయెల్ - శాంతి సంప్రదింపులు ప్రశ్నార్థకం**



పశ్చిమాసియాలో శాంతి నెలకొల్పేందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నానా తంటాలు పడుతుంటే.. ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు ఆ ప్రయత్నాలకు గండికొడుతున్నారు. శనివారం దక్షిణ లెబనాన్‌లో ఇజ్రాయెల్ సైన్యం వైమానిక దాడులకు తెగబడింది. హిజ్బుల్లాతో కాల్పుల విరమణకు అంగీకరించినట్టే అంగీకరించి మళ్లీ దాడులు చేసింది. దాంతో లెబనాన్‌లో ఐదుగురు ప్రాణాలు కోల్పోయారని అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. పశ్చిమాసియాలో ఘర్షణలకు ముగింపు పలికేలా వాషింగ్టన్-టెహ్రాన్ కుదుర్చుకున్న అవగాహన ఒప్పందాన్ని (ఎంవోయూ) ఖాతరు చేయకుండా.. ఇజ్రాయెల్, హిజ్బుల్లా పరస్పర భీకరదాడులు చేసుకున్నాయి. దాంతో యుద్ధం శాశ్వత ముగింపు కోసం అమెరికా-ఇరాన్ మధ్య స్విట్జర్లాండ్‌లోని జెనీవా వేదికగా శుక్రవారం ప్రారంభం కావాల్సిన సంప్రదింపులు వాయిదా పడ్డాయి. ఆ తర్వాత ఇజ్రాయెల్- హిజ్బుల్లా కాల్పుల విరమణకు అంగీకరించాయి. యూఎస్, ఖతార్ మధ్యవర్తిత్వంతో కాల్పుల విరమణకు ఇరువర్గాలు అంగీకరించినప్పటికీ.. అది ఎంతకాలం కొనసాగుతుందో తెలియని అనిశ్చితి పరిస్థితి నెలకొంది. అన్నట్టుగానే కొన్ని గంటల వ్యవధిలోనే లెబనాన్‌పై ఇజ్రాయెల్ దాడులు చేసింది. యుద్ధ విమానాలు, డ్రోన్లతో నబటియే ప్రాంతంలో అర్ధరాత్రి సమయంలో చేసిన దాడుల్లో నివాస భవనాలు ధ్వంసమయ్యాయని లెబనాన్ మీడియా సంస్థ వెల్లడించింది. మరోవైపు నెతన్యాహు వ్యవహారశైలిపై ట్రంప్ తీవ్ర అసహనంతో ఉన్నారు. హిజ్బుల్లాతో కాల్పుల విరమణకు అంగీకరించాలని తాను వ్యక్తిగతంగా ఇజ్రాయెల్‌ను కోరినట్టు ఆయన ఇప్పటికే చెప్పిన సంగతి తెలిసిందే. సంయమనం పాటించాలని ఆ దేశ అధికారులపై ఒత్తిడి తెచ్చానని ఘర్షణలు ఇలాగే కొనసాగితే ఇరాన్‌తో శాంతి ఒప్పందం దెబ్బతినే ప్రమాదం ఉందని వాదించినట్టు చెప్పారు. ప్రశాంతంగా ఉండాలని.. కొంచెం బుర్ర ఉపయోగించి నిర్ణయం తీసుకోవాలని ఇజ్రాయెల్‌కు ట్రంప్ సూచించినట్టు తెలుస్తోంది.

# ఐరాస సమావేశంలో వాగ్యుద్ధం

***వేదికపై ఇజ్రాయెల్ రాయబారి ఆగ్రహజ్వాలలు - నివేదికపై మండిపాటు, ప్రతినిధికి నోరుమూయమని హుకుం***




ఐక్యరాజ్యసమితిలో రసాభాస చోటుచేసుకుంది. ఇజ్రాయెల్ రాయబారి, ఐరాస సెక్రటరీ జనరల్ ప్రత్యేక ప్రతినిధి మధ్య వాగ్వాదం నడిచింది. ఘర్షణల సమయంలో లైంగిక హింస నిర్మూలన అంశంపై న్యూయార్క్‌లో జరిగిన సమావేశంలో మాటల యుద్ధం చోటుచేసుకోవడంతో ఇతర సభ్యులు జోక్యం చేసుకోవాల్సి వచ్చింది.

**ఇంతకీ ఏం జరిగిందంటే..?**

సంక్షోభ ప్రదేశాల్లో లైంగిక హింసపై ఐక్యరాజ్యసమితి విడుదల చేసిన వార్షిక నివేదిక వివాదాస్పదంగా మారింది. దీనిలో రష్యా, ఇజ్రాయెల్ దళాల పేర్లను కూడా చేర్చడంతో ఆ దేశాలు మండిపడ్డాయి. దాదాపు 15 ఏళ్ల క్రితం మొదలైన ఈ నివేదికలో తొలిసారి ఇజ్రాయెల్ పేరును చేర్చారు. పాలస్తీనాలో ఆ దేశ దళాలు చేస్తున్న హింసకు ఫలితంగానే ఐరాస ప్రతినిధి ప్రమీలా పాటెన్ దీనిని ప్రవేశపెట్టారు. పాటెన్ పక్షపాతంతో వ్యవహరించారని, ఆమె రాజీనామా చేయాలని ఈ సమావేశంలో ఇజ్రాయెల్ రాయబారి డానీ డానన్ డిమాండ్ చేశారు. అలాగే ఐరాస సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెరస్ పైనా విమర్శలు గుప్పించారు. దీంతో మరో యూఎన్ ప్రతినిధి వానెస్సా ఫ్రేజియర్ స్పందించారు. సభా మర్యాద కాపాడాలని, వ్యక్తిగత దాడులకు దూరంగా ఉండాలంటూ ఆమె కాస్త అరిచి చెప్పారు. అలాగే తమవద్ద సాక్ష్యాలు ఉన్నాయని పేర్కొన్నారు.

'ఇజ్రాయెల్ ఐరాసలో సభ్య దేశం. మీరు యూఎన్‌లో పనిచేస్తున్నారు. కాస్త మీరు నోరు మూసుకోండి. ఆ రిపోర్టు సిగ్గుచేటు. మీరు ఈ పదవిని ఎందుకు తీసుకున్నారో నాకు తెలుసు. మాకు వ్యతిరేకంగా జరుగుతోన్న ప్రచారంలో మిమ్మల్ని భాగం కానివ్వబోం" అంటూ ఫ్రేజియర్‌ను ఉద్దేశించి ఇజ్రాయెల్ రాయబారి డానీ డానన్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. దీంతో పరిస్థితి ఒక్కసారిగా వేడెక్కింది. కాగా.. పాలస్తీనాలో చిన్నారుల హక్కుల ఉల్లంఘనల ఘటనలు పెరగడంపై గుటెరస్ ఇప్పటికే ఆందోళన వ్యక్తంచేశారు. ఈ క్రమంలోనే తాజా పరిణామం చోటుచేసుకుంది.

# పాక్‌పై జేడీ వాన్స్ విమర్శలు

**ఇక్కడ పత్రికా స్వేచ్ఛ లేదు..**
**ఇరాన్ డీల్ వివరాల జాప్యానికి అదే కారణమని వ్యాఖ్య**



పాకిస్థాన్‌లో మీడియాకు స్వేచ్ఛ లేదని అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ అన్నారు. అందువల్లే ఇరాన్‌తో కుదుర్చుకున్న ఒప్పందానికి సంబంధించిన పూర్తి వివరాలను విడుదల చేయడంలో జాప్యం జరిగిందని తెలిపారు. అమెరికా-ఇరాన్ డీల్‌కు ఖతార్‌తో కలిసి పాకిస్థాన్ మధ్యవర్తిత్వం వహించిన నేపథ్యంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేయడం గమ నార్హం. జూన్ 15న మధ్యంతర శాంతి ఒప్పందాన్ని ట్రంప్ ప్రకటించగా.. రెండు రోజుల తర్వాత ఈ ఒప్పందం అధికారిక పత్రం విడుదలైంది. పాకిస్థాన్, ఖతార్‌లో పత్రికా స్వేచ్ఛ సరిగ్గా లేకపోవడం, పారదర్శకతపై ఉన్న ఆందోళనల కారణంగానే వివరాలను విడుదల చేయడానికి వాషింగ్టన్ సమయం తీసుకుందని వాన్స్ పేర్కొన్నారు. దేశంలో భావ ప్రకటనా స్వేచ్ఛ, పత్రికా స్వేచ్ఛ, మత స్వేచ్ఛకు భంగం కలిగించే చట్టాలను ప్రభుత్వం అమలు చేయడాన్ని అమెరికా రాజ్యాంగం నిషేధిస్తుందని జేడీ వాన్స్ పేర్కొన్నారు. పాక్‌లో అటువంటి రాజ్యాంగపరమైన రక్షణలు లేకపోవడంతోనే ఈ ఆలస్యం జరిగిందన్నారు. ఇరాన్‌తో చేసుకున్న ఒప్పందంలో ఆ దేశానికి గణనీయమైన రాయితీలు ఇచ్చే అవకాశం ఉన్నందున.. అమెరికా అవగాహన ఒప్పందం వివరాలను గోప్యంగా ఉంచుతోందని వస్తున్న విమర్శలను ఆయన ఖండించారు.

# మెక్సికో మేయర్ కిడ్నాప్ డ్రామా

***రూ.18 కోట్ల కోసం నాటకమంటూ సంచలన ఆరోపణలు***



మెక్సికోకు చెందిన ఓ మేయర్‌పై సంచలన ఆరోపణలు వచ్చాయి. రూ.కోట్ల ప్రజాధనాన్ని కొట్టేయడానికి ఏకంగా కిడ్నాప్ డ్రామా ఆడినట్టు వస్తున్న ఆరోపణలు తాజాగా తీవ్ర చర్చనీయాంశమయ్యాయి. వివరాల్లోకి వెళితే.. మెక్సికోలోని టెనాన్సింగో పట్టణానికి నాన్సీ నాపొలిస్ మేయర్‌గా వ్యవహరిస్తున్నారు. ఇటీవల కొందరు సాయుధ వ్యక్తులు తుపాకీతో బెదిరించి.. ఆమెను బలవంతంగా తీసుకెళ్లారు. కిడ్నాపర్లు ఆమెను విడుదల చేయాలంటే.. 2.3 మిలియన్ డాలర్లు (భారత కరెన్సీలో రూ.18 కోట్లకు పైగా) ఇవ్వాలని డిమాండ్ చేశారు. నగదు ఇవ్వకపోతే మేయర్‌తోపాటు ఆమె కుటుంబసభ్యులను చంపేస్తామని బెదిరించారు. దీనిపై ఓ వ్యక్తి ఇచ్చిన సమాచారం ఆధారంగా అధికారులు విస్తృత దర్యాప్తు చేపట్టి.. కిడ్నాపర్ల నుంచి ఆమెను రక్షించారు. దీనికి సంబంధించి ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకొని విచారించగా, వారినుంచి పొంతన లేని సమాధానాలు వచ్చాయి. దీంతో ఈ కిడ్నాప్ నాటకమని దర్యాప్తు అధికారులు భావిస్తున్నారు. ఈనేపథ్యంలో ప్రజాధనాన్ని కాజేసేందుకు మేయర్ కావాలనే ఈ కిడ్నాప్ డ్రామా ఆడినట్టు ఆరోపణలు వెల్లువెత్తాయి. నాపొలిస్ విడుదలకు ప్రైవేట్ నిధులు సమకూరకపోతే.. ప్రభుత్వ డబ్బును ఉపయోగించాలని ఆమె బంధువులు సూచించారని ప్రాసిక్యూటర్లు ఆరోపించారు. ఈ వ్యవహారానికి సంబంధించి ఆమెపై ఎలాంటి అరెస్ట్ వారెంట్ జారీ కాలేదు. అయితే, ఆమె భర్త, మరో వ్యక్తి పరారీలో ఉన్నట్టు అధికారులు పేర్కొన్నారు. ఈ కేసుకు సంబంధించి జులై 9న ఆమెను విచారించేందుకు అనుమతివ్వాలని కోర్టును కోరారు. కాగా.. ఈ ఆరోపణలన్నింటినీ నాపొలిస్ ఖండించారు. ఇవి రాజకీయ ప్రేరేపితమైనవిగా అభివర్ణించారు. ఈ కేసుకు సంబంధించిన అధికారులకు సహకరించేందుకు సిద్ధంగా ఉన్నట్టు ఎక్స్‌లో పోస్టు చేసిన వీడియోలో పేర్కొన్నారు.

# ఇజ్రాయెల్‌పై ట్రంప్ ఆగ్రహం

**- కాల్పుల విరమణ ఉల్లంఘనపై ఫైర్**

**- 'కొంచెం బుర్ర వాడండి' అంటూ హితబోధ**

ఇజ్రాయెల్‌పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గుర్రుగా ఉన్నారు. కాల్పుల విరమణను ఉల్లంఘించి హిజ్బుల్లాపై ఇజ్రాయెల్ దాడులకు దిగడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయంలో స్వయంగా జోక్యం చేసుకున్న ఆయన.. కొంచెం బుర్ర వాడాలంటూ టెల్అవీవ్‌పై ఫైర్ అయ్యారు. హిజ్బుల్లాతో కాల్పుల విరమణకు అంగీకరించాలని తాను వ్యక్తిగతంగా ఇజ్రాయెల్‌ను కోరినట్టు ఓ మీడియా సంస్థకు ఇచ్చిన ఫోన్ ఇంటర్వ్యూలో ట్రంప్ తెలిపారు. ఇజ్రాయెల్-లెబనాన్ సరిహద్దుల్లో చోటుచేసుకుంటున్న ఉద్రిక్తతలు.. ఇరాన్‌తో కొనసాగుతోన్న శాంతి ఒప్పందానికి సంబంధించిన తన దౌత్య ప్రయత్నాలను దెబ్బతీసే ప్రమాదం ఉందని వ్యాఖ్యానించారు. ఈ దాడుల నేపథ్యంలో ఇజ్రాయెల్ అధికారులతో మాట్లాడినట్టు ట్రంప్ వెల్లడించారు. సంయమనం పాటించాలని వారిపై ఒత్తిడి చేశానని.. ఘర్షణలు ఇలాగే కొనసాగితే ఒప్పందం దెబ్బతినే ప్రమాదం ఉందని వాదించానన్నారు. ప్రశాంతంగా ఉండాలని.. కొంచెం బుర్ర ఉపయోగించి నిర్ణయం తీసుకోవాలని ఇజ్రాయెల్‌కు ట్రంప్ సూచించినట్టు ఆ మీడియా సంస్థ పేర్కొంది. అయితే, కాల్పుల విరమణ విషయంపై ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహుతో మాట్లాడారో, లేదో ట్రంప్ వెల్లడించలేదు.

ఇజ్రాయెల్ మనుగడకు తన విదేశాంగ విధాన నిర్ణయాలు చాలా అవసరమని ట్రంప్ అభిప్రాయపడ్డారు. ప్రాంతీయ ఘర్షణల నేపథ్యంలో అమెరికా జోక్యం లేకపోతే ఆ దేశం ఉనికికే ప్రమాదం ఏర్పడుతుందని వ్యాఖ్యానించారు. 'ట్రంప్ లేకపోయి ఉంటే.. ఇజ్రాయెల్ నాశనమైపోయేది. ఇరాన్ ఒబామా చేసుకున్న అణు ఒప్పందాన్ని తాను రద్దు చేయకపోయి ఉంటే.. నేడు ఇజ్రాయెల్ ఉండేది కాదు' అని ట్రంప్ అన్నారు.




# 'నేను బాస్' వ్యాఖ్యకు వివరణ

**- జీ-7లో జస్ట్ జోకేశాను..**

**- ఇలా పాకుతుందని అనుకోలేదన్న ట్రంప్**

ఫ్రాన్స్‌లో జరిగిన జీ-7 సదస్సులో భాగంగా 'నేను బాస్' అంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలు వైరల్ అయ్యాయి. వాటిపై ఆయన తాజాగా స్పందించారు. ఆ మాట తాను పన్నీగా అంటే.. ప్రపంచమంతా పాకిందని అంతర్జాతీయ మీడియా సంస్థతో మాట్లాడుతూ వివరణ ఇచ్చారు. "జీ-7 సదస్సులో భాగంగా మీరు వేదిక లోపలికి వచ్చి, ప్రపంచ నేతలందరి ముందు మిమ్మల్ని మీరు బాస్‌గా అభివర్ణించుకున్నారు. ఎంతమంది ఆ మాటను నమ్మి ఉంటారు" అని అధ్యక్షుడిని హోస్ట్ ప్రశ్నించారు. "అందరూ నమ్ముతారు. కానీ నేను ఆ మాట అన్నది సరదాకే. వారంతా నాకు తెలిసినవారు, పలు దేశాల నాయకులు. లోపలికి వచ్చి వారిని చూసి, నేను బాస్‌ను అని చెప్పాను. అదంతా జోక్‌గానే చెప్పా. కానీ ఆ మాట ప్రపంచమంతా పాకింది. అది నేను నమ్మలేకపోతున్నాను. నేను అందరినీ నవ్వించాలనుకున్నాను. నేను పెత్తనం చేయాలనుకోలేదు" అని ట్రంప్ క్లారిటీ ఇచ్చారు. కాగా.. సంపన్న దేశాల కూటమి అయిన 'గ్రూప్ ఆఫ్ సెవెన్ (జీ7) 52వ శిఖరాగ్ర సదస్సు ఇటీవల ఫ్రాన్స్‌లోని ఎవియాన్ లే బైన్స్‌లో జరిగింది. తన 80వ పుట్టినరోజు వేడుకలు పూర్తికాగానే.. ఆయన నేరుగా ఫ్రాన్స్‌కు వెళ్లిపోయారు. 2027లో యూఎస్ ఈ సదస్సుకు ఆతిథ్యం ఇవ్వనుంది.

చైతన్యరథం



# ఫార్ములా వన్ అధ్యయనానికి టాస్క్‌ఫోర్స్

## 2028లో ఇండియన్ గ్రాండ్ ప్రిక్స్ సాధ్యమేనా!

భారత్‌లో మోటార్ స్పోర్ట్స్ వేగం పుంజుకోనుంది. ఫార్ములా వన్ రేసును ఆరంభించేందుకు క్రీడా మంత్రిత్వ శాఖ పావులు కదుపుతోంది. క్రీడా మంత్రి మన్సూఖ్ మాండవీయ టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేశారు. త్వరలోనే ఫార్ములా వన్.. వంటి మోటార్ స్పోర్ట్స్ పోటీల నిర్వహణపై దృష్టి సారించాలని ఆదేశించారు. 2028లో భారత గడ్డపై మోటార్ గ్రాండ్‌ప్రిక్స్ ఈవెంట్ జరపడమే లక్ష్యంగా టాస్క్‌ఫోర్స్ సలహాలు, సూచనలు ఇవ్వనుంది.

సాకర్‌తో పాటు మోటార్ స్పోర్ట్స్ వంటి ఆటల్ని ఇష్టపడే భారతీయులు చాలా మందే. బుల్లెట్ వేగంతో రయ్‌రయ్‌మంటూ ట్రాక్ మీద కార్లు దూసుకెళ్లే ఫార్ములా వన్‌ను చూసేందుకు రెండు కళ్లూ చాలవు. అందుకే ఈ ఆటను మనదేశంలోకి మళ్లీ తీసుకొచ్చేందుకు క్రీడల మంత్రి మన్సూఖ్ మాండవీయ ప్రయత్నాలు చేస్తున్నారు. శనివారం మీడియాతో మాట్లాడిన ఆయన.. భారతదేశంలో ప్రస్తుతం మోటార్ స్పోర్ట్స్ పరిస్థితి ఎలా ఉంది? అనేది తేల్చడం కోసం ప్రత్యేకంగా టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేస్తున్నట్టు చెప్పారు. భవిష్యత్తులో ఈ ఆటను మరింత విస్తరించేందుకు అవసరమైన ఏర్పాట్లు, విధి విధానాల ఖరారు బాధ్యతల్ని ప్రత్యేక బృందానికి అప్పగించినట్టు మాండవీయ వెల్లడించారు.

భారత్‌లో మోటార్ స్పోర్ట్స్ అధ్యయనానికి నలుగురు, ఐదుగురు సభ్యులతో కూడిన టాస్క్‌ఫోర్స్ బృందాన్ని ఏర్పాటు చేశాం. ప్రస్తుతం మనదేశంలో ఈ ఆటకు ఎంత ఆదరణ ఉంది? మోటార్ స్పోర్ట్స్ విస్తరణ అవకాశాలు.. వంటి అంశాలపై టాస్క్‌ఫోర్స్ దృష్టి సారించనుంది. భారత్‌లో ఈ ఆటను అభివృద్ధి చేయడం ద్వారా ఒనగూరే అంతర్జాతీయ, ఆర్థిక, పర్యాటక, పెట్టుబడి పరమైన ప్రయోజనాలను ఈ బృందం అధ్యయనం చేయనుంది. రెండేళ్లలో ఇండియన్ గ్రాండ్‌ప్రిక్స్ నిర్వహించడమే మా లక్ష్యం అని మాండవీయ పీటీఐతో పేర్కొన్నారు. గతేడాది డిసెంబర్లో భారత్‌లో మోటార్ స్పోర్ట్స్ అభిమానుల సంఖ్య 7.9 కోట్లుగా ఉందని ఫార్ములా వన్ గణాంకాలు వెల్లడించాయి.



మహిళా ప్రపంచ కప్‌లో పరుగుల వరద

# రికార్డు స్కోర్ కొట్టిన ఆస్ట్రేలియా

మహిళల పొట్టి ప్రపంచ కప్‌లో ఆస్ట్రేలియా రికార్డు స్కోర్ కొట్టేసింది. ఐసీసీ ఈవెంట్ అంటే చాలు రెచ్చిపోయే ఆసీస్ బ్యాటర్లు విధ్వంసం సృష్టించగా అత్యధిక పరుగులతో ఇంగ్లండ్ సరసన నిలిచింది. శనివారం సౌతాంప్టన్‌లో నెదర్లాండ్స్ బౌలర్లను ఓపెనర్ బేత్ మూనీ (74), అషే గార్డ్‌నర్(58) ఉతికేయడంతో కంగారూ టీమ్ అలవోకగా రెండొందలు బాదింది. ఆసీస్ కంటే ముందు ఇదే ఎడిషన్ లో ఇంగ్లండ్ 219 పరుగులతో అత్యధిక స్కోర్ నమోదు చేసింది.

పొట్టి ఫార్మాట్‌లో మహిళా క్రికెటర్లు రికార్డుల మోత మోగిస్తున్నారు. ఇంగ్లండ్ వేదికగా జరుగుతున్న పదో సీజన్ టీ20 వరల్డ్ కప్‌లో పోటీపడి ఆడుతూ అత్యధిక పరుగులు సాధిస్తున్నారు. టోర్నీ ఆరంభ పోరులో శ్రీలంకపై ఆతిథ్య ఇంగ్లండ్ 219 పరుగులతో రికార్డు నెలకొల్పింది. ఓపెనర్ డానీ వ్యాట్ హెడ్జే (105) శతకంతో చెలరేగగా... అమీ జోన్స్ (53), కెప్టెన్ నాట్ సీవర్ బ్రంట్ (46) మెరిశారు. శనివారం ఆస్ట్రేలియా జట్టు ఆ రికార్డును సమం చేసింది. సౌంతాప్టన్ మైదానంలో నెదర్లాండ్స్ బౌలర్ల భరతం పట్టిన బేత్ మూనీ (74), అషే గార్డ్‌నర్ (58) అర్ధ శతకాలతో కదంతొక్కారు. మూనీ రిటైర్ హర్ట్‌వ్వగా జార్జియా వరేహం (41) ఆఖర్లో దంచేసింది. ఈ ముగ్గురి విధ్వంసంతో ఆసీస్ నిర్ణీత ఓవర్లలో వికెట్ల నష్టానికి 219 పరుగులతో ఇంగ్లండ్ సరసన నిలిచింది. మూడో అత్యధిక స్కోర్ సైతం ఇంగ్లండ్ పేరిటే ఉంది. 2023 ఎడిషన్‌లో పాకిస్థాన్‌పై ఇంగ్లండ్ 213 రన్స్ కొట్టింది.



## శతకంతో మెరిసిన యశస్వి

# వన్డే సిరీస్‌లో భారత్ క్లీన్ స్వీప్

మూడో వన్డేలోనూ భారత జట్టుకు భారీ విజయం దక్కింది. నామమాత్రమైన మ్యాచ్‌లో గెలిచి పరువు కాపాడుకోవాలనుకున్న అఫ్గనిస్థాన్ ఆశల్ని ప్రసిద్ధ్ కృష్ణ (5-23), యశస్వి జైస్వాల్(110 నాటౌట్) ఆవిరి చేశారు. 219 పరుగుల ఛేదనలో ఓపెనర్ రోహిత్ శర్మ(79)తో శతక భాగస్వామ్యం నెలకొల్పిన యశస్వి 50 ఓవర్ల ఫార్మాట్‌లో రెండో సెంచరీతో కదంతొక్కాడు. ఫలితంగా 28.4 ఓవర్లలోనే లక్ష్యాన్ని అందుకున్న టీమిండియా 3-0తో సిరీస్ కైవసం చేసుకుంది. వన్డే సారథిగా శుభ్‌మన్ గిల్ తొలి సిరీస్ సాధించాడు. చెపాక్ స్టేడియంలో అఫ్గనిస్థాన్‌ను 218కే కట్టడి చేసిన భారత్ స్వల్ప లక్ష్యాన్ని 28.4 ఓవర్లలోనే ఉఫ్‌మనిపించింది. పెనాల్టీగా లభించిన ఐదు పరుగులతో ఇన్నింగ్స్ ఆరంభించిన టీమిండియాకు ఓపెనర్లు రోహిత్ శర్మ (79), యశస్వి జైస్వాల్ (1110 నాటౌట్) అదిరే ఆరంభమిచ్చారు.

కాబూలీ బౌలర్లను ఎడాపెడా బాదేసిన ఇద్దరూ స్కోర్ బోర్డును ఉరికించారు. చితక్కొడుతున్న ఈ ద్వయాన్ని విడదీసే మార్గం తెలియక అఫ్గన్ బౌలర్లు తలలు పట్టుకున్నారు. తొలి వికెట్‌కు శతక భాగస్వామ్యంతో భారత్‌ను విజయానికి చేరువ చేసిన ఈ ద్వయాన్ని నబీ విడదీశాడు. రోహిత్ ఔటైనా జోరు తగ్గించని యశస్వి 29వ ఓవర్లో తొలి బంతిని స్టాండ్స్‌లోకి పంపి వన్డేల్లో రెండోసారి మూడంకెల స్కోరందుకున్నాడు. ఆ తర్వాత 4, సిక్సర్ బాదిన యశస్వి... శ్రేయస్ అయ్యర్ (20 నాటౌట్)తో కలిసి గిల్ సేనకు 9 వికెట్ల విజయాన్ని కట్టబెట్టాడు.

# ఫిఫా ప్రపంచ కప్ చరిత్రలో అరుదైన ఘటన



ఫుట్‌బాల్ ప్రపంచకప్‌లో సరికొత్త నిబంధన అమల్లోకి వచ్చింది. మైదానంలో ప్రత్యర్థి ఆటగాళ్లతో మాట్లాడేటప్పుడు నోటికి చేయి అడ్డుపెట్టుకుంటే ఇకపై రెడ్‌కార్డ్ ఎదుర్కోవాల్సిందే. ఈ నేపథ్యంలో ఫిఫా ప్రపంచ కప్ చరిత్రలో నోటికి చేయి అడ్డుపెట్టుకున్నందుకు తొలిసారి ఓ ఆటగాడు రెడ్ కార్డు ఎదుర్కొన్నాడు. గ్రూప్-డిలో భాగంగా శనివారం టర్కీతో జరిగిన మ్యాచ్‌లో పరాగ్వే స్టార్ వింగర్ మిగ్యుల్ అల్మిరాన్ (32) ఈ కొత్త నిబంధనకు బలైన తొలి ఆటగాడిగా చరిత్రకెక్కాడు.

మ్యాచ్ తొలి అర్ధ భాగంలో పరాగ్వే 1-0 ఆధిక్యంలో ఉన్న సమయంలో ఈ ఘటన జరిగింది. టర్కీ ఆటగాడు మెర్ట్ ముల్దుర్‌తో మాట్లాడుతున్నప్పుడు అల్మిరాన్ తన చేతిని నోటికి అడ్డుపెట్టుకున్నాడు. దీనిని గమనించిన ముల్దుర్ వెంటనే పక్కనే ఉన్న రిఫరీకు ఫిర్యాదు చేశాడు. వీడియో అసిస్టెంట్ రెఫరీ పరిశీలన అనంతరం ప్రధాన రెఫరీ ఐవన్ బార్టన్.. అల్మిరాన్‌కు రెడ్ కార్డ్ చూపించి మైదానం బయటకు పంపించాడు.


మైదానంలో ఆటగాళ్లు నోరు దాచుకుని జాతివివక్ష లేదా అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని అరికట్టేందుకు అంతర్జాతీయ ఫుట్‌బాల్ అసోసియేషన్ బోర్డు 2026 ఏప్రిల్‌లో ఈ కఠిన నిబంధనను తెచ్చింది. ఆటగాళ్లు నోరు దాచుకున్నారంటేనే 'చెప్పకూడనిది ఏదో చెప్పారు' అనే అనుమానంతో రెఫరీలు నిర్ణయం తీసుకోవచ్చని ఫిఫా అధ్యక్షుడు జియాని ఇన్ఫాంటినో గతంలోనే స్పష్టం చేశారు. కాగా గత మ్యాచ్‌లో డైవింగ్ (అబద్ధపు ఫౌల్ యాక్టింగ్) చేసినందుకు ఎల్లో కార్డ్ పొందిన అల్మిరాన్ ఇప్పుడు సరికొత్త నిబంధనతో ఏకంగా రెడ్ కార్డ్ తెచ్చుకోవడం గమనార్హం.

## ఆసియా అండర్-23 అథ్లెటిక్స్‌కు ప్రవళిక ఎంపిక

రామగిరి: ఆసియా అండర్-23 అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్‌నకు భారతదేశానికి ప్రాతినిధ్యం వహించేందుకు నల్లగొండలోని చర్లపల్లిలో గల తెలంగాణ సాంఘిక సంక్షేమ మహిళా గురుకుల డిగ్రీ కళాశాల విద్యార్థిని ప్రవళిక నరిమళ్ల ఎంపికైంది. జూలై 8 నుంచి 13వ తేదీ వరకు చైనాలోని ఓర్డోస్ నగరంలో జరిగే పోటీల్లో ప్రవళిక పాల్గొంటుందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పవిత్ర వాణి కర్ష వెల్లడించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ప్రవళిక తండ్రి రాంబాబు తాపీ మేస్త్రీ కాగా తల్లి విజయ వ్యవసాయ కూలీ. భారతీయ 4×400 మీటర్ల రిలే జట్టులో సభ్యురాలిగా ఎంపికైన ప్రవళిక కళాశాలకు, జిల్లాకు, తెలంగాణ రాష్ట్రానికి గొప్ప గౌరవం తెచ్చిందని హర్షం వ్యక్తం చేశారు. ప్రవళికను కళాశాల పీడీ టి.లక్ష్మి, స్పోర్ట్స్ అకాడమీ కోచ్ పరశురామ్, డిగ్రీ కళాశాలల ఓఎస్‌వో, ఉన్నత విద్యా మండలి డాక్టర్ స్నేహలత, యాదాద్రి భువనగిరి జోన్ అధికారిణి విద్యారాణి, నల్లగొండ జిల్లా డీసీవో శోభారాణి, అధ్యాపకులు అభినందించారు.



# ఇంగ్లండ్ వన్డే సిరీస్‌కు హార్దిక్ పాండ్య దూరం!



టీమిండియాకు బిగ్ షాక్ తగిలింది. స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్య వచ్చే నెలలో ఇంగ్లండ్‌తో జరగబోయే వన్డే సిరీస్‌కు దూరమయ్యాడు. బెంగళూరులోని బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో శిక్షణ పొందుతుండగా అతడి తొడకండరాలకు గాయమైంది. కోలుకోవడానికి అంచనా వేసిన దానికంటే ఎక్కువ సమయం పడుతుందని సమాచారం. దీంతో ఐర్లాండ్, ఇంగ్లండ్‌లతో జరిగే టీ20 సిరీస్‌లతో పాటు సెప్టెంబర్లో ప్రారంభం కానున్న ఆసియా క్రీడల జట్టులోనూ సెలెక్టర్లు అతడిని ఎంపిక చేయలేదు.

2027 వన్డే ప్రపంచ కప్‌ను దృష్టిలో ఉంచుకుని అతని వర్క్‌లోడ్‌ను మేనేజ్ చేయడానికే బీసీసీఐ ఈ నిర్ణయం తీసుకుందని సమాచారం. ప్రస్తుతం హార్దిక్ బౌలింగ్ చేసేందుకు పూర్తిగా ఫిట్‌గా లేదని సమాచారం. ప్రస్తుతం శుభ్‌మన్ గిల్ సారథ్యంలో అఫ్గానిస్థాన్‌తో జరుగుతున్న వన్డే సిరీస్‌లో కూడా హార్దిక్ ఆడటం లేదు.

మరోవైపు స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ ఇంగ్లండ్ టూర్‌కు అందుబాటులో ఉంటాడా లేదా అనేది ఈ నెల 22న జరిగే అతని ఫిట్‌నెస్ టెస్ట్ ఆధారంగా తేలనుంది. ఐపీఎల్ ఫైనల్‌లో కండరాల నొప్పితో బాధపడుతున్న కోహ్లీ ప్రస్తుతం లండన్‌లో ఉంటూనే వేగంగా కోలుకుంటున్నాడు. అతడు కూడా అఫ్గాన్‌తో జరుగుతున్న వన్డే సిరీస్‌కు దూరమయ్యాడు. ఈ నెల 22న బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ వైద్య బృందం అతని ఫిట్‌నెస్‌ను పునః సమీక్షించనుంది. ఆ పరీక్షలో పాస్ అయితేనే జూలైలో జరిగే ఇంగ్లండ్ వన్డే సిరీస్‌కు కోహ్లీ ఎంపికవుతాడు. సీనియర్ ఆటగాళ్ల గాయాల బెడద గిల్ నేతృత్వంలోని యువ జట్టుకు సవాలుగా మారుతుంది.

చైతన్య రథం సినిమా

ఆదివారం 21 జూన్ 2026 X

# అందుకే-విజయ్‌ని అనుకున్నా



పెళ్లి తర్వాత విజయ్, రష్మిక కలిసి నటిస్తోన్న చిత్రం 'రణబాలి'. బ్రిటిష్ పాలనలో ఒక జంట ప్రేమ ప్రయాణం ఎలా సాగిందో తెలుపుతూ రూపొందిస్తోన్న చిత్రమిది. రాహుల్ సాంకృత్యాన్ దర్శకత్వంలో రానుంది. తాజాగా ఓ ఆంగ్ల మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో దర్శకుడు నటీనటుల ఎంపిక గురించి మాట్లాడారు. 2018లో రాహుల్ -విజయ్ కాంబినేషన్‌లో 'టాక్సీవాలా' రూపొందింది. దాని తర్వాత వీరి కాంబోలో తెరకెక్కుతోన్న రెండో చిత్రం 'రణబాలి'. ఇందులో విజయ్ తిరుగుబాటు యోధుడిగా కనిపించనున్నారు. ఈ సినిమాలో విజయ్‌ని ఎంపిక చేయడంపై ఆయన మాట్లాడుతూ.. "1870లో సాగే ఈ సినిమాలో హీరో పాత్రకు గుర్రపుస్వారీలో పట్టు ఉండాలి. అలాగే ఫిజికల్‌గా ఫిట్‌గా ఉండాలి. విజయ్ మల్టీటాలెంటెడ్ హీరో. అతడు ఇంతకు ముందు ఎప్పుడూ గ్రామీణ నేపథ్యమున్న ఇలాంటి పాత్రలో నటించలేదు. నేను రాసుకున్న పాత్రకు సరిపోయే నటుడు అనిపించింది. అందుకే ఆయనను ఎంపిక చేశా" అని తెలిపారు.

నిజ జీవితంలో విజయ్ భార్య రష్మిక ఇందులో ఆయన సరసన జయమ్మగా కనిపించనున్నారు. ఆ పాత్ర కోసం చాలా మంది హీరోయిన్లను ఆడిషన్స్ చేసినట్లు దర్శకుడు చెప్పారు. "ఈ కథ దేశవ్యాప్తంగా ప్రేక్షకులకు అందించాలని మేం అనుకుంటున్నాం. పాన్ ఇండియా స్థాయిలో గుర్తింపు ఉన్న నటికోసం చాలా చర్చించాం. రష్మిక జాతీయస్థాయిలో గుర్తింపు ఉన్న నటి. అందుకే ఆమెను ఓకే చేశాం. ఈ సినిమాలో విజయ్– రష్మికల కెమిస్ట్రీ చాలా బాగుంటుంది. వాళ్లిద్దరూ సూపర్ జోడీ" అని వెల్లడించారు. 1854నుంచి 1878 మధ్యకాలంలో జరిగిన వాస్తవ సంఘటనల ఆధారంగా, పాన్ ఇండియా స్థాయిలో రూపొందుతోన్న 'రణబాలి' సెప్టెంబరు 11న ప్రేక్షకుల ముందుకు రానుంది.

# కిరణ్ అబ్బవరం పాన్ ఇండియా మూవీ

'క, 'కె–ర్యాంప్' చిత్రాలతో విజయాలు అందుకున్న యువ కథానాయకుడు కిరణ్ అబ్బవరం ఓ పాన్ ఇండియా చిత్రంలో నటించడానికి సిద్ధమయ్యారు. జీ స్టూడియోస్‌తో కలిసి ప్రేరణ అరోడా ఈ చిత్రాన్ని నిర్మించనున్నారు. 'కాంతార–ఛాప్టర్–1'లో నటించిన శ్రీకాంత్ పుప్పాల ఈ చిత్రంతో దర్శకుడిగా మారబోతున్నారు. ప్రేరణ శనివారం ఈ విషయాన్ని వెల్లడించారు. మిస్టికల్ థ్రిల్లర్‌గా రూపొందనున్న చిత్రం అన్ని భాషల ప్రేక్షకులను అలరించేలా ఉంటుందని ఆమె చెప్పారు. ఇదిలా ఉండగా కిరణ్ అబ్బవరం ప్రధాన పాత్రలో నటిస్తున్న 'చెన్నై లవరీ' ప్రస్తుతం చిత్రీకరణ దశలో ఉంది. మరోవైపు కిరణ్ స్వీయ దర్శకత్వంలోనూ ఓ చిత్రం పూర్తికానుంది. తోపాటు 'క చిత్రానికి సీక్వెల్‌గా 'క–2' రానుంది.




# ఔను! అప్పుడే నా పెళ్లి



బాలీవుడ్ అగ్ర కథానాయకుడు ఆమిర్‌ఖాన్ మూడో పెళ్లికి సిద్ధమైన విషయం తెలిసిందే. తన ప్రియురాలు గౌరీ స్ప్రాట్‌ను వివాహం చేసుకోనున్నారు. ఈ పెళ్లి గురించి ఆమిర్ ఓపెన్ అయ్యారు. ఈ వేడుక అతి కొద్దిమంది సమక్షంలో జరుగుతుందని స్పష్టంచేశారు. "రిజిస్టర్ వివాహం చేసుకుంటాం. ఇరు కుటుంబాల వాళ్లతోపాటు అత్యంత సన్నిహితుల సమక్షంలో మా పెళ్లి జరుగుతుంది. మేమిద్దరం దీన్ని చాలా సింపుల్‌గా చేసుకోవాలని నిర్ణయించుకున్నాం" అని చెప్పారు. కొన్నిరోజులుగా వీరి పెళ్లి జులై 5న జరగనుందని వైరలవుతోన్న వార్తలపై ఆమిర్ స్పందించారు. ఆ వార్తలు నిజమేనన్నారు. తాను ప్రస్తుతం అమెరికాలో ఉన్నానని, తిరిగి వచ్చాక ఆ తేదీనే వివాహం చేసుకోనున్నట్టు తెలిపారు. గతేడాది.. తన 60వ పుట్టినరోజు సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రెస్‌మీట్‌లో గౌరీ స్ప్రాట్‌తో తన రిలేషన్ గురించి తొలిసారిగా బయటపెట్టారు ఆమిర్. అప్పటికే ఏడాదిన్నర నుంచి ఆమెతో డేటింగులో ఉన్నట్లు వెల్లడించారు. ఆమెను మీడియాకు పరిచయం చేస్తూ తనకెంతో మద్దతు ఇస్తుందని తెలిపారు.

# 'ఏ' ఎందుకిచ్చారో నాకే తెలీదు



షాహిద్ కపూర్ హీరోగా రష్మిక, కృతిసనన్ ప్రధాన పాత్రల్లో నటించిన సినిమా 'కాక్టయిల్–2'. ఈ ట్రయాంగిల్ లవ్ స్టోరీ తాజాగా ప్రేక్షకుల ముందుకువచ్చింది. ఈ నేపథ్యంలో దీని సెన్సార్ సర్టిఫికెట్‌పై షాహిద్ కపూర్ మాట్లాడారు. ఇది కుటుంబకథా చిత్రమని దీనికి 'ఏ' సర్టిఫికెట్ ఎందుకు ఇచ్చారో అర్థం కాలేదని అన్నారు. సోషల్ మీడియాలో అభిమానులతో ముచ్చటించిన ఆయన దీని గురించి మాట్లాడారు. "ఈ సినిమాలో అభ్యంతరకరమైన, అసభ్య సన్నివేశాలు ఏవీ లేవు. సినిమా మొత్తంలో అలాంటిది ఒక్క సీన్ కూడా ఉండదు. అలాంటి చిత్రానికి 'ఏ' సర్టిఫికెట్ ఎందుకు ఇచ్చారో ఇప్పటికీ ఆలోచిస్తూనే ఉన్నాను. ఎంత ప్రయత్నం చేసినా నాకు అర్థం కావట్లేదు. ఇది ముగ్గురు వ్యక్తుల మధ్య జరిగే కథ. కుటుంబసభ్యులందరితో కలిసి చూసే చిత్రం" అని స్పష్టం చేశారు. ప్రేక్షకులు ఈ సినిమా చూసి థియేటర్ నుంచి నవ్వుతూ బయటకు వస్తారని ఆయన అన్నారు. హోమీ అదజానియా దర్శకత్వంలో తెరకెక్కిన సినిమా లెస్బియన్ లవ్ స్టోరీ అంటూ జరిగిన ప్రచారాన్ని కృతిసనన్ తాజాగా ఖండించారు. ఈ చిత్రం ముగ్గురు ప్రధాన పాత్రల చుట్టూ తిరిగే ఓ ఎమోషనల్ డ్రామా అన్నారు. భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ సినిమా తొలిరోజు రూ.13 కోట్లు వసూలుచేసినట్లు చిత్రబృందం తెలిపింది ఈ వీకెండ్ కలెక్షన్స్ పెరిగే అవకాశం ఉందని పేర్కొంది.

# మనసు చాటుకున్న బన్నీ



అల్లు అర్జున్ లుకేమియాతో బాధపడుతున్న చిన్నారి శ్రద్ధ కోరికను తీర్చారు. మేక్–ఎ–విష్ ఫౌండేషన్ ఆఫ్ ఇండియా ద్వారా ఆమెను కలిసిన అల్లు అర్జున్, 'పుష్ప' సినిమాలోని పాపులర్ మూమెంట్స్‌ను ఆమెతో కలిసి రీక్రియేట్ చేశారు. ఈ హృదయాన్ని హత్తుకునే వీడియోను అల్లు అర్జున్ టీమ్ షేర్ చేయగా, సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతోంది. వీడియోలో అల్లు అర్జున్ నవ్వుతూ హాయ్ శ్రద్ధా, ఎలా ఉన్నావ్? అని పలకరించారు. ఆ తర్వాత 'పుష్ప' సినిమాలోని ఐకానిక్ డైలాగ్ చెప్పమని ప్రోత్సహించారు. ఇద్దరూ కలిసి పుష్ప సిగ్నేచర్ బియర్డ్ స్ట్రోక్ చేయగా, అల్లు అర్జున్ చప్పట్లు కొడుతూ "డ్యామ్ క్యూట్" అని మెచ్చుకున్నారు. చివరగా నువ్వు కోలుకున్న తర్వాత హైదరాబాద్‌కు రా అని చెప్పారు. ఏమవ్వాలనుకుంటున్నావ్ అని అడగగా, శ్రద్ధ డాక్టర్ అవ్వాలని ఉందని బదులిచ్చింది. అల్లు అర్జున్ ప్రస్తుతం దర్శకుడు అట్లీ తెరకెక్కిస్తున్న సైన్స్ ఫిక్షన్ ఎంటర్‌టైనర్ 'రాకా' షూటింగ్‌లో బిజీగా ఉన్నారు. ఈ సినిమాలో దీపికా పదుకొణె నటిస్తోంది.

# డీప్‌ఫేక్ కేసులో ముగ్గురి అరెస్ట్



కన్నడ నటి రుక్మిణి వసంత్‌కు సంబంధించిన ఏఐ జనరేటెడ్ ఫొటోలు, వీడియోలను సృష్టించి సోషల్ మీడియాలో షేర్ చేశారనే ఆరోపణలపై బెంగళూరు సైబర్ క్రైమ్ పోలీసులు ముగ్గురిని అరెస్ట్ చేశారు. నిందితులు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టూల్స్ ఉపయోగించి 'కాంతార: చాప్టర్–1' నటి మార్ఫ్ చేసిన విజువల్స్ క్రియేట్ చేశారని, ఆమె పరువుకు భంగం కలిగించే ఉద్దేశంతో వాటిని ఆన్‌లైన్‌లో షేర్ చేశారని పోలీసు అధికారులు తెలిపారు. ఈ ఆపరేషన్ సందర్భంగా మూడు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్న అధికారులు కేసుపై వివరమైన దర్యాప్తు ప్రారంభించారు. ఏఐ జనరేటెడ్ బికినీ ఫొటోలు వైరల్ అయిన తర్వాత నటి రుక్మిణి సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. వైరల్ అవుతున్న విజువల్స్ పూర్తిగా ఫేక్ అని, వాస్తవం కాదని స్పష్టం చేసిన ఆమె, టెక్నాలజీ దుర్వినియోగంపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసింది. అయితే ఈ కేసును సీరియస్‌గా తీసుకున్న పోలీసులు నిందితులను చాకచాక్యంగా పట్టుకున్నారు. ఇక తాజాగా నిందితులను జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ముందు హాజరుపరచగా, దర్యాప్తు కొనసాగుతున్నందున కస్టడీకి రిమాండ్ చేశారు. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ చట్టం, భారతీయ న్యాయ సంహితలోని సంబంధిత సెక్షన్ల కింద పోలీసులు కేసు నమోదు చేశారు. మార్ఫ్ చేసిన కంటెంట్ క్రియేషన్, సర్క్యులేషన్‌లో మరికొందరు వ్యక్తులు ఉన్నారా? అనే కోణంలోనూ దర్యాప్తు చేస్తున్నారు.

# మానసిక ప్రశాంతత కోసమే..!

కెరీర్ ఆరంభంలోనే మంచి గుర్తింపు అందుకున్న యంగ్ హీరోయిన్లలో కోలీవుడ్ డ్రాగన్ బ్యూటీ కయాదు లోహర్ కూడా ఒకామె. అయితే కయాదు ఇప్పుడు తమిళ్ సహా తెలుగు మలయాళ సినిమాల్లో బిజీగా వుంది. ఇటీవల 'పళ్ళి చట్టంబి'లో పలకరించిన బ్యూటీ సడెన్‌గా ఓ నిర్ణయం తీసుకున్నట్టు తెలిపింది. ఇకనుంచి కొన్నాళ్లపాటు తను సోషల్ మీడియానుంచి బ్రేక్ తీసుకోవాలని డిసైడ్ అయినట్టు తెలిపింది. "సోషల్ మీడియా నుండి ఒక చిన్న అడుగు వెనక్కి వేస్తున్నాను. కొన్నిసార్లు, మన శరీరాలకు మనం ఇచ్చే విశ్రాంతి ఇచ్చేలానే మనస్సుకు కూడా విశ్రాంతి అవసరం. నేను వేగాన్ని తగ్గించుకోవాలని, కొంతకాలం డిస్ కనెక్ట్ అయ్యి స్క్రీన్ దాటి తనతో తను ఎక్కువ సమయం గడపాలని భావిస్తున్నాను. తనకు ఇప్పటివరకు సహకరించిన అందరికీ ధన్యవాదాలు తెలుపుతూ త్వరలో కలుద్దాం" అని ముగించింది. సో కొన్నాళ్ల పాటు ఈ యంగ్ బ్యూటీ సోషల్ మీడియాలో ఉండదని చెప్పాలి. ప్రస్తుతం అయితే తెలుగులో నాచురల్ స్టార్ నానితో ది ప్యారడైజ్ అనే భారీ సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే.

